జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | ఆదివారం, 18 మే 2025 | సంపుటి: 18 | సంచిక: 61 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , వైశాఖ మాసము , ఉత్తరాయణము ,వసంత రుతువు , సూర్యోదయం : 05:52 AM , సూర్యాస్తమయం : 06:39 PM. దిన ఆనందాది యోగము : అమృత యోగము, ఫలితము: కార్యసిద్ధి , నూతన ఆభరణ వస్త్ర లాభము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## నీట్ యూజీ 2025 ఫలితాలకు బ్రేక్..!

స్టే విధించిన మద్రాస్ హైకోర్టు

న్యూఢిల్లీ,మే17(ప్రజాజ్యోతి): దేశవ్యాప్తంగా లక్షలాది విద్యార్థులు ఎదురు చూస్తున్న నీట్ యూజీ 2025 పరీక్ష ఫలితాల విడుదలకు బ్రేక్ పడింది. మే 4వ తేదీన జరిగిన పరీక్ష ఫలితాల కోసం విద్యార్థులు ఎదురు చూస్తున్న

మిగతా1 2లో..

## నేడు జేఈఈ అడ్వాన్స్డ్ 2025 పరీక్ష

అడ్మిట్ కార్డు, ఒరిజినల్ ఐడీ ప్రూఫ్ తప్పనిసరి

ఒక్క నిమిషం ఆలస్యమైనా అనుమతి నిరాకరణ

న్యూఢిల్లీ,మే17(ప్రజాజ్యోతి): దేశంలోని ప్రతిష్టాత్మక ఐఐటీల్లో ప్రవేశానికి నిర్వహించే మెయిన్స్ పరీక్షలు ఇప్పటికే ముగిశాయి. ఇక అత్యంత కీలకమైన అడ్వాన్స్డ్

మిగతా 2లో..

## పాక్ దుర్నీతిని ఎండగట్టేందుకు దౌత్యనీతి

విదేశాలకు వివరించేందుకు ప్రభుత్వం రంగం సిద్ధం

ఏడుగురు ఎంపీలతో ఏడు బృందాలు ఏర్పాటు

శశిథరూర్, కనిమొళి, సుప్రియా సూలెలకు చోటు

థరూర్ పేరును కావాలనే ఎంపిక చేసిన ప్రభుత్వం



న్యూఢిల్లీ,మే17(ప్రజాజ్యోతి): భారత్‌పై ఉగ్రవాదాన్ని ఉసిగొల్పుతోన్న పాకిస్థాన్‌ను అంతర్జాతీయంగా ఏకాకిని చేసేందుకు కేంద్రం రంగం సిద్ధం చేసింది. పాక్ ఉగ్ర కుట్రలను ప్రపంచదేశాలకు వివరించడం కోసం ఏడు అఖిలపక్ష బృందాలను ఏర్పాటు చేసింది. ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్నందుకు పాక్‌పై తీసుకుంటున్న దౌత్య చర్యల్లో భాగంగా విదేశాలకు భారత ప్రతినిధి బృందాలను పంపేందుకు కేంద్ర ప్రభుత్వం కొందరిని ఎంపిక చేసింది. వీరంతా వివిధ దేశాలకు వెళ్లి పాక్ ఉగ్ర కుట్రలను వివరిస్తారు. ప్రపంచదేశాలకు వివరించడం కోసం ఏడు అఖిలపక్ష బృందాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఆ ప్రతినిధుల బృందాలకు నాయకత్వం వహించే ఏడుగురు ఎంపీల పేర్లను శనివారం కేంద్రం ప్రకటించింది. వీరిలో కాంగ్రెస్ నుంచి సీనియర్ నాయకుడు శశిథరూర్ ఉన్నారు. ఈ ఏడుగురిలో ఎంపీలు శశిథరూర్ (కాంగ్రెస్), రవిశంకర్ ప్రసాద్(భాజపా), బైజయంత్ పాండా (భాజపా) సంజయ్ కుమార్ ఝా(జేడీయూ), కనిమొళి (డీఎంకే), సుప్రియా సూలే (ఎన్సీపీ -ఎస్పీ), శ్రీకాంత్ శిందే (శివసే)లు ఉన్నారు. వీరంతా విదేశాల్లో భారత బృందాలకు నాయకత్వం

మిగతా 2లో..



# త్వరలో తెలంగాణ.. రైజింగ్ విజన్ బోర్డు

## సీఎంతో నోబెల్ గ్రహీత అభిజిత్ భేటీ

బోర్డులో భాగస్వామి కావాలసిందిగా రేవంత్ అభ్యర్థన

ఆదాయం పెంచే మార్గాలు చెప్పండి

అభిజిత్ బెనర్జీ సలహాలు అడిగిన సీఎం



హైదరాబాద్,మే17(ప్రజాజ్యోతి): తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో ఆర్థికశాస్త్ర నిపుణుడు, నోబెల్ అవార్డు గ్రహీత అభిజిత్ బెనర్జీ మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. త్వరలో తెలంగాణ రైజింగ్ విజన్ బోర్డు ఏర్పాటు చేయనున్నట్టు- చెప్పారు. ఈ బోర్డులో భాగస్వామ్యం కావాలని అభిజిత్ బెనర్జీని కోరగా.. అందుకు ఆయన అంగీకరించారు. ఫ్యూచర్ సిటిలో ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్స్, సృజనాత్మకతను భాగం చేయాలని అభిజిత్ బెనర్జీ సూచించారు. సంప్రదాయ చేతివృత్తుల వారిని ఆధునిక వ్యాపారవేత్తలుగా మార్చేందుకు ప్రత్యేక స్వల్పకాలిక కోర్సులు నిర్వహించాలని సలహా ఇచ్చారు.

ఆర్థిక శాస్త్ర నిపుణుడు, నోబెల్ అవార్డు గ్రహీత అభిజిత్ బెనర్జీ ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తో మర్యాదపూర్వకంగా భేటీ- అయ్యారు. ఈ సందర్భంగా ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలో చేపట్టిన పథకాలు, రాష్ట్ర ఆర్థిక స్థితిగతులపై కాసేపు ముచ్చటించారు. శనివారం బంజారాహిల్స్ లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్లో జరిగిన ఈ సమావేశంలో ముఖ్యమంత్రితో పాటు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావు, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, సీఎం ప్రత్యేక కార్యదర్శి

మిగతా 2లో..

1971 లో పాకిస్థాన్ తో యుద్ధం జరిగినపుడు, ఇండియా- చైనా యుద్ధం జరిగినపుడు అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ మహిళా శక్తిని ప్రపంచానికి చాటారని, దేశాన్ని గెలిపించిన శక్తి మహిళా శక్తి అని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిఅన్నారు. జేఆర్‌సీ కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన వియ్ హబ్ విమెన్ యాక్సిలరేషన్ ప్రోగ్రాంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. మహిళా శక్తిని కాంగ్రెస్ ఎప్పుడూ తక్కువ అంచనా వేయలేదు. మహిళా శక్తి దేశానికి అండ అని నిరూపించిన ఘనత కాంగ్రెస్ పార్టీదే.




# మహిళా శక్తి దేశానికి అండ

- మహిళలే దేశానికి ఆదర్శం
- అందుకు ఇందిరాగాంధీ నిదర్శనం
- దేశాన్ని గెలిపించిన శక్తి.. మహిళా శక్తి
- మహిళలకు అండగా నిలబడతా
- కోటీశ్వరులను చేయాలన్నదే నా లక్ష్యం
- మహిళలు ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తున్నారు
- వీ హబ్ వుమెన్ యాక్సిలరేషన్‌లో సీఎం రేవంత్

హైదరాబాద్,మే17(ప్రజాజ్యోతి): మహిళలే దేశానికి ఆదర్శమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కోటి మంది మహిళలు కోటీశ్వరులు కావాలనేదే తమ లక్ష్యమని పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ జేఆర్‌సీ కన్వెన్షన్‌లో వీహబ్ వుమెన్ యాక్సిలరేషన్ కార్యక్రమాన్ని సీఎం రేవంత్ ప్రారంభించారు. అక్కడ ఏర్పాటు- చేసిన స్టాళ్లను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ..కోటిమంది మహిళలు కోటీశ్వరులు అయితే, ఆర్థికంగా రాష్ట్రం కూడా అభివృద్ధి చెందుతుందని అన్నారు. మహిళా శక్తిని ప్రపంచానికి ఇందిరాగాంధీ చూపించారు. రాష్ట్రం 1 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ చేరుకోవాలంటే కోటి మంది మహిళలు కోటీశ్వరులు కావాలి. మహిళల కోసం ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం తీసుకొచ్చాం. ఆడబిడ్డలకు రూ.500కే సిలిండర్ అందిస్తున్నాం. అమ్మ ఆదర్శ పాఠశాలల నిర్వహణను మహిళలకే అప్పగించాం. ఈ నెల 21న ఇందిరా మహిళ స్టాళ్లను మిస్ వరల్డ్ కంటెస్టెంట్లు సందర్శిస్తారు. సెర్ప్ సభ్యుల

మిగతా 2లో..

# ఆపరేషన్ సిందూర్ గ్రాండ్ సక్సెస్

సైనికులకు సెల్యూట్ చేస్తున్నా..

మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య

హైదరాబాద్‌లో బీజేపీ తిరంగా యాత్ర



హైదరాబాద్,మే17(ప్రజాజ్యోతి): పాక్, పీవోకేలోని టెర్రరిస్టు స్థావరాలను ధ్వంసం చేసిన సైనికులకు సెల్యూట్ చేస్తున్నానని భారత మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. పహల్గాం టెర్రరిస్ట్ ఎటాక్‌కు ప్రతీకారంగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ గ్రాండ్ సక్సెస్ అయిన నేపథ్యంలో దేశవ్యాప్తంగా తిరంగా విజయ యాత్ర చేపట్టాని బీజేపీ పిలుపునిచ్చింది. హై కమాండ్ పిలుపు మేరకు తెలంగాణ బీజేపీ యూనిట్ శనివారం

మిగతా 2లో..

## డ్రగ్స్ కట్టడిలో తెలంగాణ అగ్రస్థానం

పోలీసులకు సీఎం రేవత్ అభినందనలు

సీపీ ఆనంద్‌కు సీఎం రేవంత్ అభినందనలు

హైదరాబాద్,మే17(ప్రజాజ్యోతి): డ్రగ్స్ కట్టడిలో ప్రపంచంలోనే తెలంగాణ అగ్రస్థానం సాధించడం పట్ల సీఎం రేవంత్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా పోస్టు

మిగతా 12లో..

# త్వరలో కొత్త రేషన్‌కార్డులు

మెట్రో ఛార్జీల పెంపును పరిశీలిస్తాం

మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి

హైదరాబాద్ అభివృద్ధిపై సమీక్ష




హైదరాబాద్,మే17(ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డులు త్వరలో పంపిణీ చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. అలాగే, మెట్రో టికెట్ ధరల పెంపుపై కూడా తన దృష్టికి వచ్చిందని అన్నారు. వయబుల్ కాని కారణంగా మెట్రో ఛార్జీలు పెంచినట్లుగా వారు చెబుతున్నారు.. దానిపై ప్రభుత్వం సమీక్ష చేస్తుంది.. హైదరాబాద్ ఇంఛార్జ్ మంత్రిగా తాను కూడా ఛార్జీలు తగ్గించమని ముఖ్యమంత్రిని విజ్ఞప్తి చేస్తాను అని వెల్లడించారు. నగర అభివృద్ధిపై మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన జీహెచ్‌ఎంసీ సమీక్ష సమావేశం ముగిసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హైదరాబాద్ అభివృద్ధి పనులపై చర్చించాం అని తెలిపారు. ప్రాజెక్టులను వేగంగా ముందుకు

మిగతా 2లో..

## ముంబైలో ఇద్దరు ఐసిస్ ఉగ్రవాదుల పట్టివేత

ఛత్రపతి విమానాశ్రయంలో పట్టుకున్న ఎన్ఐ

కాశ్మీర్‌లో కొనసాగుతున్న ఉగ్రవేట

ముంబై,మే17(ప్రజాజ్యోతి): పహల్గాం ఘటన నేపథ్యంలో జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదుల కోసం ముమ్మర వేట కొనసాగుతోంది. తాజాగా ముంబయిలోని ఛత్రపతి శివాజీ మహారాజ్

మిగతా 12లో..

## చెరువుల్లో వ్యర్థాలు పోస్తే కఠిన చర్యలు

హైడ్రా కమిషనర్ రంగనాథ్ హెచ్చరిక

హైదరాబాద్,మే17(ప్రజాజ్యోతి): నగరంలోని చెరువుల్లో మట్టి, నిర్మాణ వ్యర్థాలు పోస్తే కఠిన చర్యలు తప్పవని హైడ్రా కమిషనర్ రంగనాథ్ హెచ్చరించారు. చెరువులపై నిఘా ఉంటుందని, మట్టిపోసిన వారిని సాక్ష్యాధారాలతో పట్టు-కుని క్రిమినల్ కేసులు పెడతామని తెలిపారు. పలు

మిగతా 2లో..

## నెలాఖరులో బీఆర్ఎస్‌లో చీలిక

- ప్రతిపక్ష నేతగా హరీష్ రావును నియమిస్తారు
- జోస్యం చెప్పిన బీజేపీ పక్ష నేత మహేశ్వర్ రెడ్డి



హైదరాబాద్,మే17(ప్రజాజ్యోతి): హరీష్ సహకారంతో బీఆర్ఎస్ ఎల్పీ లో చీలిక తెచ్చి ప్రతిపక్ష నేతగా కేసిఆర్ స్థానంలో హరీష్ ను నియమించడం %% ఇటు శాసనమండలిలోనూ బీఆర్ఎస్ ఎమ్మెల్సీల్లో చీలిక తెచ్చి మధుసూదనా చారి స్థానంలో కవితను ప్రతిపక్ష నేతను చేయడం అనే వ్యూహాలను సీఎం రేవంత్ రెడ్డి అమలు చేస్తున్నారని బీజేపీ పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ప్రకటించారు. బీఆర్ఎస్ లో తాము కేటిఆర్ చేతిలో పడుతున్న అవమానాలకు కౌంటర్ ఇచ్చేందుకు సీఎం రేవంత్ రెడ్డితో హరీష్, కవిత చేతులు కలుపుతున్నారని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ లో కీలక నేతల మధ్య రాజకీయ విభేదాలు కొద్ది రోజులుగా కొనసాగుతున్నాయే తప్ప కొలిక్కి రావడం లేదని..

మిగతా 2లో..




## రామోజీ ఫిల్మ్ సిటీలో ముద్దుగుమ్మల సందడి

హైదరాబాద్,మే17(ప్రజాజ్యోతి): ప్రపంచ ప్రఖ్యాతగాంచిన రామోజీ ఫిల్మ్ సిటీని ప్రపంచ సుందరీమణులు సందర్శించారు.

మిగతా 2లో..

# సంపాదకీయం

## పాక్ ఆక్రమి కాశ్మీర్ పోరు చేపట్టాలి !

కాశ్మీర్ లేకుంటే పాక్ బతుక జాలదు. రాజకీయాల్లో రాణించాలంటే కాశ్మీర్ అంశం కావాలి. కాశ్మీర్ అంశం లేకుంటే మిలిటరీని పట్టించుకోరు. కాశ్మీర్ లేకుంటే ఉగ్రవాదులు మనజాలరు. ఇన్నిరకాలుగా కాశ్మీర్‌తో పాక్ రాజకీయాలు ముడిపడి ఉన్నాయి. దీనంతటికీ విభజన సమయంలో సరైన నిర్ణయాలు తీసుకోక పోవడం, కాశ్మీర్ విషయంలో నెహ్రూ అనుసరించిన మెతకవైఖరి కూడా కారణం. ఆ తరవాత అధికారం చేపట్టిన కాంగ్రెస్ దీనిని కొనసాగించడం వల్ల కూడా కాశ్మీర్ రావణ కాష్టంలా మారింది. భారత్‌లో అలజడి సృష్టించేందుకు పాక్ చేస్తున్న ప్రయత్నాలు ఈ నాటివి కాదు. భారత్ నుంచి విడివడ్డ నాటి నుంచి అంటే 1947 నుంచి కుట్రలు పన్నుతూనే ఉంది. సరిహద్దుల్లో ఉద్రిక్తతలు సృష్టించి తీవ్రవాదులను దేశం దాటించాలని అక్కడి సైన్యం చూస్తోంది. సరిహద్దుల్లో తీవ్రవాదలును చొప్పించేందుకు సిద్దంగా ఉన్న పాక్ సైన్యం కాల్పుల ద్వారా తరచూ దృష్టి మరల్చేందుకు ప్రయత్నాలు చేస్తోంది. సరిహద్దులో పాకిస్థాన్ పదేపదే కాల్పులకు తెగబడుతున్న తీరు దాని కుత్సిత బుద్దికి నిదర్శనంగా చెప్పుకోవాలి. పాక్‌కు మాటల తో సమాధానం చెప్పలేమని గతానుభవాలను బట్టి తెలుసుకోవాలి. పాక్‌లో అంతర్గ సంక్షోభాలు వచ్చిన ప్పుడల్లా ఇలా భార్‌తపైకి దాడులకు దిగుతారు. పాకిస్తాన్ ప్రజలను రెచ్చ గొట్టేందుకే కాశ్మీర్ విషయంలో ఎప్పుడూ వివాదం సృష్టిస్తూనే ఉంటారు. ఆక్రమిత కాశ్మీర్ ఇప్పటికీ ఈ సమస్య రాజుకుంటూనే ఉంది. దౌత్య పరంగా తప్పటడుగుల వేయడంతో భారత్‌కు తిప్పలు తప్పలేదు. ఇప్పటికైనా మోడీ దీని పరిష్కారాన్ని చేతల్లోకి తీసుకోవడం ద్వారా శాశ్వత పరిష్కారానికి తెగువ చూపారు. కాశ్మీర్‌లో జరుగుతన్న హింసాకాండ వెనక పాక్ ప్రోద్బలం నిరంతరాయంగా సాగడానికి కాంగ్రెస్ పాలకులు దోహదపడ్డారు. అందుకే 370 ఆర్టికల్ తరవాత కాశ్మీరీల్లో ఇప్పుడిప్పడే ఆత్మస్థయిర్యం వచ్చింది. బతకాడానికి అవకాశాలు వచ్చాయి. ఇంతకాలం ఉగ్రవాదులకు భయపడి బతికే వారు. ఇప్పుడే అక్కడా స్వేచ్ఛా పవనాలు వీచాయి. ఈ క్రమంలో దీనిని తట్టుకోలేని పాక్పహల్గామ్ దాడితో మళ్లీ చిచ్చు రగిల్చే ప్రయత్నం చేసింది. అయితే దీనికి ప్రభుత్వం దీటైన జవాబివ్వడం ద్వారా గతంలో లాగా మీ ఆటలు సాగవని మోడీ ప్రభుత్వం తేల్చిచెప్పింది. 370 ఆర్టికల్ రద్దు తరవాత ప్రశాంతంగా ఉంటున్న కాశ్మీర్‌లో ఈ మధ్యకాలంలో మళ్లీ ఉగ్రవాదుల బరితెగింపు మొదల య్యింది. పాక్‌లో ప్రభుత్వం మారినా పరిస్థితి మారలేదనడానికి ఇది నిదర్శనం. అడపాదడపా హిందువులు లక్ష్యంగా ఉగ్రమూకలు కాల్పులకు తెగబడుతూ ..పహల్గాం ద్వారా రక్తపుటేరులు పారించారు. కాశ్మీర్‌లో ప్రత్యేక హోదాను అడ్డం పెట్టుకుని అక్కడ రాచరికం అనుభవించిన అబ్దుల్లాలో, ముఫ్తీలు కూడా కాశ్మీర్‌లో తమ పెత్తనం కొనసాగేలా చూస్తుంటారు. కాశ్మీర్‌లో ఇప్పటికే 75శాతం పండిట్లను ఊచకోత కోసారు. ఉన్నవారు ఊరు విడిచి వెళ్లిపోయారు. దేశంలో ఎక్కడో ఓ చోట తలదాచుకుంటున్నారు. అయినా వారికి న్యాయం చేయాలన్న జ్ఞానం ఈ నేతలకు లేదు. కాశ్మీర్‌లో శాంతియుత పరిస్థితులు నెలకొనడం అత్యావశ్యకం. అక్కడి అమాయక ప్రజలు ఉగ్రమూకల కారణంగా జీవితాలు కోల్పోరాదు. వారు ఏ మతం వారైనా సామాన్యులే అన్న విషయం గుర్తించాలి. అందుకే ఇక కాశ్మీర్ విషయంలో తేలాల్సింది పాక్ ఆక్రమిత కాశ్మీర్ సమస్య మాత్రమే. దీనిని అంతర్జాతయ సమస్యను చేయడం ద్వారా పాక్ పీచమణచాలి. కాశ్మీర్‌పై నానాయాగీ చేస్తూ రాజకీయ పబ్బం గడుపుకుంటూ భారత్‌ను చికాకు పెట్టే పాక్ కుతంత్రాలకు దీటుగా కఠినంగా జవాబివ్వాలి. పాక్ ఆక్రమిత కాశ్మీరీలు కూడా అక్కడ అణచివేతకు వ్యతిరేకంగా పోరాడుతు న్నారు. తమను భారత్ కాశ్మీర్‌లో కలపాలని ఎప్పటి నుంచో డిమాండ్ చేస్తున్నారు. ఈ సమయంలో 370 ఆర్టికల్ రద్దు తరవాత పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో ప్రజలు స్వచ్ఛందగా అక్కడి ప్రభుత్వానికి వ్యతిరేకంగా గళం విప్పారు. ఈ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుంటే కాశ్మీర్‌లో ప్రశాంత పరిస్థితులకు కృషి చేస్తూనే ఆక్రమిత కాశ్మీర్ స్వాధీనానికి అడుగులు వేయాలి. పాక్‌ను దెబ్బ కొడుతూనే పివోకెను స్వాధీనం చేసుకోవాలి. ఆపరేషన్ సిందూర్ ఆగిపోలేదు కనుక ఏ మాత్రం తేడా వచ్చినా పాక్‌ను దెబ్బకొడుతూనే ఉండాలి. అలాగే దేశం యావత్తూ కేంద్రం తీసుకుంటున్న చర్యలు స్వాగతించాలి. జమ్మూ-కశ్మీర్ అంశంపై భారత్, పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ తమ స్వరాన్ని పెంచి, పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ లక్ష్యంగా నినదించాలి. నిజానికి తమ అజెండా ఇక పాక్ ఆక్రమిత కాశ్మీర్ అని చెప్పడం ద్వారా సమస్యపై పాక్‌కు సవాల్ విసిరారు. కేంద్రం ఈ విషయంలో స్పష్టత ఇచ్చింది. ఉగ్రవాదం, పివోకెలే తమ అజెండా అని తేల్చింది. ఇంతకాలం కాశ్మీర్ సమస్యను అడ్డుగా పెట్టి అరాచకం చేస్తున్న పాక్‌కు కనువిప్పు కలిగించాలి. ఉగ్రవాదాన్ని ఎగదోయడాన్ని ఆపనంత కాలం పాకిస్థాన్‌తో చర్చలు అసాధ్యమని ఆపరేషన్ సిందూర్ తరవాత భారత్ స్పష్టం చేయడంతో పాటు, పాక్ కుతంత్రాలను ప్రపంచానికి తెలియచేసారు. ఒకవేళ పాక్‌తో చర్చలు జరపాల్సి వస్తే అవి పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే) పైనే ఉంటాయని తేల్చి చెప్పారు. ఇది కాక మరో అంశంపై సంప్రదింపులు ఉండబోవని కుండబద్దలు కొట్టారు. ఉగ్రవాదం ద్వారా భారత్‌ను అస్థిరపరిచి విచ్ఛిన్నం చేయాలని పాక్ కుట్ర పన్నుతోందని ప్రపంచం యావత్తూ గుర్తించిన నేపథ్యంలో పాక్ ఆక్రమిత కాశ్మీర్ ఎజెండాగా పనిచేయాలి. 370 రద్దు తర్వాత ఇప్పుడు పీవోకే ప్రజలు భారత్‌లో విలీనం కావాలని కోరుకుంటున్నారు. పాక్ అక్రమ కబ్జా నుంచి పీవోకేకి విముక్తి కల్పించి, భారత్‌లో అంతర్భాగంగా మార్చాలన్న వారి కలను సాకారం చేయాలి. పీవోకే రాజధాని ముజఫరాబాద్‌ను మనం స్వేచ్ఛగా సందర్శించే రోజు రావాలని ప్రార్థిద్దాం. ఇదే క్రమంలో పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో ప్రజల అణచివేతపై పోరాడాలి. అలాగే మన కాశ్మీర్‌లో అశాంతి రాజేస్తున్న ఉగ్రమూకలను చీల్చి చెండాడాలి. పరిస్థితులు ఏమాత్రం చేయి దాటిపోకుండా భద్రతా బలగాలు కృషి చేస్తున్నాయి. ఇంత జరుగుతున్నా పాక్ తన ప్రేలాపనలు ఆపడం లేదు. మొత్తంగా కశ్మీర్‌లో పరిస్థితులను చక్కదిద్దేందుకు కొన్నేళ్లుగా కేంద్రం తీసుకున్న చర్యలు విఫలం అయ్యేలా స్థానిక నేతలు, పాక్ ప్రేరేపిత సంస్థలు పనిచేస్తూ వచ్చాయి. మరోమారు కాశ్మీర్‌లో వేలుపెట్టకుండా పాక్‌కు గట్టి బుద్ది చెప్పాలి. అలాగే కాశ్మీర్‌లో ఉగ్రమూకల ఏరివేతను మరింత సవాల్‌గా తీసుకోవాలి. అక్కడ ఉగ్రవాదులు కాలుపెట్టకుండా కఠినంగా వ్యవహరించాలి. ఉగ్రమూక లకు అండగా నిలుస్తున్న వారు ఎంతటి వారైనా బుద్ది చెప్పాలి. స్థానికమప్రజల అండ లేకుండా చేయాలి. నాయకులైతే కోర్టు బోనులో నిలబెట్టాలి. వారికి ఆశ్రయం కల్పిస్తున్న వారిని గుర్తించి వారిని కూడా ఏరిపడేయాలి.

## రామోజీ ఫిల్మ్ సిటీలో ముద్దుగుమ్మల సందడి

మొదటిపేజీ తరువాయి..

వివిధ దేశాలకు చెందిన 108 మందితో కూడిన అందాలభామల బృందం ఫిల్మ్ సిటీలో పర్యటిస్తోంది. ముందుగా ఎంట్రన్స్‌లోని రామోజీ ఫిల్మ్ సిటీ సైనేజ్ వద్ద అందాలభామలు గ్రూప్ ఫొటో దిగారు. విదేశీ భామలకు రామోజీ ఫిల్మ్‌సిటీ ప్రతినిధులు, అధికారులు సంప్రదాయ పద్ధతిలో ఘనస్వాగతం పలికారు. తెలుగువారి సంప్రదాయపద్ధతిలో గంధం పూసి, పన్నీరు చల్లి చిత్రనగరిలోకి ఆహ్వానించారు. అనంతరం ఫిల్మ్‌సిటీ అందాలను తిలకిస్తూ విదేశీ ముద్దుగుమ్మలు మైమరిచిపోతున్నారు. కనువిందు చేసే కమనీయ కట్టడాలు, ప్రకృతి రమణీయతకు నెలవైన రామోజీఫిల్మ్ సిటీలో భామలు సందడి చేస్తున్నారు. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన పర్యాటకధామం రామోజీ ఫిల్మ్ సిటీలో మిస్ వరల్డ్ పోటీదారుల పర్యటనతో సందడి వాతావరణం నెలకొంది. అనంతరం ప్రత్యేక బస్సుల్లో రామోజీ ఫిల్మ్ సిటీ లోపలికి చేరుకున్న ముద్దుగుమ్మలు పర్యాటక నగరి అందాలు చూసి మంత్ర ముగ్దులైపోయారు. తార, సితార హొటళ్లు, ఏంజెల్ ఫౌంటెన్, హవా మహల్, నర్తకి గార్డెన్, పామ్ స్ట్రీట్ అందాలను వీక్షిస్తూ పీఎస్‌టీ కన్వెన్షన్ హాల్‌కు చేరుకున్నారు. పీఎస్‌టీ కన్వెన్షన్ హాల్ వద్ద బ్యాండ్‌తో ముద్దుగుమ్మలకు స్వాగతం పలికారు. ఫిల్మ్ సిటీ ప్రతినిధులు వారి కోసం తేనీటి విందు ఏర్పాటు చేశారు. ప్రిన్స్ స్ట్రీట్ కన్వెన్షన్ హాల్ నుంచి ప్రత్యేక బస్సుల్లో బాహుబలి సెట్ వద్దకు చేరుకున్న ప్రపంచ సుందరీమణులు మాహిష్మతి సామ్రాజ్య అందాలను వీక్షించారు. బాహుబలి చిత్రం కోసం ఏర్పాటు వివిధ రకాల సెట్టింగ్‌లను ఎంతో ఆసక్తిగా తెలుసుకున్నారు. అక్కడే గ్రూప్ ఫోటో దిగి షాపింగ్ చేశారు. బాహుబలి సినీ నేపథ్యంలో ఏర్పాటుచేసిన నృత్య ప్రదర్శన వారిని మరింత ఆకట్టుకుంది.



## పాక్ దుర్నీతిని ఎండగట్టేందుకు
# దౌత్యనీతి

మొదటిపేజీ తరువాయి..

వహించనున్నట్లు కేంద్రం వెల్లడించింది. వీరి నేతృత్వంలో ప్రభుత్వం ఏర్పాటుచేసిన మొత్తం ఏడు గ్రూపులు 10 రోజుల వ్యవధిలో ఐదు దేశాలకు వెళ్తాయి. ఈవిషయంపై కేంద్ర ప్రభుత్వం విపక్షాలతో చర్చలు జరిపి బృంద సభ్యులను ఎంపిక చేసింది. వీరు మే 22న విదేశాలకు బయలుదేరి జూన్ మొదటివారంలో తిరిగి వచ్చే అవకాశం ఉంది. ఉగ్రవాద కార్యకలాపాలకు పాకిస్థాన్ ఏవిధంగా మద్దతు పలుకుతోందనే విషయాన్ని.. ఆపరేషన్ సిందూర్‌తో ఉగ్రవాదంపై భారత్ జరిపిన పోరాటాన్ని పలు ఆధారాల ద్వారా విదేశాలకు వివరించనున్నట్లు సమాచారం. ఈ బృందాలు ముఖ్యంగా ఐదు అంశాలను ప్రపంచ దేశాలకు వివరించ నున్నారు. ఆపరేషన్ సిందూర్ చేపట్టడానికి కారణమైన పాకిస్థాన్ రెచ్చగొట్టే చర్యలు, పాక్ బెదిరింపులకు ధీటుగా భారత్ ఆపరేషన్ సిందూర్‌ను ఎలా చేపట్టిందో వివరించడం, భవిష్యత్తులో భారత్‌పై ఉగ్రదాడులు జరిగితే ప్రభుత్వం తీసుకునే చర్యలపై స్పష్టత ఇవ్వనున్నారు.

అలాగే ఆపరేషన్ సమయంలో ఉగ్రవాద స్థావరాలను మాత్రమే కచ్చితంగా లక్ష్యంగా చేసుకొని దాడులు చేశామని, పౌరులకు ఎలాంటి హానీ చేయలేదని స్పష్టతనివ్వడం చేస్తారు. ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తూ..ఉగ్రవాదులకు సహకరించడంలో ఎన్నో ఏళ్లుగా పాకిస్థాన్ అనుసరిస్తున్న పాత్రను.. దానివల్ల ప్రపంచదేశాలకు పొంచిఉన్న ముప్పును కూడా ఈ సందర్భంగా వివరించడం జరుగుతుంది. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్.. పాక్‌పై అనేక దౌత్య చర్యలు తీసుకుంది. సింధూ జలాల ఒప్పందం రద్దు, పాక్ పౌరులను తిరిగి స్వదేశానికి పంపడం, వాణిజ్య సంబంధాలు రద్దు చేసుకోవడం వంటి చర్యలు చేపట్టింది. అనంతరం ఆపరేషన్ సిందూర్ పేరుతో పాక్‌లోని ఉగ్రస్థావరాలపై దాడులు చేసి, ధ్వంసం చేసింది. ఈ క్రమంలోనే ఆపరేషన్ సిందూర్‌పై కేంద్రం విదేశాల రాయబారులు, మంత్రులకు ప్రత్యేక వివరణ ఇచ్చింది. ఆ ప్రతినిధుల బృందాలకు ఏడుగురు ఎంపీలు నాయకత్వం వహిస్తుండగా.. వారిలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు శశిథరూర్ కూడా ఉన్నారు. అయితే కాంగ్రెస్ పంపిన జాబితాలో అసలు థరూర్ పేరు లేకపోవడం గమనార్హం. పాక్‌ను ఎండగట్టేందుకు పంపే బృందం కోసం పేర్లు పంపాలని కేంద్రమంత్రి కిరణ్ రిజిజు మే 16న కాంగ్రెస్‌ను కోరగా, అదేరోజున కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ నాలుగు పేర్లు పంపారు. వారిలో కేంద్ర మాజీ మంత్రి ఆనంద్ శర్మ, రాజ్యసభ ఎంపీ డాక్టర్ సయ్యద్ నజీర్ హుస్సేన్, లోక్‌సభ ఎంపీ రాజా బ్రార్, మరో నేత గౌరవ్ గొగొయ్ ఉన్నారని ఆ పార్టీ నేత జైరాం రమేశ్ ఎక్స్ వేదికగా వెల్లడించారు. ఆ జాబితాలో థరూర్ పేరు లేదు. అయితే శనివారం కేంద్రం విడుదల చేసిన తుది జాబితాలో వారి పేర్లేవీ లేవు. కానీ తిరువనంతపురం ఎంపీ శశిథరూర్‌కు మాత్రం అనూహ్యంగా చోటు- దక్కింది. ఇటీవలి పరిణామాలపై దేశం విధానాన్ని వివిధ దేశాలకు వివరించేందుకు వెళ్తున్న బృందానికి నాయకత్వం వహించడం గౌరవంగా భావిస్తున్నాను. దేశ ప్రయోజనాలతో ముడిపడిన సందర్భాల్లో అక్కడ నా అవసరం ఉంటే.. నేను అందుబాటులో ఉంటా. జైహింద్ అని థరూర్ ఎక్స్ వేదికగా రాసుకొచ్చారు.

# త్వరలో కొత్త రేషన్‌కార్డులు

మొదటిపేజీ తరువాయి..

తీసుకు వెళ్లేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించాను.. వర్షాకాలంలో వచ్చే సమస్యలను తగ్గించేలా క్షేత్ర స్థాయిలో ఇంజనీరింగ్ విభాగం అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించాం.. ఇక, నిర్మాణంలో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పూర్తి చేస్తాం.. స్ట్రీట్ లైట్ ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని నిర్ణయించాం.. అలాగే, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల లబ్ధిదారులు ఇప్పటి వరకు ఇంటిని ఆక్యూపై చేసుకొని వారి విషయంలో ఏం చేయాలనే అంశంలో ఆలోచిస్తున్నామని పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ఇదిలావుంటే రాష్ట్రంలో కొత్త టెక్నాలజీ అనుసంధానం చేస్తూ కోటి రేషన్ కార్డులన్నింటిని ఎటిఎం తరహా స్మార్ట్(చిప్) కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలన్న ప్రభుత్వ సంకల్పం మరింత జాప్యం అయ్యే అవకాశాలు ఉన్నాయి. రేషన్ ప్రక్రియను మరింత సులభతరం చేసే చర్యల్లో స్మార్ట్ రేషన్ కార్డులు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనిపై గత కొన్ని నెలలుగా ఎంతో కసరత్తు చేసింది. ఎలాంటి వివాదాలకు ఆస్కారం లేకుండా పలు రాష్ట్రాల్లో అమలు అవుతున్న తీరుతెన్నులను పరిశీలించింది.

దాంతో వాటి కన్నా తెలంగాణ రాష్ట్రంలోనే మెరుగైన పరిస్థితులు ఉన్నాయన్న అభిప్రాయానికి వచ్చారు. దాంతో పటిష్టమైన నిబంధనలతో కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. నిబంధనల ప్రకారం ప్రభుత్వం స్మార్ట్ రేషన్ కార్డుల తయారీ ఏజెన్సీల ఖరారుకు ప్రభుత్వం -టెండర్లను పిలిచింది. పౌరసరఫరాల శాఖ ఇచ్చిన టెండర్ లో స్మార్ట్ కార్డు క్వాలిటీ నిబంధనలు నిర్దేశిరచారు. అంతే కాకుండా ప్రభుత్వ పర్యవేక్షణకు వీలుగా -టె-ండర్‌లో పాల్గొనే సంస్థలకు తెలంగాణ రాష్ట్రంలో ప్రధాన కార్యాలయం లేదా బ్రాంచ్ ఉండాలన్న నిబంధనను ప్రభుత్వం విధించింది. గతంలో అనుభవాలను దృష్టిలో పెట్టు-కుని ఏదైన న్యాయపరమైన వివాదాలకు తలెత్తినప్పుడు సదరు ఏజెన్సీ అందుబాటులో ఉండాలన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం స్పష్టంగా ఆ నిబంధనను పెట్టింది. రాష్ట్రంలో ప్రస్తుతం రేషన్ కార్డులు 90.42 లక్షలు ఉన్నాయి. వీటి ద్వారా 285.98 లక్షల మంది లబ్ధిపొందుతున్నారు. ఇంకా అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్దంగా ఉండడంతో పేదలు కొత్త రేషన్ కార్డుల కోసం ధరఖాస్తులు చేసుకుంటున్నారు. ఈ విధంగా ప్రజా పాలన కార్యక్రమంలో, మీ సేవ కేంద్రాల వద్ద కొత్త రేషన్ కార్డుల కోసం ఎక్కువ సంఖ్యలో ధరఖాస్తులు అందుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 15లక్షల మేరకు కొత్త రేషన్ కార్డుల కోసం అర్హులైన పేదలు ధరఖాస్తులు చేసుకున్నారు. వారంతా ప్రజాపాలన గ్రామసభలలో, మీ సేవ కేంద్రాల్లో ధరఖాస్తు చేసుకున్నారు.

ప్రజాపాలన గ్రామసభల్లో 19,34,464 ధరఖాస్తులు అందాయి. వాటిలో 1,97.450 ధరఖాస్తులను అధికారులు పరిశీలించారు. ఇంకా 17,37,014 ధరఖాస్తులను పరిశీలన దశలో ఉన్నాయి. రాష్ట్రంలోని మీ సేవ కేంద్రాల్లో 12,56,719 ధరఖాస్తులు రేషన్ కార్డుల కోసం వచ్చాయి. వాటిల్లో 7,71,053 ధరఖాస్తులను పరిశీలించారు.

ఇంకా 4,85,666 ధరఖాస్తులను పరిశీలన దశలో ఉన్నాయి.

# మహిళా శక్తి దేశానికి అండ

మొదటిపేజీ తరువాయి..

సంఖ్యను కోటి మందికి చేర్చాలి. కార్పొరేట్ కంపెనీలకు డబ్బులు ఇస్తే తీసుకొని పలువురు దేశం విడిచి పారిపోతున్నారు. మహిళలకు ఇచ్చే ప్రతి రూపాయి వడ్డీతో సహా చెల్లిస్తున్నారని రేవంత్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు- చేసిన స్టాళ్లను పరిశీలించారు. మహిళలే దేశానికి ఆదర్శం అని అన్నారు. మహిళలు కోటీశ్వరులు కావాలని, మహిళలకు అండగా నిలబడతానని, ఆర్థికంగా ఎదగండని రేవంత్ రెడ్డి విద్యార్థుల యునిఫార్మ్ కుట్టుపనిని మహిళా సంఘాలకు అప్పగించి వారికి భరోసా అందించాం. వ్యాపారంలో మహిళలను ప్రోత్సహిస్తున్నాం. పెట్రోల్ బంకులు, సోలార్ విద్యుత్ ఉత్పత్తి వ్యాపారాలను చేసేందుకు మహిళా సంఘాలను ప్రోత్సహిస్తున్నాం. అదానీ, అంబానీలకు పరిమితమైన వ్యాపారాలను మహిళలు చేసేలా ప్రోత్సహిస్తున్నాం. శిల్పారామంలో స్వయం సహాయక సంఘాల ఉత్పత్తుల ప్రదర్శనకు స్టాల్స్‌ను కేటాయించాం. ఆడబిడ్డలు ఆత్మగౌరవంతో నిలబడినప్పుడే



సూచించారు. మహిళలు ఆర్థిక శిక్షణ పాటిస్తున్నారని, ఆడబిడ్డలను ప్రోత్సహించాలనేదే తమ ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. ఆడబిడ్డలు వ్యాపారంలో నిలదొక్కుకుంటే.. కుటుంబాలు ఆర్థికంగా బాగుంటాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో కోటి మంది మహిళలకు ఒక యూనిక్ ఐడి కార్డు ఇస్తామని, మహిళల ఆరోగ్యం నుంచి సంపాదన వివరాలన్నీ తెలిపేలా యూనిక్ ఐడి కార్డు లభిస్తుందని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. దేశానికి మహిళలు ఆదర్శం%ౌ% మహిళా శక్తి దేశానికి అండ అని నిరూపించినా ఘనత కాంగ్రెస్‌దని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉద్ఘాటించారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళా శక్తికి చేయూతనిచ్చే చాలా కార్యక్రమాలు నిర్వహిస్తోందని తెలిపారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలన్న సంకల్పంతో తమ ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించి మహిళలకు ఏఐసీసీ అగ్రనేత సోనియాగాంధీ నజరానా అందించారని గుర్తుచేశారు. మహాలక్ష్మి పథకంతో ఆర్టీసీ లాభాల బాటలో నడుస్తోందని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల నిర్వహణను అమ్మ ఆదర్శ పాఠశాలల పేరుతో ఆడబిడ్డలకు అప్పగించామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. రాష్ట్రం ఆర్థికంగా పురోగతి సాధిస్తుందని మేం నమ్ముతున్నాం. స్వయం సహాయక సంఘాల సభ్యుల సంఖ్యను కోటికి పెంచుకోవాలని కోరుతున్నా. మీ రేవంతన్నగా మీకు ప్రోత్సాహం అందిస్తాం' అని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. 'దేశంలో రూ.16 లక్షల కోట్లు కార్పొరేట్ కంపెనీలకు అప్పు ఇస్తే ఎగ్గొట్టి దేశం విడిచి వెళ్లారు. కానీ ఆడబిడ్డలకు అప్పు ఇస్తే.. ఒక్క రూపాయి ఎగ్గొట్టకుండా వడ్డీతో సహా చెల్లిస్తున్నారు. ఆర్థిక క్రమశిక్షణ మా ఆడబిడ్డల సొంతం. ఇప్పటికే వెయ్యి మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి వ్యాపారాన్ని మహిళలకు అప్పగించాం. మీరు సమర్ధవంతంగా నిర్వహిస్తే అవసరమైతే మరో వెయ్యి మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి వ్యాపారాన్ని అందించేందుకు సిద్ధంగా ఉన్నాం. స్వయం సహాయక సంఘాల మహిళలు ఉత్పత్తి చేసిన వాటినే రాష్ట్రానికి వచ్చే అతిథులకు బహుమతులుగా అందిస్తున్నాం. తెలంగాణ ఆడబిడ్డలను ప్రోత్సహించడమే మా ప్రభుత్వ విధానం. పట్టణ ప్రాంతాల్లోని మహిళలను స్వయం సహాయక సంఘాల్లో చేర్చేందుకు ప్రత్యేక డ్రైవ్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశిస్తున్నా. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే మా ప్రభుత్వ లక్ష్యం'అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# ఆపరేషన్ సిందూర్ గ్రాండ్ సక్సెస్

మొదటిపేజీ తరువాయి..

హైదరాబాద్‌లో తిరంగా యాత్ర చేపట్టింది. ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం నుంచి స్వామి వివేకానంద విగ్రహం వరకు భారీ ర్యాలీ తీశారు. ఈ ర్యాలీకి హాజరైన వెంకయ్య నాయుడు మాట్లాడుతూ.. మనది శాంతి కోరుకునే దేశమని.. భారత్ ఎప్పుడూ ఏ దేశం మీద ముందుగా దాడి చేయలేదని అన్నారు. పాక్‌తో ఉద్రిక్తతల వేళ ప్రధాని మోడీ ప్రదర్శించిన సమయస్ఫూర్తిని మెచ్చుకోవాలన్నారు. దేశ అంతర్గత భద్రతకు ముప్పు వాటిల్లితే ప్రజలు కుల, మత, భాష, ప్రాంతాలకు అతీతంగా ఉండాలని కోరారు. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' విజయాన్ని పురస్కరించుకొని, మన దేశ సైనికులకు సంఘీభావంగా హైదరాబాద్ ట్యాంక్ బండ్ రోడ్డులో తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, మాజీ గవర్నర్ విద్యాసాగర్ రావు పలువురు రాజకీయ, సినీ ప్రముఖులు పాల్గొన్నారు. భారత్ మాతా కీ జై అంటూ నినాదాలు చేశారు. ట్యాంక్‌బండ్ వద్ద ఉన్న డాక్టర్. బీఆర్ అంబేద్కర్ విగ్రహం నుంచి ప్రారంభమైన 'తిరంగా ర్యాలీ'.. సచివాలయం జంక్షన్ మీదుగా సైనిక ట్యాంక్ వరకు కొనసాగింది.

# త్వరలో తెలంగాణ.. రైజింగ్ విజన్ బోర్డు

మొదటిపేజీ తరువాయి..

అజిత్ రెడ్డి, హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. రాష్ట్ర ఆర్థిక వృద్ధి, ఆదాయాన్ని పెంచేందుకు ఉన్న మార్గాలు, ఆర్థిక క్రమశిక్షణ, పట్టణాభివృద్ధి, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి సృష్టించడంతో పాటు తదితర అంశాలు ఈ సందర్భంగా చర్చకు వచ్చాయి. శతాబ్దాల చరిత్ర ఉన్న హైదరాబాద్ విజన్ ను, ఇక్కడ తయారయ్యే ఉత్పత్తులకు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఆదరణ గురించి ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి ఆయనకు వివరించారు. తెలంగాణకు సంబంధించిన విశిష్టతను, ఇక్కడున్న అనుకూలతలను ప్రపంచమంతటా చాటిచెప్పాల్సిన అవసరం ఉందన్నారు. మహిళా స్వయం సహాయక సంఘాలు, రైతుల సాధికారత, యువతకు ఉద్యోగాలతో పాటు స్కిల్ డెవెలప్మెంట్ దిశగా ప్రభుత్వం చేపడుతున్న విప్లవాత్మక చర్యలను ప్రస్తావించారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరలో ఏర్పాటు- చేయనున్న తెలంగాణ రైజింగ్ విజన్ బోర్డులో భాగస్వామ్యం పంచుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా అభిజిత్ బెనర్జీని ఆహ్వానించారు. భవిష్యత్తు విజన్ రూపకల్పనలో ఇతర ప్రముఖులతో పాటు- తమ అనుభవాలను పంచుకోవాలని కోరారు. గొప్ప విజన్ తో ముందుకు సాగుతున్నారని అభిజిత్ బెనర్జీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రశంసించారు. ముఖ్యమంత్రి ఆహ్వానం మేరకు బోర్డులో చేరడానికి సమ్మతించారు. పోలీస్, మున్సిపల్ శాఖల్లో ట్రాన్స్జెండర్ల నియామకం, ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న హైదరాబాద్ కోర్ అర్బన్ ఏరియాను సర్వీస్ సెక్టార్ గా అభివృద్ధి చేసే ప్రణాళికను ఎంచుకోవటం, స్కిల్ యూనివర్సిటీ-, స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేయటం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దార్శనికతకు అద్దం పట్టిందని అభిజిత్ బెనర్జీ ముఖ్యమంత్రిని అభినందించారు. భారత్ ఫ్యూచర్ సిటిలో ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్స్, సృజనాత్మకతను భాగం చేయాలని అభిజిత్ బెనర్జీ సూచించారు. సంప్రదాయ చేతివృత్తుల వారిని ఆధునిక వ్యాపారవేత్తలుగా మార్చేందుకు ప్రత్యేక స్వల్పకాలిక కోర్సులు నిర్వహించాలని అభిప్రాయపడ్డారు. అత్యాధునిక సాంకేతికత, సోషల్ మీడియా, మార్కెటింగ్ నైపుణ్యాలతో వారిని వృద్ధి చేయాలన్నారు.

### సంక్షేమం తెలంగాణను సంక్షోభంలోకి నెట్టారు

మహబూబాబాద్,మే17(ప్రజాజ్యోతి): రైతు సంక్షేమంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ముందుకు సాగిందని , కానీ కాంగ్రెస్ వచ్చాక దానిని పూర్తిగా విస్మరించారని మాజీ ఎంపీ మాలోత్ కవిత అన్నారు. సకల జనుల అభ్యున్నతే లక్ష్యంగా బిఆర్ఎస్ ప్రభుత్వం ముందుకు సాగిందని శనివారం నాడిక్కడ అన్నారు. రైతుల సంక్షేమం కోసం చేపట్టిన పథకాలు దేశంలో ఎక్కడా లేవన్నారు. రైతులకు అండగా నిలిచేలా పెట్టుబడి పథకం దేశం ఎక్కడైనా అమలు చేస్తున్నారా చెప్పాలన్నారు. కానీ కాంగ్రెస్ సంక్షేమాన్ని తుంగలో తొక్కిందని అన్నారు. కెసిఆర్ పథకాలు ఎందుకు అమలు చేయడం లేదో కాంగ్రెస్ నేతలు చెప్పాలన్నారు. కాంగ్రెస్ నేతలు ప్రజలను మభ్యపెట్టలేరని అన్నారు. ప్రతి వర్గానికి చేదోడువాదోడుగా నిలిచేలా పథకాలు అమలు చేసిన ఘనత మాజీ సిఎం కెసిఆర్‌దని అన్నారు. నాయకులు తమ స్వలాభం కోసం, స్వార్థం కోసం సిద్ధాంతాలను విస్మరించడం వల్లే బిఆర్ఎస్ ఓడిందని స్పష్టం చేశారు. తండాలన్నీ కొత్త పంచాయతీలుగా ఏర్పాటు చేసి ఎన్నికలు జరిపిన ఘనత కెసిఆర్‌దన్నారు.

# నేడు జేఈఈ అడ్వాన్స్డ్ 2025 పరీక్ష

మొదటిపేజీ తరువాయి..

పరీక్ష రేపు జరగనుంది. ఇందులో ఉత్తీర్ణత ఆధారంగా బీటెక్, ఇంటిగ్రేటెడ్ ఎంటెక్ కోర్సుల్లో ప్రవేశం ఉంటుంది. ఈ పరీక్ష నేడు జరగనుంది. దేశవ్యాప్తంగా వివిధ ఐఐటీల్లో ప్రవేశానికి జేఈఈ అడ్వాన్స్ 2025 పరీక్ష అత్యంత కీలకం. దేశంలోని వివిధ నగరాల్లో జరగనుంది. ఈ పరీక్ష రెండు పేపర్లుగా ఉంటుంది. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పేపర్ 1 ఉంటే మధ్యాహ్నం 2.20 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పేపర్ 2 ఉంటుంది. రెండు పేపర్లు తప్పనిసరిగా రాయాల్సి ఉంటుంది. ఈ రెండు పరీక్షల్లో లభించిన పర్సెంటైల్ ఆఫ్ మార్క్స్ ఆధారంగా ఐఐటీల్లో అడ్మిషన్ ఉంటుంది. అయితే ఈ సందర్భంగా విద్యార్థులకు కొన్ని కఠినమైన నియమ నిబంధనలు ఉంటాయి. విద్యార్థులు ఈ నిబంధనలు తప్పకుండా పాటించాల్సి ఉంటుంది. అడ్మిట్ కార్డు, ఒరిజినల్ ఐడీ ప్రూఫ్ తప్పనిసరి. ఆధార్ కార్డు లేదా పాస్‌పోర్ట్ లేదా డ్రైవింగ్ లైసెన్స్ లేదా ఓటర్ ఐడీ వంటివి అవసరం. ఈ గుర్తింపు కార్డుల్లో ఏదో ఒకటి తీసుకెళ్లకపోతే అనుమతించరు. అంతేకాకుండా ఒక్క నిమిషం ఆలస్యమైనా లోపలకు అనుమతించరు. ఎన్టీఏ ఈ విషయంలో కఠినంగా వ్యవహరిస్తుంటుంది. ఇది దృష్టిలో ఉంచుకుని విద్యార్థులు ముందుగానే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలి. డిజిటల్ లేదా అనలాగ్ వాచీలు, రింగ్స్, ఇయర్ రింగ్స్, నోస్ రింగ్స్, చైన్లు, నెక్లెస్, పెండెంట్, బ్యాడ్జీలు, హెయిర్ పిన్నులు అనుమతించరు. అందుకే ఇవి ధరించకుండా ఉండాలి. పరీక్ష కేంద్రానికి ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్లు తీసుకెళ్లకూడదు.

# నీట్ యూజీ 2025 ఫలితాలకు బ్రేక్..!

మొదటిపేజీ తరువాయి..

తరుణంలో అటు ఇండోర్, ఇటు మద్రాస్ హైకోర్టు ఫలితాలు నిలుపుదల చేశాయి. దేశవ్యాప్తంగా వివిధ ప్రభుత్వ ప్రైవేటు వైద్య విద్యా కళాశాలల్లో ప్రవేశానికి నిర్వహించే నీట్ యూజీ 2025 పరీక్ష మే 4న జరిగింది. అయితే ఓ పరీక్ష కేంద్రంలో విద్యుత్ సరఫరా నిలిచిపోవడం, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడంలో అధికారులు విఫలం కావడంతో 13 మంది విద్యార్థులు మద్రాస్ హైకోర్టును ఆశ్రయించారు. పరీక్ష నిర్వహణ, నిజాయితీ, చిత్తశుద్ధి, సమగ్రతపై ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన మద్రాస్ హైకోర్టు తక్షణం నీట్ యూజీ 2025 ఫలితాలు నిలిపివేయాలని ఆదేశించింది. విచారణను జూన్ 2కు వాయిదా వేసింది. ఇటీవల మధ్యప్రదేశ్ హైకోర్టుకు చెందిన ఇండోర్ బెంచ్ కూడా నీట్ యూజీ 2025 ఫలితాలను తాత్కాలికంగా నిలిపివేయాలని ఆదేశించింది. అటు మద్రాస్ హైకోర్టు, ఇటు ఇండోర్ హైకోర్టు నీట్ యూజీ 2025 ఫలితాలపై బ్రేక్ వేయడంతో విద్యార్థులు, తల్లిదండ్రుల్లో ఆందోళన నెలకొంది.

### చెరువుల్లో వ్యర్థాలు పోస్తే కఠిన చర్యలు

మొదటిపేజీ తరువాయి..

రియల్ ఎస్టేట్ సంస్థలు, బిల్డర్లు, ట్రాన్స్‌పోర్టు ప్రతినిధులతో హైడ్రా కార్యాలయంలో ప్రత్యేకంగా సమావేశమైన రంగనాథ్.. చెరువుల పరిరక్షణపై దిశానిర్దేశర చేశారు. బిల్డర్లు, ట్రాన్స్‌పోర్టర్లు కలిసి.. మట్టిని ఎక్కడపోయాలో ముందుగానే ఒక అవగాహనకు రావాలని సూచించారు. అలా కాదని ఎవరికి వారు మట్టిని తరలించే పని కాంట్రాక్టర్‌కు అప్పగించాం.. ఆయన ఎక్కడ పోస్తే మాకేంటి అనేలా వ్యవహరిస్తే అందరిపైనా కేసులు పెడతామని హెచ్చరించారు. ట్రాన్స్‌పోర్టు ఖర్చులు మిగులుతాయని దగ్గర్లోని చెరువుల ఒడ్డున పడేస్తే వాహనాలు సీజ్ చేయడంతోపాటు డ్రైవర్, వాహన యజమాని, మట్టిని ఎక్కడి నుంచి తెస్తున్నారో సదరు నిర్మాణ సంస్థ యజమానిపై కూడా క్రిమినల్ కేసులు పెడతామన్నారు. శిఖం భూముల్లో కూడా మట్టి నింపరాదని సూచించారు. హైడ్రా పోలీసు స్టేషన్ కూడా అందుబాటు-లోకి వచ్చిందని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు ఉంటాయని తెలిపారు. ఎవరైనా చెరువుల్లో మట్టిపోస్తున్నట్లు- గమనిస్తే హైడ్రా ఫోన్ నెంబర్ 9000113667తో పాటు- ఎక్స్ అకౌంట్‌లో కూడా ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. చెరువులో మట్టి పోస్తున్న లారీలు, టిప్పర్లు, ట్రాక్టర్లు, మట్టిని సర్దుతున్న జేసీబీల వీడియోలను కూడా హైడ్రాకు పంపించాలని సూచించారు. కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులతో పాటు- కళాశాలల విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు అందరూ ఇందులో భాగం కావాలని రంగనాథ్ విజ్ఞప్తి చేశారు.

# నెలాఖరులో బీఆర్ఎస్‌లో చీలిక

మొదటిపేజీ తరువాయి..

రజతోత్సవ సభ నిర్వహణలో పెత్తనమంతా తండ్రీ, కొడుకులదే కావడం, కూతురు, మేనల్లుడు ప్రేక్షక పాత్రకే పరిమితమయ్యారన్నారు. కేసీఆర్ గత అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత అనారోగ్యంతో పాటు ఇతరత్రా కారణాల వల్ల రాజకీయంగా క్రియాశీలకంగా లేరు. రజతోత్సవ సభలో మాట్లాడారే తప్ప అంత చురుగ్గా లేరు. పార్టీ నిర్వహణ బాధ్యతలను వర్కింగ్ ప్రసిడెంటు అయిన కేటీఆర్ చూస్తున్నారు. స్వయంగా కేసీఆరే పార్టీ నేతలకు కేటిఆర్ ను కలవండని చెప్తున్నారు. కవిత, హరీష్ రావులను పట్టించుకోవడం లేదని మహేశ్వర్ రెడ్డి తెలిపారు. బీఆర్ఎస్ లో పెత్తనమంతా కేటిఆర్ దే అనే సంకేతాలను కేసిఆర్ తమ పార్టీ క్యాడరుకు ఇచ్చినట్లయింది. ఇలా అయితే పార్టీలో తమ పరిస్థితి ఏంటి అని హరీష్ రావు, కవితలు ఇద్దరూ కేసిఆర్ ను అడిగారట. ఈ నేపథ్యంలోనే బీఆర్ఎస్ లో అంతర్గత కుమ్ములాటలు సాగుతున్నాయని ... కవిత, హరీశ్ రావు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని మీడియాలోకథనాలు వచ్చాయన్నారు. బీఆర్ఎస్ లో తనకు సరైన గుర్తింపు, గౌరవం దక్కడం లేదనేది ఎమ్మెల్సీ కవిత ఆరోపణ. తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకించడం, మహాత్మ జ్యోతిబా ఫూలే విగ్రహాన్ని అసెంబ్లీ ప్రాంగణంలో పెట్టాలనే డిమాండుతో బీసీలను చేరదీసేలా ఎమ్మెల్సీ కవిత చేపట్టిన కార్యక్రమాలకు %దీ=ా% నుండి ఆమె ఆశించిన విధంగా మద్దతు రాలేదు.

# కడెం పరివాహక ప్రాంతాన్ని పరిరక్షిస్తాం

- ముంపు గ్రామాలకు అలారం ఏర్పాటు చేస్తాం
- ప్రాజెక్టును పరిశీలించిన ప్రభుత్వ - ప్రత్యేక ముఖ్య కార్యదర్శి అర్వింద్ కుమార్,
- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



ఖానాపూర్ మే 17(ప్రజాజ్యోతి) : ఖానాపూర్ నియోజకవర్గంలో గల కడెం ప్రాజెక్ట్ నది పరివాహక ప్రాంతాలు పరిరక్షిస్తు ముంపునకు గురికాకుండా అవసరమైన పటిష్ట చర్యలు చేపడతామని రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి అర్వింద్ కుమార్ అన్నారు. శనివారం జిల్లా పర్యటనలో భాగంగా ఆయన కడెం ప్రాజెక్టును సందర్శించి, గేట్ల పనితీరు, వరద నియంత్రణ ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగా ఎన్ డి ఆర్ ఎఫ్ డిప్యూటీ కమాండర్ దామోదర్ సింగ్, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తో కలిసి ప్రాజెక్టు వద్ద జరిగిన విస్తృత సమీక్షలో ప్రత్యేక కార్యదర్శి పాల్గొన్నారు.

గతంలో ప్రాజెక్టులో నీటి మట్టం పెరిగిన సమయంలో గేట్లు ఎత్తే ప్రక్రియలో లోపాలు తలెత్తిన నేపథ్యంలో ప్రమాదకర పరిస్థితులు ఏర్పడినట్టు జిల్లా కలెక్టర్ వివరించారు. దీనిపై స్పందించిన అర్వింద్ కుమార్, అలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కడెం, దస్తురాబాద్ మండలాల్లో వరద ముప్పుకు గురయ్యే 10 నుంచి 12 గ్రామాల్లో మెరుగైన అలారం వ్యవస్థ ఏర్పాటు చేస్తామని తెలిపారు. వర్షాలు అధికంగా కురిసినప్పుడు వరద నీటిని సమర్థవంతంగా నియంత్రించేందుకు నీటిపారుదల శాఖ ప్రత్యేక కార్యచరణ సిద్ధం చేయాలని సూచించారు. అనంతరం ప్రాజెక్టు నిర్వహణ తీరును పరిశీలించిన ప్రత్యేక కార్యదర్శి ఇంజనీరింగ్ అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, ఆర్డీవో రత్న కళ్యాణి, ఎస్ ఈ రవీందర్, ఈఈ విట్టల్, తహసిల్దార్లు



ప్రభాకర్, సర్వరాజ్, ఎంపిడిఓ అరుణ, తదితరులు పాల్గొన్నారు. నియోజకవర్గంలో గల ఏకైక ప్రాజెక్టు కడెంను పరిరక్షణ కల్పించ వలసిన బాధ్యత ప్రాజెక్టు అధికారులపై స్థానిక రైతాంగం నాయకులపై ఉందని ఎప్పటికప్పుడు పరిస్థితులను ప్రభుత్వానికి జిల్లా కలెక్టర్కు నివేదించాలని రాష్ట్ర ప్రత్యేక ముఖ్య కార్యదర్శి అరవింద్ కుమార్ కోరారు.

## బాధితుడి పరమార్శ ఆర్థిక సహాయం అందజేత

• ఖానాపూర్ శాసనసభ్యులు బొజ్జు పటేల్





ఖానాపూర్ మే 17(ప్రజాజ్యోతి) : రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ ఖానాపూర్ నియోజకవర్గంలోని ఉట్నూర్ మండలం లక్కారం గ్రామానికి చెందిన అందులపల్లి సురేష్ని శనివారం హైదరాబాద్ లోని వెల్నెస్ ఆసుపత్రిలో ఎమ్మెల్యే బొజ్జో పటేల్ పరామర్శించారు చికిత్స పొందుతున్న సురేష్కి రోడ్డు ప్రమాదం జరగడానికి గల కారణాన్ని అడిగి తెలుసుకొని, ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. వెల్ నెస్ ఆసుపత్రి డాక్టర్లతో మాట్లాడి మెరుగైన వైద్యాన్ని అందించాలని సూచించారు.సురేష్ కుటుంబ సభ్యులకు వెడ్మ ఫౌండేషన్ తరపున ఆర్థిక సహాయం అందించారు.ఎమ్మెల్యే వెంట లక్కారం మాజీ సర్పంచ్ మర్సుకోల తిరుపతి తదితరులు ఉన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న ఆవులు పట్టివేత

- గోవులను రక్షించిన బోథ్ రక్షక భటులు
- అనుమతులు లేకుండా ఆవులను తరలిస్తే కఠిన చర్యలు
- గోవులను ఇచ్చోడ గోశాలకు తరలింపు
- కంటైనర్లో కుక్కి అడ్డంగా చిక్కి
- బోథ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏ వెంకటేశ్వరరావు - ఎస్సై ఎల్ ప్రవీణ్



బోథ్, మే 17 (ప్రజా జ్యోతి) : అదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్ ఆదేశాలతో సోనాల మండలంలోని ఘన్ పూర్ చెక్పోస్ట్ వద్ద శనివారం బోథ్ పోలీసులు వాహన తనిఖీలు నిర్వహించే క్రమంలో కంటైనర్ లో అక్రమంగా తరలిస్తున్న ఆవులను పట్టుకున్నట్లు బోథ్ సీఐ ఏ వెంకటేశ్వరరావు, ఎస్ ఐ ఎల్. ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏటువంటి అనుమతులు లేకుండా గ్వాలియర్ నుండి హైదరాబాద్ వెళుతున్న కంటైనర్ లో 30 కంకలు, నాలుగు మగ దూడలు, మూడు ఆవులు ఉన్నట్లు తెలిపారు. దీంతో కంటైనర్ లో అక్రమంగా తరలిస్తున్న పశువులను ఇచ్చోడా గోషాల కు తరలించినట్లు తెలియజేశారు. కంటైనర్ ను బోథ్ పోలీస్ స్టేషన్ కు తరలించామన్నారు. అక్రమంగా పశువులను తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులపై ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## శిథిలావస్థలో తహశీల్ కార్యలయం

- దశాబ్దాలుగా పట్టించుకోని వైనం



ఖానాపూర్ మే 17 (ప్రజాజ్యోతి) : ఖానాపూర్ నియోజకవర్గ ప్రధాన మండలం అయిన ఖానాపూర్ కేంద్రంలో గల తహసిల్ రెవెన్యూ కార్యాలయం శిథిలావస్థకు చేరుకున్న పట్టించుకునే నాధులే కరువయ్యారు గత దశాబ్ద కాలంగా బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రతిపాదనలు పంపాం కార్యాలయం నిర్మిస్తామని హామీలు ఇచ్చిన అది నెరవేరకపోవడం శోచనీయం ప్రస్తుత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలోనైనా అత్యంత ముఖ్యమైన ప్రజా అవసరాలతో పాటు ముఖ్యంగా రైతాంగానికి మూలమైన రెవెన్యూ కార్యాలయం శిథిలావస్థ దిష్టిబొమ్మల కనిపిస్తుంది. ప్రస్తుతం రైతులకు సంబంధించిన భూములు సైతం ఇక్కడే రిజిస్ట్రేషన్ కావడం తో పాటు మరింత బిజీ బిజీగా మారుతున్న వసతులు లేక నానా ఇబ్బందులకు ప్రజలు గురి అవుతున్నారు ప్రతిపాదనలు పంపాం త్వరలోనే ఆర్ అండ్ బి శాఖ ద్వారా నిధులు వస్తాయని ఎదురుచూస్తున్న ఫలితం శూన్యం అయ్యింది ఎలాంటి ప్రభుత్వ లబ్ధి కార్యక్రమాలు చేపట్టిన పాఠశాల కళాశాలలో అడ్మిషన్లకు కులం ఆదాయంనివాసం సర్టిఫికెట్స్ తొపాటు కల్యాణ లక్ష్మి షాది ముబారక్ రకరాకల లబ్ధిదారులు వందల సంఖ్యలో కార్యాలయానికి వస్తూ పోతుంటారు నియోజకవర్గంలోని ప్రధాన మండల కేంద్రంలో తహసిల్ కార్యాలయం నిర్మించకపోవడం పట్ల మండల వాసులు విస్మయానికి గురి అవుతున్నారు ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే బొజ్జపటేల్ పూనుకొని కార్యాలయ నిర్మాణానికి శ్రద్ధ చూపాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## ఇసుంటోళ్లకు ఇందిరమ్మ ఇల్లు ఇయ్యరా



ఖానాపూర్ మే 17 (ప్రజా జ్యోతి) : తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో అసలైన లబ్ధిదారులకే ఇండ్లు కేటాయించాలని ఖానాపూర్ నియోజకవర్గంలోని పలు గ్రామాల్లోని నిరుపేదలు కోరుతున్నారు ఖానాపూర్ మండలంలోని పాతల్లాపూర్ గ్రామంలో మొదటి లిస్టులో పేరు వచ్చిన రెండవ లిస్టు వచ్చేసరికి పేరు మాయమైందని పూరి గుడిసెలో నివాసముంటున్న పేద మహిళ ఆరోపించింది గీసుంటోళ్లకు ఇల్లు రావా అని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది మొదటి నుంచి ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో పారదర్శకంగా వ్యవహరించి అర్హులైన వారికే ఇల్లు ఇవ్వాలని స్థానిక ఎమ్మెల్యే బొజ్జు పటేల్తో పాటు డివిజన్ మండల స్థాయి అధికారులు గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులతో పట్టణాల్లో వార్డ్ అధికారులతో విచారణ జరిపించి జాబితాలు తయారుచేసి ఒకటవ రెండవ మూడవ ప్రామాణికంగా ప్రాధాన్యతనిస్తూ ఎంపిక చేసినట్లు తెలుస్తోంది అయితే కొన్ని మండలాల్లో అధికార పార్టీకి చెందిన స్థానిక నాయకులు కార్యకర్తలు తమ వాళ్లకే తమ పార్టీ వాళ్లకే ఇండ్లు కావాలని పట్టు పట్టి జాబితాలోని పేర్లను కట్ చేసినట్లు తెలుస్తోంది నిరుపేదలంటే పార్టీకి సంబంధం లేకుండా పార్టీలకతీతంగా బడుగు బలహీన అన్ని వర్గాలకు చెందిన పేద లబ్ధిదారులకే కేటాయించాలని అధికారులతో పాటు నాయకులు స్థానిక ఎమ్మెల్యే బొజ్జపటేల్ చొరవ తీసుకొని ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

# ప్రమాదకరంగా విద్యుత్ స్తంభం



• వెంకటేశ్వర స్వామి టెంపుల్ సమీపంలోని 11 కెవి విద్యుత్ స్తంభం • విరిగిన విద్యుత్ స్తంభం
• గత ఐదు రోజులుగా కట్టెల సపోర్టుతో నిలిపి • చిన్నపాటి గాలి దుమారానికి కిందికి పడిపోయే ప్రమాదం
• నిత్యం ప్రమాదం అంచున ప్రయాణికులు ప్రయాణం • విద్యుత్ శాఖ అధికారులు చొరవ తీసుకోవాలి
• నూతన విద్యుత్ స్తంభం ఏర్పాటు చేయాలి • కరెంటు స్తంభానికి కట్టెల సపోర్టు • కింద పడితే10 గ్రామాలు అందాకారంలో
• ప్రమాదానికి నెలువుగా మారి పడిపోయేలా • విద్యుత్ శాఖ అధికారులు దృష్టి సారించాలి • మిగతా విద్యుత్ స్తంభాలు విరిగిపోయే అవకాశం
• నిత్యం రద్దీన్గా ఉండే అడెల్లి వెళ్లే మార్గం • దన్నూరు బి ప్రాంత రైతులు ప్రయాణికులు

బోథ్, మే 17 (ప్రజా జ్యోతి) : బోథ్ మండలంలోని కుచ్లాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని వెంకటేశ్వర స్వామి ఆలయ సమీపంలో ఉన్న శివాజీ బీడీ కంపెనీ వద్ద ప్రధాన రోడ్డుకు అనుకొని ఉన్న 11 కెవి విద్యుత్ స్తంభం విరిగి ఒకవైపు ఒరిగి పడిపోవడానికి సిద్ధంగా ఉన్నట్లు దన్నూరు బి రైతులు ఆ మార్గంలో ప్రయాణించే ప్రయాణికులు శనివారం పేర్కొన్నారు. అయితే ఈ క్రమంలో గత ఐదు రోజులుగా విరిగిన స్తంభానికి కట్టెల సపోర్టుతో నిలిపి ఉంచినట్లు తెలిపారు. ముఖ్యంగా ఒకవేళ చిన్నపాటి గాలి దుమారానికే కిందికి పడిపోయే ప్రమాదం ఉందని వాపోతున్నారు. ఒకవేళ అదే జరిగితే దాదాపుగా చుట్టుపక్కల 10 గ్రామాలు అందాకారంలో ఉండడంతో పాటుగా దాని పక్కనే ఉన్న మిగతా విద్యుత్ స్తంభాలు విరిగి పడిపోయే ప్రమాదం ఉందని తెలిపారు. ముందే వాతావరణం మార్పులు జరిగి ఈదురు గాలులు వర్షాలు పడే అవకాశం ఉన్నందున అది పూర్తిస్థాయిలో పడిపోయే ప్రమాదంలో ఉందని చెప్పారు. ఇకనైనా మేలుకొని ఎటువంటి ప్రమాదం జరగకుండా విద్యుత్ శాఖ అధికారులు చొరవ తీసుకొని నూతన విద్యుత్ స్తంభం ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. అంతేకాకుండా రోడ్డుకు ప్రక్కన ఉండడం మరింత ప్రమాదంగా మారిందని తెలిపారు. భయం భయంగా ప్రయాణం చేస్తూ ఎప్పుడు విరిగిపడి కిందికి పడిపోతుందని ఎటువంటి ప్రమాదం సంభవిస్తుందోనని తమ అనుమానాన్ని వ్యక్తపరుస్తున్నారు.

## పశువుల అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు

- ఆసిఫాబాద్ డివిజన్ ఏఎస్పీ చిత్తరంజన్ ఐ.పి.ఎస్
- జైనురు మండలంలోని జంగం చెక్ పోస్ట్ తనిఖీ చేసిన ఎఎస్పీ



జైనూర్ మే 17 (ప్రజా జ్యోతి) : బక్రీద్ పండుగను పురస్కరించుకొని పశువుల అక్రమ రవాణాపై కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా పోలీసు శాఖ ముందస్తు ఏర్పాట్లు చేపట్టింది. ఈ నేపథ్యంలో ఆసిఫాబాద్ ఏ ఎస్.పి చిత్తరంజన్ ఐపీఎస్ గారు జైనూర్ మండలంలోని జంగం గ్రామ చెక్పోస్టును ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్శనలో ఏ ఎస్ పి చెక్పోస్టు వద్ద డ్యూటీ లో ఉన్న సిబ్బందితో మాట్లాడి చెక్ పోస్ట్ వద్ద డ్యూటీ మరియు పనితీరును అడిగి తెలుసుకున్నారు. పశువుల అక్రమ రవాణా నిరోధానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రత్యేకంగా మార్గనిర్దేశనం చేశారు. పండుగ సందర్భంగా ఆవులు, గేదెలు, మేకలు వంటి పశువులను అక్రమంగా, నిర్దాక్షిణ్యంగా తరలించడాన్ని తీవ్రంగా పరిగణించాలి అని స్పష్టం చేశారు. ప్రతి వాహనాన్ని జాగ్రత్తగా తనిఖీ చేయాలని, అనుమానాస్పద రవాణాపై వెంటనే పై అధికారులకు సమాచారం ఇవ్వాలని ఆదేశించారు. బక్రీద్ పర్వదినాన్ని శాంతియుతంగా జరుపుకునేందుకు పోలీస్ శాఖ అన్ని చర్యలు తీసుకుంటోందని, పశుసంరక్షణ చట్టం 1960 ప్రకారం పశువుల రవాణా విషయంలో ఎలాంటి అక్రమాలను సహించబోమని అన్నారు. ఈ కార్యక్రమంలో జైనూర్ సిఐ రమేష్, జైనూర్ ఎస్సై రవి కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# 2006 అటవీ హక్కు చట్టాన్ని అమలు చెయ్యాలి

సంకె రవి, సీపీఎం జిల్లా కార్యదర్శి

ప్రజాజ్యోతి మే 16(చెన్నూరు) : ఫారెస్టు అధికారులు పోడు రైతుల పట్ల వ్యవహరిస్తున్న తీరును నిరసిస్తూ, 2006 అటవీ చట్టాన్ని అమలు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి సంకె రవి డిమాండ్ చేశారు. అధికారంలో ఉండి కూడ చట్టాన్ని అమలు చెయ్యని బీజేపీ, కాంగ్రెస్, పార్టీలు ప్రజలకు సమాధానం చెప్పాల్సిన భాద్యత ఉన్నదని, పోడు సాగులో ఉన్న ప్రతి ఎకరానికి హక్కు పత్రాలిచ్చి పోడు రైతులను ఆదుకోవాలని ఆయన అన్నారు. ఫారెస్ట్ శాఖ అధికారుల బెదిరింపులు బేషరతుగా నిలిపివేయాలని, సీపీఎం పార్టీ తరపున తాము డిమాండ్ చేస్తున్నామని, శుక్రవారం రోజున కోటపల్లి మండలంలోని లింగన్న పేట, రొయ్యల పల్లి గ్రామల్లోని ఆదివాసీలు పేదలతో నిర్వహించిన



సమావేశంలో ఆయన పేర్కొన్నారు. 2006 అటవీ హక్కుల చట్టం వచ్చి 19 సం.రాలు గడిచిపోయిన నేటికీ పోడు సాగులో ఉన్న భూములకు హాక్కు పత్రాలివ్వలేదని, కానీ చట్టాన్ని అమలు చెయ్యని ప్రభుత్వాలు, ఫారెస్టు శాఖ అధికారులు, నేడు పోడు సాగుదారులను వ్యవసాయం చేయవద్దని గ్రామాల్లో ప్రజలను బెదిరించడం జరుగుతుందని, వీటిని విరమించుకోని ముందు చట్టాన్ని అమలు చేసి చట్ట ప్రకారం హక్కు పత్రాలివ్వాలని ప్రభుత్వాన్ని రవి కోరారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి ఎర్మ పున్నం, జిల్లా ఉపాధ్యక్షురాలు సిడం సమ్మక్క, నాయకులు నాయిని భీమయ్య, ఆత్రం చిన్నన్న, బాగల సమ్మయ్య, బాగల చంద్రన్న, కరపేత పొట్టి, ఆత్రం శ్రావణ్, ఆత్రం సంపత్ అదితరులు పాల్గొన్నారు.

## తాసిల్దార్ సేవలు ప్రశంసనీయం

- బదిలీ అయిన తాసిల్దార్ ఉదయ్ కుమార్కు సన్మానం



సిర్పూర్ (యు) మే 17 (ప్రజా జ్యోతి) : సిర్పూర్ (యు)తాసిల్దార్గా పనిచేసిన ఉదయ్ కుమార్ జగిత్యాల బదిలీ కావడంతో శనివారం జైనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడి మేత విశ్వనాథ్ రావు నాయకులు సన్మానం చేశారు ఈ సందర్భంగా చైర్మన్ కుడిమేత విశ్వనాథ్ రావు,నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సహజమని ఎక్కడ పనిచేసిన ప్రజలకు మంచి సేవలు అందించి సమాజంలో మంచి గుర్తింపు పొందాలని వారు కోరారు. ఇక్కడ చేసిన సేవల విధంగా బదిలీ అయినా ప్రాంతంలో ప్రజలకు మంచి సేవలు అందించి మంచి గుర్తింపుతెచ్చుకోవాలని వారు ఆకాంక్షించారు. ఈ సన్మాన కార్యక్రమంలో బాండేర్ వి టి డిఏ అధ్యక్షులు కుమ్ర భీమ్రావు, కాంగ్రెస్ పార్టీ జైనూర్ మండల ఉపాధ్యక్షులు పెందూర్ ప్రకాష్, నాయకులు ఆ త్రం ధర్మారావు, ఆత్రం శంకర్, రెవెన్యూ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

# ఫూలే దంపతుల స్ఫూర్తితో మాలి విద్యార్థులు ముందడుగు వేయాలి



మాలి మహా సంఘం రాష్ట్ర అధ్యక్షులు సుకుమార్ పెట్కులే

కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి, మే 17(ప్రజా జ్యోతి) : కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సామాజిక ఉద్యమ పితామహుడు మహాత్మ జ్యోతిబాపూలే భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే వారసులైన మాలికుల విద్యార్థిని విద్యార్థులు ఉన్నత చదువులు చదివి అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని అఖిల భారతీయ మాలీ మహా సంఘం రాష్ట్ర అధ్యక్షులు సుకుమార్ పెట్కులే అన్నారు. శని వారం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని అఖిల భారతీయ మాలి మహా సంఘం కార్యాలయంలో ఏర్పాటుచేసిన ఇంటర్, పదవ తరగతి విద్యార్థుల ప్రతిభా పురస్కారం 2025 అవార్డుల ప్రధానోత్సవానికి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ మహిళలు అన్ని రంగంలో రాణించాలంటే చదువు ఒక్కటే ఆయుధమని భావించిన మహాత్మ జ్యోతిబాపూలే తన భార్య సావిత్రిబాయి పూలే చదువు నేర్పించి భారత దేశ తొలి మహిళ ఉపాధ్యాయురాలిగా మహిళా సాధికారిత కోసం సమసమాజ నిర్మాణం కోసం మహాత్మ జ్యోతిరావు పూలే దంపతులు ఎనలేని సేవ చేశారని వారి అడుగుజాడల్లో నడిచి మాలి విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మోటివేషనల్ స్పీకర్గా చంద్రపూర్ కి చెందిన విజయ్ ముసడే టెన్త్ ఇంటర్ తర్వాత విద్యార్థులు ఎలా రాణించవచ్చు వారి భవిష్యత్తును ఎలా నిర్మాణం చేసుకోవాలి అనేటటువంటి అనేక విషయాలపై అవగాహన కల్పించారు. జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కేటార్ల రంగయ్య విద్యారంగంలో ముఖ్యంగా ప్రభుత్వ విద్యాలయాల్లో చదివిన విద్యార్థులు ముందుకు ప్రగతి ఎలా సాధించగలుగుతారు. తన అనుభవాలను వివరించి చెప్పారు. కళాశాల అధ్యాపకులు ఈ . రాజ్ కుమార్, సోషల్ వర్కర్ డో%ళి%గ్రి.ప్రవీణ్ కుమార్,మోహర్లే తుకారం, స్వప్న మేడంలు విద్యార్థులకు మంచి మార్గదర్శనం చేశారు. చెడు అలవాట్లకు



దూరంగా ఉండి చదువు పై శ్రద్ధ వహించి అమ్మానాన్నలు కన్నా వారి ఆశల కోసం పనిచేయాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో అఖిల భారతీయ మాలి మహా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నారాయణ గురునూలే, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శంకర్ నాగోషే, కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షులు మేంగాజి గుర్నులే, యువజన విభాగం అధ్యక్షులు మొహర్ల శ్రీకాంత్, సావర్ ఖేడ మాజీ సర్పంచ్ తులసిరామ్ కావుడే, ప్రధాన కార్యదర్శి సోమేశ్వర్ షిండే, ఆసిఫాబాద్ మండల అధ్యక్షులు అదే బాపూరావు, బెండరీ కృష్ణ ,షిండే సుధాకర్ పటేల సంఘం అధ్యక్షులు షిండే నారాయణ నాగోసే శివరం తదితరులు పాల్గొన్నారు.

## కదిలిన వాంకిడి సింహం






వాంకిడి, మే (ప్రజా జ్యోతి) : వాంకిడి మండల కేంద్రంలో జాతీయ రహదారిపై, చౌరస్తాలో నిలిచి ఉన్న వాహనదారులకు వాంకిడి ఎస్ఐ ప్రశాంత్ సింహ వాంకిడి, స్వప్నంగా నిలిచారు. జాతీయ రహదారిపై, చౌరస్తాలో ఇరువైపులా ఎవరైనా గీత దాటితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు, తరంతరం జాతీయ రహదారిపై నిల్వ ఉన్న మూగజీవులను బంజారా దొడ్డికి తలలించారు, మూగజీవులపై నిర్లక్ష్యం వహిస్తే యజమానులపై చర్యలు చేపడతామని హెచ్చరించారు, ప్రతి వాహనదారుడు హెల్మెట్ ధరించాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఎస్ఐ ప్రశాంత్ సూచించారు. ఈ కార్యక్రమంలో వాంకిడి పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సమాజాభివృద్ధికి ఉపాధ్యాయుల పాత్ర కీలకం: జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్




**గద్వాల మే17(ప్రజా జ్యోతి ప్రతినిధి):** విద్యార్థుల ఉజ్వల భవిష్యత్ కోసం ఉపాధ్యాయులు తమ బోధనను నూతన సాంకేతికతతో నవీకరించుకోవాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ ఉపాధ్యాయులకు తెలిపారు.శనివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ అభ్యసన ఉన్నత పాఠశాలలో విద్యా శాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు ఏర్పాటు చేసిన 5 రోజుల జిల్లా స్థాయి సామర్థ్య అభివృద్ధి శిక్షణ కార్యక్రమం-2025 లో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,సమాజాభివృద్ధికి ఉపాధ్యాయుల పాత్ర కీలకమని,ఉపాధ్యాయులు నిత్య విద్యార్థిగా తనను తాను అభివృద్ధి చేసుకుంటూ బోధన చేస్తేనే విద్యార్థుల్లో గుణాత్మకమైన మార్పు సాధ్యమవుతుందని అన్నారు.సామర్థ్యాల పెంపుకు ప్రభుత్వం నిర్వహిస్తున్న శిక్షణలను ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకొని,వాటిని పాఠశాల స్థాయికి తీసుకెళ్లి విద్యార్థుల్లో ఆశించిన మార్పుల సాధనకు కృషి చేయాలని సూచించారు.ప్రభుత్వ పాఠశాలల్లో ఫౌండేషన్ లిటరసీ అండ్ న్యూమరసీ(ఎఫ్ ఎల్ ఎన్)బోధించడానికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏ ఐ)ని ఉపయోగించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులలో నైపుణ్యాలను అభివృద్ధి చేయడానికి ఈ తరహా ఏ ఐ ఆధారిత పద్ధతులను ప్రభావవంతంగా వినియోగించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు నిరంతరం విద్యార్థులతో సంభాషించి వారి బలహీనతలను గమనించి,అవసరమైన మార్గదర్శనం అందిస్తూ వారి విద్యాభివృద్ధికి సహాయం చేయాలన్నారు.విద్యార్థుల ఆంగ్ల భాషా నైపుణ్యాలు,సంభాషణ సామర్థ్యాలను మెరుగుపర్చడంలో ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు.పదవ తరగతి ఫలితాల్లో జోగులాంబ గద్వాల జిల్లా 91.74 ఉత్తీర్ణత శాతం సాధించి రాష్ట్రంలో 26వ స్థానాన్ని దక్కించుకుందని తెలిపారు.గత సంవత్సరం 81.38%తో 32వ,స్థానంలో ఉన్న జిల్లా,ఈ ఏడాది 10.36 శాతం అభివృద్ధితో 26వ స్థానానికి చేరడం గర్వకారణమని తెలిపారు.ఈ విజయంలో పాత్రవహించిన ఉపాధ్యాయులకు హృదయ పూర్వక అభినందనలు తెలియజేశారు.భవిష్యత్తులో మరింత మెరుగైన ఫలితాల కోసం కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు.అనంతరం కలెక్టర్ సెల్ఫీ స్టాండ్ వద్దకు వెళ్లి ఉపాధ్యాయులతో కలిసి సెల్ఫీ తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి అబ్దుల్ గని,ప్రధానోపాధ్యాయులు వెంకట్ నర్సయ్య,కో ఆర్డినేటర్ ఎస్తర్ రాణి,స్కూల్ అసిస్టెంట్లు,తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలి

– ఇన్చార్జి జిల్లా వైద్యాధికారి డాక్టర్ రవికుమార్ నాయక్






**నాగర్ కర్నూల్, మే 17 ప్రజా జ్యోతి** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో శనివారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ కార్యాలయం ప్రాంగణంలో (పాత కలెక్టరేట్) ప్రపంచ అధిక రక్తపోటు దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీని నిర్వహించారు.ఈ ర్యాలీని జిల్లా ఇంచార్జ్ వైద్య,ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కే. రవికుమార్ జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య సంస్థ నినాదం ప్రకారం రక్తపోటు స్థాయినీ తెలుసుకొని, అదుపులో ఉంచుకొని, ఆరోగ్య కరమైన జీవితకాలాన్ని పెంచుకోవాలని, రక్తపోటు ను అదుపులో, నియంత్రణలో ఉంచుకోకపోవడం వలన గుండె, మూత్రపిండాల వైఫల్యం,పక్షవాతం వస్తుందని, అధిక రక్తపోటు సైలెంట్ కిల్లర్ లాగా ఎటువంటి లక్షణాలు లేకుండానే మెదడు,కళ్ళు, గుండె,రక్తనాళాలను, మూత్రపిండాలను ఇతర అవయవాలను నిర్వీర్యం చేస్తుందన్నారు.ముప్పై సంవత్సరాల పైబడిన వారు ప్రతి ఒక్కరూ తమ రక్తపోటు స్థాయిని ప్రతి సంవత్సరం పరీక్షించుకొని ఒకవేళ అధిక రక్తపోటు ఉందని నిర్ధారణ ఐతే ప్రాథమిక దశలోనే చికిత్స ప్రారంభించడం ద్వారా ఆరోగ్యంగా ఉండవచ్చన్నారు.కాంబినేషన్ డ్రగ్స్ ప్రభుత్వ జనరల్ హాస్పిటల్,సి హెచ్ సి లలో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో,ఆరోగ్యం ఉప- కేంద్రాలలో అందుబాటులో ఉన్నాయని,ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆరోగ్య కరమైన జీవనశైలిని అలవర్చుకొని,ఆహారంలో ఉప్పును తక్కువగా తీసుకోవడం,బరువును అదుపులో ఉంచుకోవడం,పొగాకు ఉత్పత్తులు, మద్యపానం చేయకపోవడం,రోజు తప్పనిసరిగా వ్యాయామం,నడవడం,మానసికంగా ఒత్తిడిని తగ్గించుకోవడానికి ధ్యానము,యోగా లాంటివి పాటించాలి,ప్రతిరోజు ఆహారంలో ఆకుకూరలు, కాయగూరలు మరియు పండ్లు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ సి డి ప్రోగ్రాం అధికారి డాక్టర్ కృష్ణమోహన్, వైద్యాధికారి డాక్టర్ సిహెచ్.వాణి, డాక్టర్ చింతపట్ల నీరజ్ కుమార్, డాక్టర్ రామకృష్ణారెడ్డి,డి పి ఓ రేనయ్య,ఎన్ సి డి నోడల్ పర్సన్ విజయ్ కుమార్,మల్లేష్ ,డిపి ఏంవో సుకుమార్ రెడ్డి, ఏ. ఎం.ఓ.ఆర్. శ్రీనివాసులు, సిబ్బంది బాదం రాజేష్,జ్యోతి,జిల్లా ఫార్మసీ సూపర్వైజర్ సురేష్ కుమార్,డివిఎల్ఎం కుమార్, ఆరోగ్య కార్యకర్తలు రమేష్ రెడ్డి, రాజ వర్ధన్ రెడ్డి,శ్రీనివాసులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏంఎల్హెచ్‌పిలకు స్టడీ మెటీరియల్ పంపిణీ

– జిల్లా ఇంచార్జ్ వైద్యాధికారి డాక్టర్ రవికుమార్ నాయక్




**నాగర్ కర్నూల్, మే 17 ప్రజా జ్యోతి** జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో శనివారం నాగర్ కర్నూల్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి లో బ్రిడ్జి కోర్స్ ప్రత్యేక శిక్షణ పొందుతున్న 15 మంది ఎం.ఎల్.హెచ్.పి. లకు స్టడీ మెటీరియల్ (15 రకాల మాడ్యూల్స్) ను ఇంచార్జ్ జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే.రవికుమార్ నాయక్ అందజేశారు.జిల్లాలోని వివిధ పల్లె దవఖానాలలో పనిచేస్తున్న ఆయుర్వేదిక ( బి.ఏ.ఎం.ఎస్.) ఎం.ఎల్. హెచ్.పి.లకు క్షేత్రస్థాయిలో మెరుగైన ఆరోగ్య సేవలు అందించుటకు అల్లోపతి వైద్య విధానంలో చికిత్స,నిర్వహణ గురించి మూడు 3 నెలల పాటు శిక్షణ ఇస్తారు.ఈ మూడు నెలల శిక్షణాకాలంలో ప్రతిరోజు థియరీ ప్రాక్టికల్ క్లాసులు నిర్వహిస్తారు. ముఖ్యంగా మాతా శిశు సంరక్షణ,అసంక్రమిక వ్యాధుల,మానసిక సమస్యలు తదితర చికిత్స నిదానం గురించి శిక్షణ ఇస్తారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే.రవికుమార్నాయక్,స్త్రీ వైద్యనిపుణులు డాక్టర్ సుప్రియ,చిన్నపిల్లల వైద్యనిపుణులు డాక్టర్ ఎస్. రాజేష్ గౌడ్,ఎన్.సి.డి ప్రోగ్రాం అధికారి డాక్టర్ కృష్ణమోహన్,డిపిఓ రేనయ్య,వైద్యాధికారి డాక్టర్ పి.మానస,ఎం పి హెచ్ఈఓ లు కటకం విజయ్ కుమార్,బాదం రాజేష్,ఎం ఎల్ హెచ్ పి డాక్టర్ చింతపట్ల నీరజ్ కుమార్,ఆరోగ్య కార్యకర్త టి.యాదగిరి పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ పై కేసు పెట్టడం సరైన పద్ధతి కాదు



**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి మే17:** రాహుల్ గాంధీ బీహార్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బీహార్ లోని ప్రాంతంలో అంబేద్కర్ దళిత హాస్టల్ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకోవటానికి వెళ్లె ప్రయత్నం చేస్తే ఆయను అడ్డుకొని రాహుల్ గాంధీ పైన కేసు నమోదు చేయడం జరిగింది.దీనిని నిరశిస్తూ కొడంగల్ నియోజకవర్గంలోని మద్దూరు మండల కేంద్రంలో బీజేపీ నియంతపలనపై నిరసన కార్యక్రమం చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన మద్దూరు యూత్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నరేష్ యాదవ్ ముఖ్యనాయకులు కొడంగల్ నియోజకవర్గ అధ్యక్షులు రెడ్డి శ్రీను,జాతీయ కోఆర్డినేటర్ కృష్ణంరాజు, కొడంగల్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి,నారాయణపేట జిల్లా ఉపాధ్యక్షులు మోహన్ కొడంగల్ అసెంబ్లీ ఉపాధ్యక్షులు జూనియర్ కృష్ణం రాజ్ శివపటేల్ గారు మరియు యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ అడ్వాన్స్డ్
# సప్లమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు



**గద్వాల మే17(ప్రజా జ్యోతి ప్రతినిధి):**జిల్లాలో ఇంటర్మీడియట్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలను పకడ్బందిగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు అధికారులను ఆదేశించారు.శనివారం తమ ఛాంబర్ నందు ఇంటర్ పరీక్షల నిర్వహణపై ఆయా శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడాతూ ఇంటర్మీడియట్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలు ఈ నెల 22 నుండి 29 వరకు రెండు సెషన్లలో నిర్వహించనున్నట్టు తెలిపారు. ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం12:00 గంటల వరకు మొదటి సంవత్సరం పరీక్షలు,మధ్యాహ్నం 2:30 గంటల నుండి సాయంత్రం 5:30 వరకు ద్వితీయ సంవత్సరం పరీక్షలు జరుగుతాయని వివరించారు. సప్లిమెంటరీ పరీక్షలకు 3,421మంది విద్యార్థులు(ఫస్ట్ ఇయర్: 2,248,సెకండ్ ఇయర్: 1,173) హాజరవుతారని, ఇందుకు అవసరమైన 11పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్టు పేర్కొన్నారు. విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు సకాలంలో చేరుకోవాలన్నారు. మాల్ ప్రాక్టీస్ కు పాల్పడినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించాలని ఆదేశించారు.పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు రవాణా సౌలభ్యం కల్పించేందుకు ఆర్టీసీ బస్సులు నడపాలంటూ అధికారులను ఆదేశించారు.ప్రతి పరీక్షా కేంద్రంలో మెడికల్ సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు.విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు.పరీక్షల సమయంలో విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొనకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంటర్మీడియట్ అధికారి హృదయ రాజు, సంబంధిత శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలను అరికట్టి, అవసరమైన ఎరువులను అందుబాటులో ఉంచాలి: జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్




**గద్వాల మే17(ప్రజా జ్యోతి ప్రతినిధి):** జిల్లాలో నకిలీ విత్తనాలను అరికట్టే పూర్తి బాధ్యత డీలర్లపై ఉన్నదని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అన్నారు.శనివారం ఐడీఓసీ సమావేశం హాల్ నందు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ సౌజన్యంతో డీలర్లకు ఈ-పోస్ యంత్రాల పంపిణీ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శ్రీనివాస రావుతో కలిసి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నకిలీ విత్తనాలను అరికట్టి,అవసరమైన ఎరువులను అందుబాటులో ఉంచాలని అన్నారు.ఈసారి రుతుపవనాలు ముందుగానే వస్తుండటంతో, వానలు ముందుగానే కురిసే అవకాశముందని వాతావరణ శాఖ చేసిన సూచనల మేరకు రైతులు ఖరీఫ్ పంటకు సిద్ధమవుతున్నారన్నారు.జిల్లాలో రైతులు ఎన్నో ఆశలతో పత్తి సాగు చేస్తారని,నకిలీ విత్తనాల వలన వారి శ్రమ వృథా కాకుండా చూడాల్సిన బాధ్యత డీలర్లపై ఉందని పేర్కొన్నారు.నకిలీ విత్తనాలు విక్రయించకుండ నాణ్యమైన ప్రభుత్వ గుర్తింపు పొందిన కంపెనీల విత్తనాలు మాత్రమే విక్రయించాలన్నారు.ఇట్టి విషయంలో రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. విత్తనాలు, ఎరువుల కృత్రిమ కొరత సృష్టించడం,అధిక ధరలకు విక్రయించడం తగదని హితవు పలికారు.దుకాణాలను స్వయంగా సందర్శించి తనిఖీలు చేస్తామని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని,తప్పనిసరిగా పీడీ యాక్ట్ నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు.రైతుల సంక్షేమమే ప్రథమ లక్ష్యంగా అధికారులు,డీలర్లు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ,ప్రభుత్వ నిర్ణయం మేరకు రైతులు నకిలి విత్తనాలతో మోసపోకుండా వాటి సరఫరా పై పూర్తి స్థాయిలో నిఘా ఉంచి కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని అన్నారు. నకిలీ విత్తనాల పై రైతులకు అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని,అలాగే వ్యవసాయ శాఖ అధికారులతో కలసి తనిఖీలు చెయ్యడం జరుగుతుందని అన్నారు.గతంలో నకిలీ సీడ్స్ విషయంలో చాలా కేసులు నమోదు అయ్యాయని,గత రెండు సంవత్సరాలుగా ప్రభుత్వ యంత్రాంగం తీసుకున్న చర్యల వల్ల నకిలీ విత్తనాల కేసులు తగ్గాయని అన్నారు.ఇతర రాష్ట్రాల నుండి జిల్లాలోకి వరి ధాన్యం రాకుండా జిల్లా సరిహద్దులో 6 చెక్ పోస్టులను ఏర్పాటు చేసి నివారించడం జరిగిందన్నారు.ఈసారి ఋతు పవనాలు ముందస్తుగా వచ్చే అవకాశం ఉన్నందున డీలర్లు రైతులకు మంచి నాణ్యమైన విత్తనాలు అందజేయాలని,రైతులను మోసం చెయ్యాలనే ఉద్దేశ్యంతో నకిలీ విత్తనాలు అమ్మిన,సరఫరా చేసేవారిపై పీడీ యాక్ట్ కేసులు సైతం నమోదు చేయబడతాయని హెచ్చరించారు.జిల్లాలో ఎక్కడైనా వాటి సమాచారం ఉన్న పోలీస్ లేదు వ్యవసాయ శాఖ అధికారులకు తెలియజేయాలని, డీలర్స్, షాపు యజమానులు బాధ్యులు కావద్దని కోరారు. అనంతరం కలెక్టర్ విత్తనాల సరఫరాలో పారదర్శకత కోసం కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ వారి సౌజన్యంతో కొత్త ఈ-పాస్ మిషన్ యంత్రాలను 511 మందికి డీలర్లకు అందజేశారు.రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించడంలో ఈ మిషన్ ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సక్రియ నాయక్,వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు సంగీత లక్ష్మి,జిల్లా కో-ఆపరేటివ్ అధికారి శ్రీనివాస్,డిఎస్పీ మొగలయ్య,మండల వ్యవసాయ శాఖ అధికారులు,కోరమాండల్ ప్రతినిధి గోవింద్ రావు,డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

# కౌలతలతో సంబంధం లేకుండా ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

– సిపిఎం జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు




**కల్వకుర్తి మే 17 (ప్రజా జ్యోతి):** కౌలతలతో సంబంధం లేకుండా ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని సిపిఎం కార్యదర్శి పర్వతాలు అన్నారు శనివారం కల్వకుర్తి నియోజకవర్గం పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం శనివారం సిపిఎం పార్టీ కార్యాలయం కల్వకుర్తిలో జరిగినది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా వచ్చిన సిపిఎం జిల్లా కార్యదర్శి పర్వతాలు మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా ఇల్లు లేని పేదలకు ఇస్తున్న ఆర్థిక సహకారం ఐదు లక్షలు ఇచ్చి ఇష్టం వచ్చిన నిబంధనలు పెట్టడం వల్ల 60 గజాల స్థలంలో కట్టుకుంటేనే బిల్లులు ఇస్తాము అని చెప్పటం సరైన పద్ధతి కాదని అన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఇచ్చిన ఏ హామీ కూడా సక్రమంగా అమలు చేయలేదని ఇప్పటివరకు రైతుల కు రుణమాఫీ కాలేదు రైతు భరోసా పథకం ఎకరాకు 15వేలు ఇస్తామని చెప్పి ఇప్పటికీ ఒక విడత మాత్రమే అది కూడా సగం మందికి ఇచ్చారు అని అన్నారు. మహాలక్ష్మి గ్రూపులో ఉన్న పేద మహిళలకు నెలకు 2500 ఇస్తామని చెప్పి ఇవ్వలేదని అన్నారు. ఇప్పటికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ద్వారా భూమిలేని పేదలకు 12000 ఇస్తామని దాన్ని ఊసే ఎత్తడం లేదని ఇప్పటికైనా ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని అదేవిధంగా ముఖ్యమంత్రి సొంత జిల్లాకు వస్తున్న సందర్భంగా నాగర్కర్నూల్ జిల్లాకు ప్రత్యేక ప్యాకేజీ ఇచ్చి జిల్లాలో అన్ని విధాల అభివృద్ధి పరచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి. ఆంజనేయులు .ఆంజనేయులు జిల్లా కమిటీ సభ్యులు ఏపీ. మల్లయ్య ,పులిజాల పరుశురాములు, చిలుక బాల్రెడ్డి, బండపల్లి బాలస్వామి, శివరాములు పాల్గొన్నారు.

# వృత్తి నైపుణ్యం పెంపుదలకై శిక్షణ కార్యక్రమం

ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు నైపుణ్యం పొందించడానికి శిక్షణ కార్యక్రమం



**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) మే 17:** వృత్తి నైపుణ్యం పెంపుదలకై ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు నైపుణ్యం పెంపొందించడానికి శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు అన్నారు. ఈనెల 13 నుండి జిల్లాలోని అన్ని పాఠశాల ఉపాధ్యాయులకు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న శిక్షణ కార్యక్రమంలో భాగంగా శనివారం నాడు మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని జెపిఎన్ ఈఎస్ భవనంలో ఇస్తున్న శిక్షణ శిబిరాన్ని జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి సందర్శించారు అనంతరం వారు మాట్లాడుతూ. ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు రిసోర్స్ పర్సన్ లకు అలాగే జిల్లాలోని అన్ని ఉన్నంత పాఠశాల ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమాన్ని ఇస్తున్నారని ఈనెల 13 నుండి 17 వరకు మొదటి విడత 20 నుండి 24 వరకు రెండో విడత 27 నుండి 30 వరకు మూడో విడత మొత్తం మూడు విడుదల్లో శిక్షణ కార్యక్రమాలను ఇస్తున్నట్లు ఆమె తెలిపారు. జిల్లావ్యాప్తంగా ఈ నెల ఆఖరిలోపు శిక్షణ కార్యక్ర మాలను పూర్తి చేసేందుకు ప్రణా ళికను రూపొందించాలని ఆమె తెలిపారు. ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చేందుకు ఇక్కడ శిక్షణ పొందిన రిసోర్స్ పర్సన్లను ఆయా పాఠశాల పరిధిలో ఎంపిక చేసిన ప్రాంతంలో శిక్షణ ఇవ్వనున్నారు అని తెలిపారు. ఉన్నంత పాఠశాల ఉపాధ్యాయులకు ఇంగ్లీష్. సోషల్ స్టడీస్. బయో సైన్స్. ఫిజికల్ సైన్స్ తెలుగు సబ్జెక్టులపై సెయింట్. అల్పా నేమ్స్. లో శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు అన్నారు. ఉపాధ్యాయుల విద్యా బోధన పటిష్టం చేయటం ఆయా సబ్జెక్టులకు సంబంధించి వృత్తిపరమైన నైపుణ్యాలను పెంపొందించేందుకు శిక్షణ ఇవ్వడంతోపాటు ప్రాథమిక స్థాయిలో ఎఫ్ ఎల్ ఎన్ శిక్షణ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఉన్నంత పాఠశాల ఉపాధ్యాయులకు లర్నింగ్ ఇంప్రూవ్మెంట్ ప్రోగ్రాం కింద బోధన ప్రక్రియలను పెంపొందించేందుకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. టీచింగ్ లెర్నింగ్ మెథడ్ తో పాటు 3 డి పద్ధతిలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ తయారీ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగం వంటి వాటి పట్ల శిక్షణ ఇస్తున్నట్లు ఆమె తెలిపారు. అన్నిస్థాయిలలో ఇచ్చే శిక్షణ కార్యక్రమాలను ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకొని ఇంకా మెరుగైన పద్ధతిలో విద్యార్థులకు బోధించేందుకు చర్యలు తీసుకోవాలని ఆమె తెలిపారు పాఠశాల తెరిచిన తర్వాత రెండు వారాలపాటు ఒకటి నుండి 10 వ తరగతి వరకు వర్ణమాల. ఇంగ్లీష్. అక్షరాలు పదాలు గణిత భవనాలపై పునరుచ్చరణ నిర్వహించి విద్యార్థిని విద్యార్థులను సిద్ధం చేయాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్షణ జెయింట్ డైరెక్టర్ వెంకట నరసమ్మ జిల్లా విద్యాధికారి ప్రవీణ్ కుమార్. ఏ ఎం ఓ దంకుడు శ్రీనివాస్. సీఎం ఓ బాలు యాదవ్. తదితరులు పాల్గొన్నారు.

# బక్రీద్ పండుగను శాంతియుతంగా జరుపుకోవాలి



**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి మే17:**నారాయణపేట జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు రాబోయే బక్రీద్ పండుగ సందర్భంగా కురేషి లు, బజరంగ్దళ్, విశ్వహిందూ పరిషత్, గోరక్షణ కమిటీ నాయకులతో శనివారం రోజు మద్దూర్ పోలీస్ స్టేషన్లో ఎస్సై విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించి వారికి పలు సూచనలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎసై విజయ్ కుమార్ మాట్లాడుతూ... రాబోయే బక్రీద్ పండుగను శాంతియుతంగా జరుపుకోవాలని ముఖ్యంగా ఖురేషిలు గోవులను వధించరాదని, చిన్న ఎద్దు లను కొయ్యరాదని తెలిపారు. వెటర్నరీ డాక్టర్ సర్టిఫైడ్ చేసిన వాటినే వధించాలని లేనీ యెడల అక్రమంగా గోవులను వధిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగు తుందని హెచ్చరించారు. అలాగే విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ యువకులు చట్టాన్ని చేతిలోకి తీసుకోరాదని ఎవరికి ఎలాంటి సమాచారం ఉన్న అక్రమ రవాణా జరుగుతున్న సంబంధిత పోలీసులకు సమాచారం ఇవ్వాలని లేదా డయల్ 100 కాల్ చేసి పోలీసులకు తెలిపారు. బక్రీద్ పండుగ సందర్భంగా గోవుల అక్రమ రవాణా నివారణకు ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని ఎసై గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ బజరంగ్ ఖురేషి లు, మజీద్ ల ఇమామ్లు, గో రక్షణ కమిటీ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాధారణ చూసి ఓర్వలేకే రాహుల్ గాంధీపై అక్రమ కేసులు



- నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్
- అక్రమ కేసులు ఎత్తివేసి క్షమాపణలు చెప్పాలని డిమాండ్



**ఆత్మకూర్, మే 17 (ప్రజాజ్యోతి) :** దేశంలో నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడుతూ.. దేశ ప్రజలకు అండగా నిలుస్తు భరోసానిస్తున్న పార్లమెంటు ప్రతిపక్ష నేత కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ కి దేశంలో పెరుగుతున్న ప్రజాదారణ చూసి ఓర్వలేకనే బిజెపి మోడీ ప్రభుత్వం- ఎన్డీఏ పాలిత రాష్ట్రా ప్రభుత్వాలు అక్రమ కేసులు పెడుతున్నారని పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ మాదాసి శ్రీధర్ మండిపడ్డారు. ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు కేఆర్ దిలీప్ సూచనలతో శనివారం ఆత్మకూరు మండలం గూడెప్పాడ్ జంక్షన్ వద్ద జాతీయ రహదారిపై నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్ ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ, ఎన్డీఏ కూటమి ప్రభుత్వాల దిష్టిబొమ్మను దహనం చేసి పెద్ద ఎత్తున మోడీ, బిజెపి డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేసారు. పెద్ద ఎత్తున జాతీయ రహదారిపై వాహనాలు కిలోమీటర్ మేర వాహనాలు నిలిచిపో యాయి. అనంతరం పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్ మాట్లాడుతూ.. బీహార్ రాష్ట్రంలోని దర్బంగాలో అంబేద్కర్ యూనివర్సి టీలో దళిత విద్యార్థులతో ముఖాముఖి ఏర్పాటు కార్యక్రమానికి వెళ్తున్న పార్లమెంటు ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ గారిని పోలీసులు ఎక్కడికక్కడ అడ్డుకునే ప్రయత్నం చేసిన ఫలితం లేకపోవడంతో అక్రమ కేసులు పెట్టడం సిగ్గుచే టని మండిపడ్డారు. ప్రజాస్వామ్యానికి, రాజ్యాంగానికి వ్యతిరేకంగా పనిచేస్తున్న బిజెపి ప్రభుత్వానికి రానున్న రోజుల్లో గుణపాఠం తప్పదని హెచ్చరించారు. రాహుల్ గాంధీ ఒత్తిడితోనే దేశంలో కులగనన జరుగుతుందని హర్షం వ్యక్తం చేశారు.వెంటనే కేసులను ఎత్తివేసి ప్రజా నాయకుడు ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. దేశంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవుతారని ధీమా వ్యక్తం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుండాల క్రాంతి, దామెర మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నల్ల సుధాకర్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి శ్రవణ్, గీసుకొండ మండలం కొక్కొరకొండ కిరణ్, ఉపాధ్యక్షులు జంగిలి వెంకటేష్, ప్రధాన కార్యదర్శులు మంద ప్రవీణ్, రతన్, సయ్యద్ కరీం, అర్షం మురళీ, మాదాసి రాజు, విజయకుమార్, శ్రీశైలం, షేరిఫ్, నేమ్రాత్, పోలేపాక ప్రశాంత్, సతీష్, గోల్కొండ సందీప్, నల్ల శ్రీధర్, గడ్డం వెంకటేష్ క్రాంతి యువజన కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ సీడ్స్ నూతన కమిటీ అధ్యక్షుడిగా గందె వెంకటేశ్వర్లు



**పరకాల, మే 18,ప్రజాజ్యోతి :** పరకాల ఎరువులు పురుగుమందులు మరియు విత్తనముల డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నిక పరకాల పట్టణంలోని స్వర్ణ గార్డెన్‌లో శుక్రవారం రోజు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ వరంగల్ ఉమ్మడి జిల్లా ఫర్టిలైజర్స్ పేస్టిసైడ్స్ సీడ్స్ జిల్లా అధ్యక్షులు నాగూర్ల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించగా అధ్యక్షుడిగా అరుణ ఫర్టిలైజర్స్ పెస్టిసైడ్స్ సీడ్స్ యజమాని గందె వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా నవత బ్రదర్స్ శివాజీ, కోశాధికారిగా మల్లికార్జున ట్రేడర్స్ ఎర్ర లక్ష్మణ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

## ఉర్సు ఉత్సవాలకు సీఎం 'రేవంత్ రెడ్డి'కి ఆహ్వానం



**దామెర, మే 17 (ప్రజాజ్యోతి) :** దర్గా ఉర్సు ఉత్సవాలకు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి ఆహ్వానం అందించారు. హనుమకొండ జిల్లా దామెర మండలం ఒగ్లాపూర్ గ్రామ శివారులోని హజ్రత్ సైలాని బాబా దర్గాలో ఈ నెల 21, 22 తేదీలలో జరిగే ఉర్సు గంధం ఉత్సవాలకు హాజరు కావాలని పీఠాధిపతి మహమ్మద్ అబ్దుల్ హామీద్ షామియా, పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి తో కలిసి శనివారం హైదరాబాద్ లో ఆహ్వానం అందించారు. ఈ సందర్భంగా దర్గా యొక్క విశిష్టతను బాబా సిఎం రేవంత్ రెడ్డికి వివరించారు. భక్తులకు చేసే ఏర్పాట్లపై చర్చించారు. ఒంటె పై గంధం తీసుకువచ్చే జాతర యొక్క ప్రాముఖ్యతను, భక్తులకు గంధం జాతర పట్ల ఉన్న నమ్మకాన్ని సీఎం కు వివరించారు. 118 వ సైలాని బాబా ఉర్సు గంధం ఉత్సవాలకు రావాలని ఆహ్వానించారు. సీఎం రేవంత్ రెడ్డి ని ఆహ్వానించిన వారిలో అబ్దుల్ రషీద్ అహ్మద్, సయ్యద్ మాసూద్ పాష ఉన్నారు.

## ట్రాఫిక్ పోలీసులకు ఉచిత నేత్ర వైద్య శిబిరం





**వరంగల్ సిటీ, మే 17 (ప్రజాజ్యోతి) :** వరంగల్ ట్రాఫిక్ పోలీసు వారి ఆధ్వర్యంలో డా. అగర్వాల్ నేత్ర వైద్యశాల సహకారంతో వరంగల్ ట్రాఫిక్ పోలీసులకు శనివారం ఉచిత కంటి పరీక్షల శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ ట్రాఫిక్ ఏసీపీ టి సత్యనారాయణ, వైద్యులు డా. ప్రధాన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా డా. ప్రధాన్ మాట్లాడుతూ ముఖ్యంగా ట్రాఫిక్ సిబ్బంది డ్యూటీ చేస్తున్న సమయంలో గాలిలోని పొల్యూషన్ తో కళ్లకు సమస్యలు రావడం జరుగుతుంది. ఈ వైద్య శిబిరంలో ట్రాఫిక్ పోలీసులకు గల కంటి సమస్యలను పరిశీలించి తగు సూచనలు సలహాలు అందజేస్తున్నామని తెలిపారు. అంతేకాకుండా మా హాస్పిటల్ నందు ఆరోగ్య భద్రత పథకం వర్తిస్తుందని తెలుపుతూ, మా హాస్పిటల్ ద్వార మీకు మీ కుటుంబ సభ్యులకు ఉచిత హెల్త్ చెకప్ కార్డు ఇవ్వడం జరుగుతుంది. ఈ కార్డు ద్వార మీ కుటుంబ సభ్యులకు ఉచితంగా కంటి పరీక్షలు మా హాస్పిటల్ నందు చేయబడునని తెలిపారు. ట్రాఫిక్ ఏసీపీ సత్యనారయణ మాట్లాడుతూ ఈ మెడికల్ క్యాంప్‌ను మన ట్రాఫిక్ సిబ్బంది అందరూ సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ కె.రామకృష్ణ, వైద్యులు డా.హరికృష్ణ, డా.యోగిని, కార్పొరేట్ మేనేజర్ పిల్లి రవి కుమార్, ఎన్.లక్ష్మీనారాయణ, ఎస్ఐలు విజయ్ కుమార్, యాదగిరి మరియు ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎస్ఆర్ఆర్, బిఆర్ఎస్ నాయకులు





**రాయపర్తి, మే 17, ప్రజా జ్యోతి :** రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు శనివారము వరంగల్ జిల్లా రాయపర్తి' మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు మచ్చ శివరాజ్ సోదరి మచ్చ శ్రీదేవి ఇటీవల అనారోగ్యంతో మరణించగా శనివారంవారి కుటుంబలను పరామర్శించి, మనోధైర్యాన్ని కల్పించి మండల బిఆర్ఎస్ నాయకులు, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీ ల బియ్యం, ఆయిల్ క్యాన్‌లను పంపిణి చేసినారు. అలాగే రాయపర్తి మండల కేంద్రానికి చెందిన మహమ్మద్ఇమాంబి అనారోగ్య కారణంతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించి నిత్యవసరాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి. ఈ సహాయం ను వారి కుటుంబ సభ్యులకు పంపిణి చేసిన ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగా రెడ్డి, మండల పార్టీ నాయకులు బందెల బాలరాజ్, కొండూరు గ్రామం మాజీ సర్పంచ్ కర్ర రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ గారే నర్సయ్య, మాజీ ఎంపీటీసీ ఐత రామ్ చందర్ గ్రామ పార్టీ అధ్యక్షుడు ముద్రబోయిన సుధాకర్,గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి చందు రామ్, పార్టీ ముఖ్య నాయకులు గుడ్ల గురునాథం, బల్లెం యాదగిరి, ఉబ్బని సింహాద్రి, మచ్చ శ్రవణ్ కుమార్, ఐత జంపి, మైస వెంకటేశం, ఉబ్బని మధు, ఉబ్బని కిషోర్ పాల్గొన్నారు.

## కామారంలో వైభవంగా శ్రీ హనుమాన్ శోభాయాత్ర



**ఆత్మకూరు, మే 17 (ప్రజాజ్యోతి) :** ఆత్మకూరు మండలం కామారం గ్రామంలో శ్రీ హనుమాన్ శోభాయాత్ర వైభవంగా నిర్వహించారు. శ్రీ సీతా రామ భక్తాంజనేయ స్వామి దేవస్థానం నందు శనివారం హనుమాన్ మాలాధారణ కమిటీ భక్తులు హనుమాన్ మాల గురు స్వామి కందుకూరి నరేష్ స్వామి ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా శ్రీ హనుమాన్ శోభాయాత్ర నిర్వహించారు. గ్రామ ప్రజలు, మహిళలు, కొబ్బరికాయలతో మంగళ హారతులతో స్వాగతం పలుకుతూ స్వామి వారి శోభాయాత్ర విజయవంతం చేశారు. శోభాయాత్రకు గ్రామస్తులు తరలివచ్చి ఎంతో ఆసక్తితో తిలకించారు. ప్రజలు ఆరోగ్యాలతో, పాడిపంటలతో, వృత్తి వ్యాపారాలతో, గ్రామ ప్రజలు సుభిక్షంగా ఉండాలని, ప్రతి సంవత్సరం ఆనవాయితీగా మాల ధారణ ఇరుముడికి ముందు సమయంలో జరపడం అత్యంత విశేషం. ఈ కార్యక్రమంలో హనుమాన్ మాల స్వాములు, లక్కర్సు డబ్బా రాజు, లక్కర్సు నరేష్, చెక్క రంజిత్, అట్ల రాజు, గోల్కొండ రాజ్ కుమార్, నాగరాజు, లక్కర్సు దేవేందర్, కుమారస్వామి, మాలధరణ స్వాములు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## సిపిఐ పార్టీ మండల కార్యదర్శిగా కావటి యాదగిరి ఏకగ్రీవ ఎన్నిక



**రఘునాథపల్లి, మే 17 (ప్రజాజ్యోతి) :** రఘునాథపల్లి మండలంలోని కంచనపల్లిలో కురుమ సంఘం భవనంలో సిపిఐ పార్టీ మండల నూతన కమిటిని సిపిఐ జిల్లా కార్యదర్శి,మాజీ ఎమ్మెల్యే సిహెచ్ రాజారెడ్డి ఆధ్వర్యంలో మండల కమిటీని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఎన్నికలో భాగంగా సిపిఐ మండల కార్యదర్శిగా కావటి యాదగిరి, సహాయ కార్యదర్శిగా కందుకూరి మల్లేశంను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.మండల కమిటీ సభ్యులుగా పసుల దానియెల్, మడిగంటి సోమయ్య,దేవర అబ్బయ్య,జెనిగల అంజయ్య, గుండ్ల మురళి,ముప్పిడి ఎల్లయ్య, ఉడుముల జయమ్మ,తుడి శ్రీనివాస్,సాదం అశోక్,కాగితాల రాములు,పండుగ మల్లేశం, బిర్రు నాగేశ్వరరావు,కోమటిరెడ్డి నర్సిరెడ్డిని ఎన్నుకోవడం జరిగింది.

# బినామీ పేరుతో సీఎంఆర్ఎఫ్ చెక్ కాంగ్రెస్ యూత్ లీడర్ డ్రా

ఆరోపించిన బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కొమ్మనబోయిన వేణు



**కొత్తగూడ మే 17 ప్రజా జ్యోతి :** పేద ప్రజల వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన చెక్కు గోల్ మాల్‌పై కొత్తగూడ మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద బిఆర్ఎస్ పార్టీ విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు కొమ్మనబోయిన వేణు మాట్లాడుతు కాంగ్రెస్ పార్టీ నాయకులు అమాయక ప్రజలను చూసి ప్రభుత్వం నుండి వచ్చినటువంటి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పక్కదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. గత ప్రభుత్వ హయాంలో అర్హులైన వారికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు ప్రతి పేదవానికి అందజేశామని అన్నారు కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పుడున్న పాలక ప్రభుత్వంలో కొంతమంది నాయకులు కమిషన్ల కోసం కక్కుతి పడుతున్నారు. పేద గిరిజనుల దగ్గర దోపిడీ చేస్తున్నారని ఆయన ఆరోపిం చారు. గత ప్రభుత్వ హయాంలో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులపైన మాజీ సీఎం కేసీఆర్ ఫోటో ఉండడంతో మళ్లీ ఆ చెక్కులను రీసైక్లింగ్ చేసి లబ్ధిదారు లకు అందజేయకుండా అక్రమాలకు పాల్పడుతున్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలనలో ప్రతి ఒక్కరిని కోటీశ్వరులని చేయాలని ఉద్దేశంతో ప్రభుత్వం పని చేస్తుందని చెప్పిన మంత్రి సీతక్క తన నియోజకవర్గం లోనే ఇలాంటి అక్రమాలు చేయడం ఎంతవరకు సమంజసం బిఆర్ఎస్ పార్టీ ఎప్పుడు ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేస్తామని అన్నారు. కొత్తగూడ మండలం ఏదులపల్లి గ్రామానికి చెందిన బొమ్మినేని సోమయ్యకు సీఎంఆర్ఎఫ్‌లో 45000 మంజూరు కాగా ఆ విషయం అతనికి తెలియదు. అది గమనించిన స్థానిక కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు కోనాపురం గ్రామానికి చెందిన అమాయకుడైన బత్తుల సోమయ్య అకౌంట్లో వేసి అతనికి 5000 ఇచ్చి 40 వేల రూపాయలు తనకు తెలియకుండా కొట్టేసాడని ఆరోపించాడు. ఇప్పటికైనా బాధితునికి న్యాయం జరగాకపోతే టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బాధితులతోని మంత్రి క్యాంప్ ఆఫీస్ ముట్టడిస్తామని అన్నారు. అదే విధంగా మండలంలో రోడ్డు వర్కులు బ్రిడ్జి నిర్మాణాలు చేస్తున్న కాంగ్రెస్ నాయకులు నాసిరకంగా పనులు చేసి బిల్లు డ్రా చేస్తున్నారు. వీరికి అధికారులు సహకరిస్తున్నారు. ఇటు విషయం పైన విజిలెన్స్ ఎంక్వయిరీ చేయాలని జిల్లా కలెక్టర్ కలిసి ఫిర్యాదు చేస్తామన్నారు నాసిరకం పనులు చేసిన వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఈసం సాయికిరణ్. అధికార ప్రతినిధి నెహ్రూ నాయక్ బానోత్. మాజీ ఎంపీటీసీ ననుబోతుల లింగన్న. మాజీ వైస్ ఎంపీపీ పూల యాదగిరి. మాజీ సర్పంచ్ రమేష్ నాయక్. భూపతి తిరుపతి.అజ్మీర రవి నాయక్. సింగల్ విండో డైరెక్టర్ గజ్జి కొమరెల్లి.మండల ముఖ్య నాయకులు, గజ్జి రామన్న.దానం నారాయణ. దానం వెంకన్న. గజ్జి యాదగిరి. గుగులోత్ శ్రీను. సురేష్ కార్యకర్తలు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## స్విమ్మింగ్ పూల్ పనులను పరిశీలించిన మేయర్



**వరంగల్ సిటీ, మే17 (ప్రజాజ్యోతి):** బల్దియా ప్రధాన కార్యాలయంలో కొనసాగుతున్న కౌన్సిల్ హాల్ పునరుద్ధరణ పనులతో పాటు స్విమ్మింగ్ పూల్ నిర్మాణ పనులను శనివారం క్షేత్రస్థాయిలో కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే తో కలిసి నగర మేయర్ గుండు సుధారాణి పరిశీలించారు. జరుగుతున్న నిర్మాణ పనుల పురోగతిని ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకొని వేగవంతం గా పూర్తి చేయుటకు తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా, ఈఈలు రవికుమార్, మాధవి లత, డిఈ కార్తీక్ రెడ్డి, ఏఈ లు రాగి శ్రీకాంత్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేట నూతన తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన రవిచంద్రరెడ్డి



**నర్సంపేట, మే 17 ప్రజాజ్యోతి :** నర్సంపేట మండల నూతన తహసీల్దార్‌గా రవిచంద్రారెడ్డి శనివారం బాధ్యతలను చేపట్టారు. గతంలో దుగ్గొండి పనిచేసి నర్సంపేటకు బదిలీ పై వచ్చారు.ఇక్కడ పనిచేసిన తహసీల్దార్ రాజేష్ బదిలీపై హనుమకొండకు బదిలీపై వెళ్లారు.ఈ సందర్భంగా నూతన తహసీల్దార్ మాట్లాడుతూ మండలంలోని రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు, కులం ఆదాయ ధ్రువ పత్రాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరువ చేసి మండలాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తానన్నారు. అనంతరం వీఆర్ఓలు, వీఆర్ఏ రెవెన్యూ సిబ్బంది తో సమావేశమయ్యారు. సిబ్బంది అందరూ తమ విధుల పట్ల బాధ్యతగా వ్యవహరిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలను పరిష్కరించాలన్నారు.

# మనోవేదనతో వృద్ధురాలి మృతి



**చిట్యాల(ప్రజాజ్యోతి) మే 17 :** కొడుకుల వేధింపులు తట్టుకోలేక వృద్ధురాలు గుండెపోటుతో మృతి. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని ఓడితల గ్రామానికి చెందిన కుసుమ భారతమ్మ( 63) గత పది రోజుల క్రితం తన కొడుకులు కొట్టారని తనకు ఉన్న నాలుగు గంటల భూమి రాసి ఇవ్వాలని వేధిస్తుండడంతో కనీస జీవనోపాధి లేక నిస్సహాయ స్థితిలో ఉన్న భారతమ్మ న్యాయం చేయాలని కోరుతూ చిట్యాల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది.

తనకు న్యాయం జరగలేదని తీవ్ర మనస్థాపానికి గురై శనివారం గుండెపోటుతో మృతి చెందినట్లు కూతుళ్లు గ్రామస్తులు తెలిపారు.

## తాటి చెట్టు పై నుండి జారిపడి గీతా కార్మికుడికి తీవ్ర గాయాలు

- ఆసుపత్రికి తరలింపు పరిస్థితి విషమం



**రాయపర్తి, మే 17, ప్రజా జ్యోతి :** మండలంలోని. మోరిపిరాల గ్రామంలో శుక్రవారం ప్రమాదవశాత్తు తాటి చెట్టు పై నుండి జారి పడిన నాగపురి శ్రీను అనే గీత కార్మికుడికి తీవ్ర గాయాలు కాగా పరిస్థితి విష మించడంతో హుటాహుటిగా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్న సంఘటన చోటు చేసుకుంది. స్థానికులు కుటుంబ సభ్యుల కథనం ప్రకారం వరంగల్ జిల్లా రాయపర్తి మండలం మోరిపిరాల రెవెన్యూ గ్రామము ఆర్ అండ్ ఆర్ కాలనీకి చెందిన నాగపురి శ్రీను తండ్రి రాములు రోజువారి తన వృత్తిలో భాగంగా శుక్రవారం సాయంత్రం 05:30 గంటల ప్రాంతంలో తాటిచెట్టు పైకి ఎక్కి కళ్ళు తీస్తుండగా అకస్మాత్తుగా మోకు జారడంతో తాటి చెట్టు పై నుండి జారుతూ కింద పడిపోయాడు. దీంతో తీవ్ర గాయాలు అయినటువంటి శ్రీనును తొర్రూర్ ప్రైవేట్ హాస్పిటల్‌కు తరలించగా పరిస్థితి విషమంగా ఉందని డాక్టర్లు చెప్పడంతో హనుమకొండ ప్రైవేట్ హాస్పిటల్‌కు తరలించారు. అన్నారు. ఈ సందర్భంగా శ్రీను కుటుంబ సభ్యులను పరామర్శించిన గౌడ సంఘం నాయకులు.ప్రభుత్వం తరఫున అన్ని విధాలుగా శ్రీను ను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పరామర్శించిన వారిలో గౌడ సంఘం అధ్యక్షులు అంజయ్య గౌడ్, ఎల్లగౌడ్. నాగపురి. సోమయ్య . యాకయ్య గౌడ్. నాగపురి అశోక్ గౌడ్. తాళ్లపల్లి మల్లేష్ గౌడ్. నాగపురి శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ భక్తులకు తడిబిక్ష ఏర్పాటు చేసిన తహశీల్దార్ గిరిబాబు

కార్యక్రమంలో పాల్గొన్న ఎస్సై సతీష్

**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం ఎల్లారెడ్డిపల్లె గ్రామంలోని అభయాంజనేయస్వామి దేవాలయంలో శనివారం హనుమాన్ భక్తులకు వెంకటాపూర్ తహశీల్దార్ గిరిబాబు తడిబిక్ష (అన్న దానం)ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో వెంకటాపూర్ ఎస్సై జక్కుల సతీష్,ట్రైనీ ఎస్సై జగదీష్ రెడ్డిలు పాల్గొని తహశీల్దార్ గిరి బాబుతో కలిసి హనుమాన్ భక్తులకు అన్నదానం నిర్వహించారు.అంతకు ముందు తహశీల్దార్ గిరి బాబుతో పాటు ఎస్సైలు సతీష్,జగదీష్ రెడ్డిలు గురు స్వాములు పులి కోటయ్య, బేతి సతీష్ ఆధ్వర్యంలో అభయాంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా హనుమాన్ భక్తులు స్వామి వారి ఆశీర్వచనాలను,తీర్థ ప్రసాదాలను తహశీల్దార్ గిరిబాబుతో పాటు ఎస్సైలు సతీష్,జగదీష్ రెడ్డిలకు అందజేశారు.కాగా,తడిబిక్ష సందర్భంగా హనుమాన్ భక్తులు ఆలయం వద్ద చేపట్టిన శ్రీరామనామ స్మరణ గ్రామంలో మారు మ్రోగింది. తడిబిక్ష అనంతరం అధికారులు హనుమాన్ భక్తులకు పొడి బిక్ష సైతం ఏర్పాటు చేశారు. హనుమాన్ భక్తులకు పూలు పండ్లతో పాటు సంభావన అందజేశారు.అనంతరం తహసిల్దార్ గిరిబాబు, ఎస్సైలు సతీష్, జగదీష్ రెడ్డి మాట్లాడారు. హనుమాన్ దీక్ష తీసుకోవడం వల్ల భక్తిభావం పెరుగుతుందని అన్నారు. హనుమాన్ భక్తులకు తడి బిక్ష ఏర్పాటు చేసే అవకాశం దక్కడం అదృష్టంగా భవిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి పల్లె హనుమాన్ భక్తులు, గ్రామస్తులు,పోలీస్,రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## పారుశుద్ధ కార్మికులకు సన్మానం



**టేకుమట్ల మే 17 ప్రజాజ్యోతి :** మండలంలోని వెంకట్రావుపల్లి గ్రామంలో ఇటీవల మదనంపోచమ్మ విగ్రహ ప్రతిష్టపనా కార్యక్రమంలో పారిశుద్ధ కార్మికులు వివిధ కులవృత్తుల వారికి బట్టలు పెట్టి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించిన ఆలయ నిర్మాణం, విగ్రహ దాత అంకల్లా వనిత స్వామి. అనంతరం పారిశుద్ధ కార్మికుల సేవలను గుర్తు చేసుకొని వారిని కొనియాడారు. ఆ పోచమ్మ తల్లి వారిని ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో చల్లంగా చూడాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కారోబార్ రవి.సఫాయి అసాల సంపత్.పంప్ ఆపరేటర్ కుమార్,మొగిలి, సదయ్య,రాజలాలు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం



## మోటార్స్,ఇండ్లు చోరికి గురి కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి

### ఎస్ఐ చలికంటి నరేష్



గరిడేపల్లి,మే 17(ప్రజా జ్యోతి): వ్యవసాయ మోటార్స్,ఇండ్లు చోరికి గురి కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్ఐ చలికంటి నరేష్ తెలిపారు. శనివారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి పోలీస్ స్టేషన్ లో రైతులకు,ప్రజలకు ఎస్ఐ ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో మోటార్లు ఇతర విలువైన సామాగ్రి దొంగతనానికి గురవుతుందనందున, వ్యవసాయ బావుల వద్ద మోటార్స్ వదలకుండా ఇంటికి తీసుకువెళ్ళి భద్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రజలు ప్రయాణాలకు వెళ్లితే ముందుగా స్థానిక పోలీస్ స్టేషన్లో సమాచారం ఇవ్వాలని,ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలన్నారు. గ్రామంలో అనుమానాస్పదంగా ఎవరైనా వ్యక్తులు కనిపిస్తే వెంటనే డయల్ 100 లేదా పోలీస్ స్టేషన్లో సమాచారం ఇవ్వాలన్నారు. ముందుగా తగు చర్యలు తీసుకోవటం వల్ల గ్రామంలో శాంతి భద్రతలు కాపాడుకోవచ్చని,పోలీసులు ప్రజలు సహకారంతో సమర్థవంతంగా పనిచేయగలుగుతారని అన్నారు.

## తల్లిదండ్రులు - ఉపాధ్యాయుల సమావేశం

గరిడేపల్లి,మే 17(ప్రజా జ్యోతి): తల్లిదండ్రులు – ఉపాధ్యాయుల సమావేశాన్ని గరిడేపల్లి ఎమ్మార్ లో మండల విద్యాధికారి పానుగోతు చత్రు నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల పురోగతి,పనితీరు,



ప్రవర్తన,మరియు వారి అవసరాలను చర్చించి తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు ఒకచోట సమావేశమై ఉపాధ్యాయులు విద్యార్థుల విద్యా పనితీరు గురించి వివరాలు అందించారని తల్లిదండ్రులు వారి అభిప్రాయాలను మరియు ఆందోళనలు పంచుకున్నారని తెలిపారు. ప్రభుత్వ బడుల్లో విద్యార్థుల సంఖ్య పెంచుటకు పాఠశాల చైర్ పర్సన్స్,స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యులు,ఉపాధ్యాయులు అందరూ ఒక ప్రణాళిక బద్ధంగా పనిచేసే విద్యార్థుల సంఖ్య పెంచాలని సూచించడమైనది. కేజీబీవీ ఎస్ఓ శైలజ మాట్లాడుతూ ప్రభుత్వ బడులో ఒత్తిడి లేని గుణాత్మకమైన విద్య బోధిస్తూ, అన్ని రకాల వసతులతో ఇంగ్లీష్ మీడియంలో విద్యాబోధన జరుగుతుందని, తల్లిదండ్రులు ప్రభుత్వ బడుల్లో పిల్లలను పంపాలని కోరారు. ఈ సమావేశంలో వివిధ పాఠశాలల చైర్ పర్సన్ లు,ప్రధానోపాధ్యాయులు రవి నాయక్,ఉపాధ్యాయులు బుచ్చిరెడ్డి,సాయిలు,సౌజన్య, సీఆర్పీలు అశోక్,రామకృష్ణ, మహిళా సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం

నాంపల్లి, మే,17(ప్రజాజ్యోతి): ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరమని సుంకిశాల తాజా మాజీ సర్పంచ్ బుషిపాక రామన్న అన్నారు. నాంపల్లి మండలం మెల్లవాయి గ్రామ పంచాయతీకి చెందిన అబ్బనబోయిన యాదయ్య తండ్రి



ముత్తయ్య కి తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి సహకారంతో సీఎం సహాయ నిధి కింద మంజూరైన రూ. 60 వేల చెక్కును బాషిపాక రామన్న చేతుల మీదుగా లబ్ధిదారునికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యవసర సమయంలో సీఎం సహాయ నిధి కుటుంబానికి ఆర్థిక అండగా నిలుస్తుందని తెలిపారు. ఇలాంటి అవకాశాన్ని ప్రజలు ఉపయోగించుకోవాలని అన్నారు.

## వాహనాల ద్వారా శబ్ద కాలుష్యం కలిగిస్తే కఠిన చర్యలు

### డీఎస్పీ శ్రీధర్ రెడ్డి

కోదాడ టౌన్, మే 17(ప్రజా జ్యోతి): వాహనాల ద్వారా శబ్ద కాలుష్యం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కోదాడ డిఎస్పి శ్రీధర్ రెడ్డి అన్నారు. శనివారం యువకుల బుల్లెట్ వాహనాల



ద్వారా 16 సైలెన్సర్ల ను కోదాడ లో పెద్ద కాలుష్యం చేస్తున్న బుల్లెట్ ద్విచక్ర వాహనాలను పట్టుకున్నారు. అనంతరం ఆ వాహనాల సైలెన్సర్లను పట్టణం లోని పోలీస్ స్టేషన్ ఎదురుగా తొలగించి రోడ్డు రోలర్ తో ధ్వంసం చేసి మాట్లాడారు. నిభందనలు అతిక్రమించి వాహనాలు నడిపితే చర్యలు తప్పవని హెచ్చరించారు. యువకుల్లో పరివర్తన తెచ్చేందుకు ఈ చర్యలు చేపట్టినట్లు డీఎస్పీ తెలిపారు. కాగా సైలెన్సర్లను ధ్వంసం చేస్తున్న సంఘటనను స్థానికులు ఉత్కంఠతో చూశారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ శివశంకర్ నాయక్, పట్టణ ఎస్ఐ రంజిత్ రెడ్డి, ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్ సిబ్బంది తదితరులు ఉన్నారు.



## వృత్తి నైపుణ్యం పెంపుదలకై ఇస్తున్న శిక్షణ కార్యక్రమాలను ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్గొండ మే 17(ప్రజాజ్యోతి ప్రతినిధి): వృత్తి నైపుణ్యం పెంపుదలకై ఇస్తున్న శిక్షణ



కార్యక్రమాలను ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. ఈనెల 13 నుండి జిల్లాలోని అన్ని పాఠశాలల ఉపాధ్యాయులకు ఉద్దేశించి రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న శిక్షణ కార్యక్రమాలలో భాగంగా శనివారం ఆమె నల్గొండ జిల్లా కేంద్రంలోని సెయింట్ ఆల్ఫోన్సెస్ పాఠశాలలో ఇస్తున్న శిక్షణ శిబిరాన్ని సందర్శించారు. ఈ పాఠశాలలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు ఉద్దేశించి రిసోర్స్ పర్సన్ లకు, అలాగే జిల్లాలోని అన్ని ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమాన్ని ఇస్తున్నారు. ఈనెల 13 నుండి 17 వరకు మొదటి విడత, 20 నుండి 24 వరకు రెండవ



విడత 27 నుండి 30 వరకు మూడవ విడత, మొత్తం మూడు విడతలలో శిక్షణ కార్యక్రమాలను ఇవ్వనుండగా, జిల్లా వ్యాప్తంగా ఈ నెలాఖరులోపు శిక్షణ కార్యక్రమాలు పూర్తి చేసేందుకు ప్రణాళిక రూపొందించడం జరిగింది. ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చేందుకు ఇక్కడ శిక్షణ పొందిన రిసోర్స్ పర్సన్లు ఆయా పాఠశాలల పరిధిలో ఎంపిక చేసిన ప్రాంతంలో శిక్షణ ఇవ్వనున్నారు. ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు ఇంగ్లీషు, సోషల్ స్టడీస్ ,బయోసైన్స్, ఫిజికల్ సైన్స్, తెలుగు సబ్జెక్టులపై సెయింట్ ఆల్ఫాన్సెస్ లో శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఉపాధ్యాయుల విద్యా బోధన పటిష్టం చేయటం, ముఖ్యంగా ఆయా సబ్జెక్టులకు సంబంధించి వృత్తిపరమైన నైపుణ్యాలను పెంపొందించేందుకు శిక్షణ ఇవ్వడంతో పాటు, ప్రాథమిక స్థాయిలో ఎఫ్ ఎల్ ఎన్ శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. అలాగే ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు లర్నింగ్ ఇంప్రూవ్మెంట్ ప్రోగ్రామ్ కింద బోధనా ప్రక్రియలను పెంపొందించేందుకు శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. టీచింగ్ లెర్నింగ్ మెథడ్ తోపాటు, 3 డి పద్ధతిలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ తయారీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగం వంటి వాటి పట్ల వీరికి శిక్షణ ఇస్తున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని స్థాయిలలో ఇచ్చే శిక్షణ కార్యక్రమాలను ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకొని ఇంకా మెరుగైన పద్ధతిలో విద్యార్థులకు బోధించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి, కోర్స్ డైరెక్టర్లు నల్గొండ ఎంఈఓ అరుంధతి, నకిరేకల్ ఎంఈఓ నాగయ్య, చిట్యాల ఎంఈఓ సైదయ్య, తదితరులు ఉన్నారు.

## ఈనెల 22 నుండి 29 వరకు ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షలు

### ఉదయం 9 నుండి 12 వరకు, మధ్యాహ్నం 2:30 నుండి 5:30 వరకు పరీక్షల నిర్వహణ

### జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి దస్రు నాయక్ వెల్లడి

నల్గొండ మే 17(ప్రజాజ్యోతి ప్రతినిధి): ఈనెల 22 నుండి 29 వరకు రెండు పూటలు ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షలను నిర్వహించనున్నట్లు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి దస్రు నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 నుండి 12 వరకు మొదటి సంవత్సరం పరీక్షలు, మధ్యాహ్నం 2:30 నుండి 5:30 వరకు రెండవ సంవత్సరం పరీక్షలు ఉంటాయని ఆయన పేర్కొన్నారు. పరీక్షల టైం టేబుల్ వివరాలను ఆయన తెలియచేస్తూ 22వ తేదీ ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 వరకు సెకండ్ లాంగ్వేజ్ పేపర్ వన్ ఉంటుందని, మధ్యాహ్నం లాంగ్వేజ్ పేపర్ టు, 23న ఇంగ్లీష్ పేపర్ వన్, మధ్యాహ్నం ఇంగ్లీష్ పేపర్ టు, 24న ఉదయం మొదటి పేపర్ మ్యాథమెటిక్స్, బాటని, పొలిటికల్ సైన్స్, మధ్యాహ్నం మ్యాథమెటిక్స్ బాటని,పొలిటికల్ సైన్స్ పేపర్ టు ఉంటాయని, 25న మ్యాథమెటిక్స్ పేపర్ వన్ బి, జువాలజీ పేపర్ వన్, హిస్టరీ పేపర్ వన్ ,మధ్యాహ్నం మ్యాథమెటిక్స్ పేపర్ 2 బి, జువాలజీ పేపర్ 2, హిస్టరీ పేపర్ టు, 26న ఉదయం ఫిజిక్స్ పేపర్ వన్, ఎకనామిక్స్ పేపర్ వన్, మధ్యాహ్నం ఫిజిక్స్ పేపర్ టు, ఎకనామిక్స్ పేపర్ టు ఉంటాయని ,27న కెమిస్ట్రీ పేపర్ 1 ,కామర్స్ పేపర్ వన్, మధ్యాహ్నం కెమిస్ట్రీ పేపర్ 2 ,కామర్స్ పేపర్ టు, 28న పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ పేపర్ వన్, బ్రిడ్జి కోర్స్ మాథ్స్ పేపర్ వన్ ఉంటాయని, మధ్యాహ్నం పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ పేపర్ టు, బ్రిడ్జి కోర్సు మాథ్స్ పేపర్ టు ఉంటాయని, 29 మోడ్రన్ లాంగ్వేజ్ పేపర్ వన్ ,జాగ్రఫీ పేపర్ వన్ ,మధ్యాహ్నం మోడ్రన్ లాంగ్వేజ్ పేపర్ టు, జాగ్రఫీ పేపర్ 2 లు ఉంటాయని తెలిపారు.

ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణకు గాను మొత్తం 36 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఆయన వెల్లడించారు. విద్యార్థులు సకాలం లో పరీక్ష కేంద్రాలకు చేరుకొని పరీక్షలకు హాజరుకావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ప్రాక్టికల్ పరీక్షలు జూన్ 3 నుండి 6 వరకు ఉదయం 9 నుండి 12 గంటల వరకు, అలాగే మధ్యాహ్నం 2 నుండి 5 గంటల వరకు నాలుగు రోజులపాటు నిర్వహించనున్నట్లు డిఐఈఓ పేర్కొన్నారు. మొదటి సంవత్సరం ఇంగ్లీష్ ప్రాక్టికల్ ఎగ్జామినేషన్ జూన్ 9న, అలాగే 10వ తేదీ రెండు రోజులు ఉంటుందని చెప్పారు. ఎన్విరాన్మెంటల్ ఎగ్జామినేషన్ జూన్ 11న ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఉంటుందని ,ఎథిక్స్ హ్యూమన్ వాల్యూస్ ఎగ్జామినేషన్ జూన్ 12న ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒకటి వరకు ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం విద్యార్థులకు మాత్రం నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.

## నూజివీడు కంపని వారి నాణ్యమైన విత్తనాలతో అధిక దిగుబడులు

### రైతులు నకిలీ విత్తనాలతో మోసపోవద్దు: జోనల్ మేనేజర్ అశ్విని కుమార్

### నవనీత్, ఆధ్య అన్ని రకాల నేల్లలకు అనుకూలం: రీజినల్ మేనేజర్ రాములు

దేవరకొండ, మే 17(ప్రజా జ్యోతి ) నల్లగొండ జిల్లా దేవరకొండ వ్యవసాయ మార్కెట్లో నూజివీడు సీడ్స్ వారు డీలర్స్ మీటింగ్ నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి





ముఖ్యఅతిథిగా విచ్చేసిన నూజివీడు సీడ్స్ జోనల్ మేనేజర్ అశ్విని కుమార్ మాట్లాడుతూ గత 50 సంవత్సరాలుగా రైతులకు నాణ్యమైన అధిక దిగుబడులు ఇచ్చే విత్తనాలను అందించుటల్లో ముందు వరుసలో ఉన్నారు, పత్తి పండించాలి అంటే ఖర్చులు పెరుగుతాయి కాని దిగులు పెరగటం లేదు అని నమ్ముతున్న రోజులలో నూజివీడు సీడ్స్ వారు అధిక సాంద్రత పద్ధతి ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చు అన్నారు నూజివీడు సీడ్స్ కంపని వారి నూతన వంగడాలు అయినా విజేత, సిరి, అర్పిత మరియు పుష్ప పత్తి విత్తనాలు అనుకూలము అని అన్నారు, అలాగే రీజనల్ మేనేజర్ రాములు మాట్లాడుతూ నవనీత్ మరియు ఆధ్య అన్ని రకాల నేల్లలకు అనుకూలం అన్నారు, అధిక దిగుబడిలు ఇచ్చే వరి, మొక్కజొన్న విత్తనాల గురించి వాటి యొక్క నాణ్యతల గురించి కూడా వివరించడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి దేవరకొండ, మాల్, కొండమల్లేపల్లి, గుర్రంపోడు, రంగారెడ్డిగూడెం మరియు హాలియా మార్కెట్స్ నుండి అధిక సంఖ్యలో రిటైల్ డీలర్లు మరియు డిస్ట్రిబ్యూటర్లు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది... ఈ కార్యక్రమం లో టీ ఎల్ సైదులు గారు, సేల్స్ ఆఫీసర్ రాము తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కనకదుర్గ ఉత్సవానికి మున్నూరు కాపు సంఘం విరాళం అందజేత

ఆలేరు, మే 17( ప్రజాజ్యోతి): ఆలేరు పట్టణంలో జూన్ 4, 5, 6 తేదీల్లో జరగనున్న శ్రీ కనకదుర్గ అమ్మవారి వార్షికోత్సవానికి పట్టణానికి చెందిన మున్నూరు కాపు సంఘం నాయకులు



తమ వంతుగా విరాళం అందజేశారు. వార్షికోత్సవం సందర్భంగా ఉత్సవ ఖర్చుల కోసం ఆలయ కమిటీ మరియు వివిధ కుల సంఘాలు ఆర్థిక సహాయం కోరాయి. ఈ ఆహ్వానానికి స్పందించిన ఆలేరు మున్నూరు కాపు సంఘం తరఫున శుక్రవారం రోజు ఆలయ ప్రాంగణంలో, రూ. 21,116 రూపాయలను ఆలయ కమిటీ చైర్మన్ కొలుపుల హరినాథ్‌కు, కమిటీ సభ్యుల సమక్షంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘ సభ్యులు పోరెడ్డి శ్రీనివాస్, ఎలుగల అంజయ్య, పగడాల రాంబాబు, పత్తి రాములు, చిరిగె శ్రీనివాస్, యేలుగల కుమారస్వామి, పంతం కృష్ణ, ఎలుగల పాపయ్య, తోట నారాయణ, వెలుగల మహేందర్, ఎలగల వెంకటేష్, మన్నే సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు నాణ్యమైన విత్తనాన్ని సకాలంలో అందించడంలో డీలర్ల పాత్ర ముఖ్యమైనది

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్గొండ మే 17(ప్రజాజ్యోతి ప్రతినిధి): రైతులకు నాణ్యమైన విత్తనాన్ని సకాలంలో అందించడంలో డీలర్ల పాత్ర ముఖ్యమైనదని జిల్లా





కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. శనివారం నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలోని పానగల్లు రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో విత్తన డీలర్లకు ఉద్దేశించి ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడుతూ విత్తనం విషయంలో డీలర్లు రైతులను ప్రలోభాలకు గురి చేయవద్దని పారదర్శకత పాటించాలని, ఒకవేళ రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విత్తనాల విషయంలో డీలర్ల పై ఎలాంటి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలన్నారు. డీలర్లు రైతులకు ఇచ్చే విత్తనాలను అవసరమైతే కంప సాగర్ లాంటి వ్యవసాయ పరిశోధన కేంద్రాలలో తనిఖీ చేయించుకోవాలని, వాటి నాణ్యతను పరీక్షలు చేయించుకోవాలన్నారు రైతులు కూడా వారు పొందిన విత్తనాలను పరీక్షించుకోవాలన్నారు. విత్తన డీలర్లు తప్పనిసరిగా షాపు ముందు ప్రభుత్వం నిర్దేశించిన ఎమ్మార్పీ ధరలకు విత్తనాలను అమ్మే విధంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని, ఖచ్చితంగా ఎంఆర్పి ధరకే విత్తనాలను అమ్మాలని చెప్పారు. అలాగే నకిలీ




విత్తనాలను, ఇతర ప్రాంతాల నుండి వచ్చి విత్తనాలను అమ్మేవారిని ప్రోత్సహించవద్దని, రైతులకు విత్తనాలను అందించడంలో ఒక డీలర్ గా కాకుండా, సాటి మనిషిగా ప్రవర్తించాలని విజ్ఞప్తి చేశారు. కోరమండల్ ఎరువుల కంపెనీ సహకారంతో ఈ- పాస్ యంత్రాలు అందజేస్తున్నందున కోర మండల్ కంపెనీ టెక్నికల్ స్టాఫ్ ను పెంచాలని, ఎక్కడైనా సమస్యలు వస్తే వెంటనే సమస్యను అధిగమించే విధంగా కృషి చేయాలని తెలిపారు. విత్తన డీలర్లతో సమావేశం నిర్వహించడం వల్ల శాస్త్రీయ పద్ధతిలో, పారదర్శకంగా రైతులు విత్తనాలు పొందేందుకు అవకాశాలు ఏర్పడతాయని



చెప్పారు. విత్తనాలకు సంబంధించిన నివేదికలను ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని ఆమె వ్యవసాయ అధికారులను ఆదేశించారు. ఈ రబీ సీజన్లో రాష్ట్రంలోనే అత్యధికంగా ధాన్యాన్ని పండించిన రెండవ జిల్లాగా నల్గొండ నిలిచిందని, వ్యవసాయ, ఇరిగేషన్, అనుబంధ శాఖలు, డీలర్ల సహకారంతోనే ఇది సాధ్యమైందని కలెక్టర్ అన్నారు. జిల్లాలో ఈ రబి సీజన్లో 5 లక్షల 57 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం వస్తుందని అంచనా వేయగా, ఇప్పటివరకు 5 లక్షల 16 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామని తెలిపారు. జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ మాట్లాడుతూ వచ్చే వానకాలం జిల్లాల్లో 11 లక్షల ఎకరాలు సాగు అవుతుందని అంచనా వేయడం జరిగిందని, 5 లక్షల ఎకరాలలో వరి ,5 లక్షల 40 వేల ఎకరాలలో పత్తి, పండించే అవకాశాలు ఉన్నాయని, అయితే వరితోపాటు, ఇతర పంటలను సాగు చేసేందుకు ప్రణాళికలను రూపొందిస్తున్నామని, ప్రత్యేకించి 20 వేల ఎకరాలలో కంది సాగు చేసేందుకు ప్రణాళికలు రూపొందించామని, వీటన్నిటిని దృష్టిలో ఉంచుకొని డీలర్లు సరైన విత్తనాలను, నాణ్యమైన విత్తనాలను రైతులకు అందించాలని కోరారు. ఈ సీజన్ నుండి ఎరువులన్నింటిని ఈ పాస్ యంత్రం ద్వారా ఇవ్వడం జరుగుతుందని, కోరమండల్ ఫర్టిలైజర్ సహకారంతో జిల్లాలోని 973 మంది విత్తన డీలర్లకు ఈ పాస్ యంత్రాలను అందజేయనున్నామని తెలిపారు. కోరమండల్ ఎరువుల కంపెనీ సిజిఎం వెంకటేశ్వర్లు, విత్తన డీలర్ల సంఘం అధ్యక్షులు నాగేశ్వరరావు, రామ్మూర్తి,రవి, రాజేందర్,హర్ష, తదితరులు మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వంద మంది విత్తన డీలర్లకు ఈ పాస్ యంత్రాలను పంపిణీ చేశారు.

## గద్దర్ ఫిలిం అవార్డు జ్యూరీ మెంబర్ గా మిర్యాలగూడ వాసి మధు

మిర్యాలగూడ,మే17,( ప్రజా జ్యోతి ): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న గద్దర్ (పూర్వం నంది) ఫిలిం అవార్డ్స్- 2025 కమిటీలో జ్యూరీ మెంబర్ గా మిర్యాలగూడ వాసి సీనియర్ జర్నలిస్టు వాకిటి మధును రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. గతంలో రాష్ట్ర చలనచిత్ర అభివృద్ధి సంస్థలో మేనేజర్ గా పని చేసి రిటైర్డు అయిన ఆయన రాష్ట్ర ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులుగా కూడ ఉన్నారు. మిర్యాలగూడ డివిజన్ లో 1979వరకు ఈనాడు దినపత్రిక లో విలేకరిగా పని చేసి హైదరాబాద్ ఎడిషన్ లో రిపోర్టర్, సబ్ ఎడిటర్ గా పనిచేశారు. ఆపై ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చలన చిత్ర అభివృద్ధి సంస్థలో మేనేజర్ గా చేరారు. ఉద్యోగ విరమణ అనంతరం ఫ్రీలాన్స్ జర్నలిస్టుగా పని చేస్తున్నారు. అవార్డు జ్యూరీ సభ్యులుగా మధు ఎంపిక పట్ల సీనియర్ జర్నలిస్టులు ఖాజా హామీదుద్దీన్, రంగా శ్రీనివాస్,అస్లాం, జంగా లక్ష్మణ్, మంద సైదులు తదితరులు హర్షం వ్యక్తం చేశారు.



### సరస్వతి నది పుష్కరాల

## సందర్భంగా దళిత ఎంపీకి అవమానం



**కామారెడ్డి రూరల్ ప్రజా జ్యోతి మే 17** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఈ నెల 15న ప్రారంభమైన కాళేశ్వరం సరస్వతి నది పుష్కరాల సందర్భంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఫ్లెక్సిలలో స్థానిక ఎంపీ గడ్డం వంశీ ఫోటో వేయక పోవడం, అలాగే కార్యక్రమానికి ఆయనను ఆహ్వానించకపోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని జాతీయ మాలల ఐక్య వేదిక కామారెడ్డి జిల్లా అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ మాల శనివారం పేర్కొన్నారు. గతంలో కూడా ప్రభుత్వ కార్యక్రమాల సందర్భంగా ఏర్పాటు చేసిన శిలాఫలకాలపై కూడా ఆయన పేరు ఏర్పాటు చేయలేదని కేవలం గడ్డం వంశీ గారు దళితుడు అయినందునే ఈ వివక్ష చూపుతున్నారని ఇది సరైన పద్ధతి కాదన్నారు.

### వదిలివేయబడిన వాహనాలను

## గుర్తించి 6 నెలల్లోగా తీసుకుపోవాలి

– జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర



**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మే 17.** కామారెడ్డి జిల్లాలో వివిధ ప్రాంతాలలో వదిలివేయబడ్డ లేదా పట్టుబడిన వాహనాలను చట్టపరమైన ప్రక్రియలో భాగంగా జిల్లా పోలీసు శాఖ ఆద్వర్యంలో వేలం వేయడం జరుగుతుంది. ప్రస్తుతం 217 వాహనాలు (211 టూవీలర్లు, 3 త్రీ వీలర్లు, 3 ఫోర్వీలర్లు) కామారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో భద్రపరచబడ్డాయనీ జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ఒక ప్రకటనలో తెలిపారు. వాహన యజమానులు తమ వాహనాన్ని గుర్తించి, సరైన ధ్రువపత్రాలతో పోలీస్ మోటార్ ట్రాన్స్‌పోర్ట్ అధికారి ఏ. నవీన్ కుమార్ ( 8712525970 / 8712686111) ను సంప్రదించి, ధ్రువపత్రాలను చూపించి వాహనాన్ని తీసుకు వెళ్లాలన్నారు. యజమానులు వాహనాన్ని తిరిగి పొందేందుకు 6 నెలల గడువు కలదు. గడువు పూర్తి అయిన తర్వాత, వాహనాలు గురుతు తెలియని, గుర్తించలేని ప్రాపర్టీ గా పరిగణించబడి వేలం వేయడం జరుగుతుందనీ ఆ ప్రకటనలో తెలిపారు. వాహనాల పూర్తి వివరాలు కామారెడ్డి జిల్లా పోలీస్ శాఖ అధికారిక సోషల్ మీడియా ఖాతాల్లో పొందుపరచబడ్డాయన్నారు. ఈ అవకాశాన్ని వాహన యజమానులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, సూచించారు.

## ఇందిరమ్మ ఇండ్ల పథకం నిరంతర ప్రక్రియ

– 46 వ వార్డు మాజీ కౌన్సిలర్ కోయల్ కార్ కన్నయ్య



**కామారెడ్డి టౌన్ ప్రజా జ్యోతి న్యూస్ మే 17:** కామారెడ్డి ఇందిరమ్మ ఇండ్ల పథకం నిరంతర ప్రక్రియ అని రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్నదని కామారెడ్డి మున్సిపల్ 46వ వార్డ్ మజీ కౌన్సిలర్ కోయల్ కార్ కన్నయ్య అన్నారు. శనివారం కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని 46వ వార్డులో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మార్కౌట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల పథకం మన రాష్ట్ర ప్రభుత్వ సలహా దారులు, అపర భగీరథుడు మహమ్మద్ షబ్బీర్ అలీ కృషి వలన కామారెడ్డి నియోజకవర్గం లో వేలాది ఇండ్లను మంజూరు చేయించడం జరిగిందన్నారు. అలాగే 46 వ వార్డు ప్రజలు ఇందిరమ్మ ఇండ్ల పథకం నిరంతర ప్రక్రియ అని మర్చిపోవద్దన్నారు. అర్హులైన వారికి ఈ రోజు ప్రొసీడింగ్ లెటర్స్ ఇవ్వడం జరిగింది. ప్రస్తుతం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాని ప్రజలు నిరాశ పడవద్దని ఇది నిరంతర ప్రక్రియ అని అర్హులైన ప్రతి ఒక్కరికి రావడం జరుగుతుందన్నారు. మొదటి విడతలో ఖాళీ స్థలం వున్నా వారికి, ఇండ్లు కూలిపోయిన, రేకుల ఇండ్లు, వికలాంగులకు, మంజూరు అయినా తర్వాత ప్లాటు కానీ పాత ఇండ్లు, ఓపెన్ ప్లాటు ఉన్నవారికి ఇవ్వడం జరుగుతుందన్నారు. అలాంటి వారికి%జ% అధికారులే వచ్చి ప్లాటులో మార్కౌట్ ఇస్తారు అన్నారు. వార్డు ప్రజల తరుపున రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, రాష్ట్ర ప్రభుత్వ సలహా దారులు మహమ్మద్ షబ్బీర్ అలీ కి ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతున్నామన్నారు

## కోతి దేవుడి ఆలయంలో మొక్కులు తీర్చుకున్న రైతులు



**ఆర్మూర్ మే 17 ఆర్ సి( ప్రజాజ్యోతి)** ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్ర పరిధిలోని కోటార్ మూర్ పెర్కిట్ ఏరియాలకు చెందిన గురుడికాపు కులస్తులు శనివారం నిర్మల్ జిల్లాలోని లక్ష్మణ్ చందా మండలం ధర్మారం గ్రామంలోని కోతి దేవుడి ఆలయంలో అత్యంత భక్తి శ్రద్ధలతో మోక్కులు తీర్చుకున్నారు. ప్రతి సంవత్సరం పంటల సాగుకు ముందు మా ఏరియా కు చెందిన పలువురు రైతులందరం ఈ కోతి దేవుడి ఆలయానికి వచ్చి మొక్కులు తీర్చుకోవడం అనాదికాలం నుంచి వస్తుందని రైతులు చెప్పారు. ఆలయ పరిసరాల్లో సిరా నైవేద్యాలను భక్తిశ్రద్ధలతో తయారుచేసి ఆలయంలోని హనుమాన్ ప్రతిరూపమైన దేవుడికి వేద పండితుడి సమక్షంలో నైవేద్యాలను సమర్పించారు. అనంతరం మురడి కాపు కులస్తులందరూ వంటలు చేసుకుని వారి వారి కుటుంబ సభ్యులతో కలిసి ఆలయ ప్రాంగణంలోనే ఆరగించారు. ప్రతి సంవత్సరం రైతులమంతా సాగు చేసే పంటలకు సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని దేవుడికి మొక్కుకున్నట్లు రైతులు చెప్పారు. కోతి దేవుడి ఆలయానికి మొక్కులు చెల్లించేందుకు వెళ్లిన రైతుల్లో అల్లూరి పెద్ద భూమన్న- యమునా, చిన్నవ్వ దంపతులు, యాళ్ల గంగారెడ్డి-పద్మ దంపతులు, ఇట్టెడి మోహన్ రెడ్డి- పద్మ దంపతులు, అల్లూరి మహిపాల్ - లావణ్య దంపతులు, ఇట్టెడి సాయి రెడ్డి - కావ్య దంపతులు, ఇట్టెడి సుమన్ రెడ్డి - మమత రెడ్డి దంపతులు, గోపిడి సుజిత్ రెడ్డి- వసంత రెడ్డి దంపతులు, తదితరులు, కుటుంబాల పెద్దలు నర్సు బాయి, రాజు భాయి, సాయమ్మ వారి కుటుంబాల సభ్యులు ఉన్నారు.

## వరి కొనుగోలు కేంద్రం విజయవంతం

– 2950 క్వింటాళ్ల ధాన్యం సేకరణ



**రాజంపేట మే 17 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండలం శివాయిపల్లి గ్రామ సంగం పరిధిలో నిర్వహించిన వరి కొనుగోలు కేంద్రం ద్వారా 81 మంది రైతుల నుండి 2950 క్వింటాళ్ల ధాన్యాన్ని సేకరించారు. సేకరించిన మొత్తం ధాన్యాన్ని రాజంపేట లోని సీతారామ రైస్ మిల్‌కు తరలించారు. రైతులకు ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర రూ.2300 చొప్పున ధాన్యం కొనుగోలు చేశారు. ఎలాంటి అడ్డంకులు లేకుండా, రైతులకు నష్టం జరగకుండా, వారి సహకారంతో కేంద్రం సుగమంగా నిర్వహించబడింది. ఈ కేంద్ర నిర్వహణలో అధ్యక్షురాలు లక్ష్మి, ఏపీఎం సాయిలు, సీసీ శ్రీనివాస్, వీవోఏ లత, ట్యాబ్ ఆపరేటర్ విఠల్ పాల్గొన్నారు. ఈ శనివారంతో కేంద్రాన్ని అధికారికంగా మూసివేశారు.

## ఆలయ అభివృద్ధికి ఆర్థిక సహాయం అందజేత



**మాచారెడ్డి ప్రజాజ్యోతి మే 17.** మాచారెడ్డి మండలంలోని చుక్కాపూర్ గ్రామం లో గల శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ అభివృద్ధికి సిఖర రామచంద్, వేణుగోపాల్ రావు గాయత్రి షుగర్ ఫ్యాక్టరీ ఉద్యోగస్తులు దేవాలయం యొక్క అభివృద్ధి కార్యక్రమానికి వారి వంతు సహాయంగా 28000/- రూపాయలను విరాళంగా అందజేయడం జరిగిందనీ ఆలయ జూనియర్ అసిస్టెంట్ సంతోష్ తెలిపారు. వారికి వారి కుటుంబ సభ్యులకు శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆశీస్సులు కలగాలని ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు.

## పట్టణ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన ఏఎస్పీ





**కామారెడ్డి, ప్రజాజ్యోతి ప్రతినిధి మే 17** జిల్లాలోని పోలీస్ స్టేషన్ తనిఖీల్లో భాగంగా శనివారం కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్ ను ఏఎస్పీ చైతన్య రెడ్డి సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి,పలు రికార్డులను తనిఖీ చేశారు. ఏఎస్పీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ లో ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని క్రైమ్ రేటు ను మరింత తగ్గించేందుకు కృషి చేయాలని, కేసులను త్వరితగతిన పూర్తి చేసి బాధితులకు తగు న్యాయం జరిగేలా పనిచేయాలని ఆదేశించారు ప్రజలకు అందుబాటులో ఉంటూ కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. 100 డయల్ కాల్ వస్తే వెంటనే స్పదించి సమస్యకు పరిస్కారం చూపాలని తెలిపారు.

## సేంద్రీయ వ్యవసాయం పై రైతులకు క్షేత్ర ప్రదర్శన



**ఇల్లందకుంట,మే17( ప్రజాజ్యోతి ):** ఇల్లందకుంట మండలం రాచపల్లి కి చెందిన పసునూటి మల్లయ్య అనే రైతు తన ఎకరం పొలంలో నవధాన్యాలను నాటి సేంద్రియ వ్యవసాయం చేస్తుండగా డబ్ల్యూ డబ్ల్యూ ఎఫ్ నవక్రాంతి ఉత్పత్తిదారుల సంస్థ ఆధ్వర్యంలో రైతులకు క్షేత్ర ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బీసీఐ ప్రాజెక్ట్ అసిస్టెంట్ మేనేజర్ మల్లేష్ మరియు క్షేత్ర సహాయకుడు రావుల రాకేష్ మాట్లాడుతూ రైతులు కంది,పెసర, మినుములు. గోధుమలు.బబ్బెర,మొక్కజొన్న, శనగ, ఉలువలు,రాగులు,గోదుమలు,జొన్నలు వంటి 9 రకాల పప్పుదినుసులు,కలిపి ఎకరాకు సుమారు 10కేజీలు చేనులో చల్లుకుని, పూత దశలో నేలలో కలియదున్నాలని అన్నారు. తద్వారా నేలలో నత్రజని స్థిరీకరణ జరుగుతుంది అని, నేలలో నత్రజని 5-6%,భాస్వరం6-8%, పోటాష్10% వరకు లభ్యమవుతాయని. బోరాను,జింక్ వంటి సూక్ష్మ పోషకాలు పెరుగుతాయని తెలిపారు.. నేలలో సేంద్రియ కర్బనం పెరుగుతుందని, రసాయన ఎరువుల వాడకం తగ్గించవచ్చని తెలిపారు..ఈ పద్ధతి పాటించడం వలన తన చేనులో వానపాములు కూడా వృద్ధి చెందాయని రైతు మల్లయ్య వివరించ్చారు.. దీంతో భూమి సారవంతంగా మరి రసాయన ఎరువు లేకుండా పంట ఎక్కువ దిగుబడి తీయచ్చని తెలిపారు.. ఈ కార్యక్రమంలో రాచపల్లి, మల్లన్నపల్లి పరిసర గ్రామాల రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ

– పేదల ఇంటి కలకు శుభారంభం: మద్ది చంద్రకాంత్ రెడ్డి





**రాజంపేట మండలం, మే 17 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండల పరిధిలోని తలమడ్ల మరియు ఆరేపల్లి గ్రామ పంచాయతీలలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సంబంధించి భూమి పూజ కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన గ్రంథాల సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి మాట్లాడుతూ, "కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ పేదల పక్షాన నిలుస్తోంది. వారి సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తోంది" అని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారుడు మహమ్మద్ షబ్బీర్ అలీ ఆదేశాల మేరకు లబ్ధిదారులకు ఇండ్ల నిర్మాణానికి సంబంధించిన పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చంద్రకాంత్ రెడ్డి మాట్లాడుతూ, "పేదలకు గృహ సౌకర్యం కల్పించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతోంది" అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రఘురాం, పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు యాదవ రెడ్డి, జిల్లా ఎన్నారై చైర్మన్ సుధాకర్ రెడ్డి, ముకద్దం నర్సింలు, దిలీప్, అంకం రాజుపాటిల్, శివకుమార్, కృష్ణారావు, శ్రీనివాస్ గౌడ్, శ్యామ్ గౌడ్, జలంధర్ పీర్యానాయక్, సిద్ధ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. నాయకులు ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఈ కార్యక్రమం ద్వారా పేదల ఇంటి కల సాకారమవుతోందని, కాంగ్రెస్ పార్టీ ప్రజల శ్రేయస్సు కోసం కట్టుబడి పనిచేస్తుందని పేర్కొన్నారు.

## రైతులకు జీలుగు విత్తనాలు పంపిణీ



**ఆర్మూర్, మే 17 ఆర్ సి( ప్రజాజ్యోతి)** ఆలూర్ మండలంలోని ఆలూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అద్వర్యంలో జిలుగు విత్తనాల పంపిణీ ఆలూర్ ,దేగాం,మచ్చర్ల గ్రామాలలో సొసైటీ చైర్మన్ తంబుర్ శ్రీనివాస్, చేతుల మీదుగా విత్తనాలను రైతులకు పంపిణిచేయటం జరిగినది. ఈ కార్యక్రమానికివైస్ చైర్మన్ చేపూర్ రాజేశ్వర్, ఏడిఏ విజయలక్ష్మి, ఎంఏఓ రాంబాబు,సొసైటీ డైరెక్టర్లు కళ్ళెం సాయ రెడ్డి,బార్ల సంతోష్ రెడ్డి,ఇంగు గోవర్ధన్,కళ్ళెం భోజ రెడ్డి,,సింగేడి మల్లు బాయి, ప్రమోదు కుమార్, అరే రాజేశ్వర్,వెల్మ నర్స రెడ్డి, పచ్చుకలసుంబాయి, కట్ట నర్సయ్య,గొల్ల గంగాధర్, నాయకులు ముక్కెర విజయు,పెండ ఉ దయు, నడిచారం మల్లయ్య ఏఈఓ వసుదం, సొసైటీ కార్యదర్శి తొర్తి మల్లేష్,, సిబ్బంది ముత్యం, దేవ రాజ్, గంగాధర్, గంగారం,గ్రామా పెద్దలు రైతులు పాల్గొన్నారు.

## ఎరువుల గోదాంలను ఆకస్మికంగా తనిఖీ చేసిన తహసిల్దార్



**రెంజల్, మే 17(ప్రజాజ్యోతి):** రెంజల్ మండల కేంద్రం లోని పలు గ్రామాలలో గల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ ఎరువుల గోదాం లను పై అధికారుల ఆదేశాల మేరకు రెంజల్ మండల ఎమ్మార్వో శ్రావణ్ కుమార్ అకస్మికంగా తనిఖీ చేసి ఎరువులు నిల్వ ఉన్న బస్తాలకు సంబంధించిన రికార్థులను పరిశీలించారు. అనంతరం అయన మాట్లాడుతూ వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో వ్యవసాయం సాగుబడి చేసుకునే రైతులకు అన్ని రకాల ఎరువులు అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను సూచించారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సిబ్బంది రైతులకు అందుబాటులో ఉంటూ సమయపాలన పాటించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రవికుమార్, రెంజల్ పిఎసిఎస్ సీఈవో ఇంద్రసేన, నీల పిఎసిఎస్ సీ

## కష్టపడే ప్రతి కార్యకర్తకు అండగా ఉంటా..

– పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే సహించేది లేదు

– అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు అందేలా చూడాలి

– గ్రామాల అభివృద్ధి చేసుకుందాం





**నిజాంసాగర్ మే 17 ప్రజా జ్యోతి** నిజాంసాగర్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం నాయకులతో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.. గ్రామాలలో రోడ్లు, డ్రైనేజీలు,గ్రామ పంచాయితీ భవనాల నిర్మాణం మరియు మౌళిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళు ్లు అందేలా చూడాలని సూచించారు. నిరంతరం ప్రజల మధ్య ఉంటూ, వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి అవగాహన కల్పిస్తూ, ప్రజా సమస్యల పరిష్కారం దిశగా పని చేయాలని నాయకులను కోరారు. పార్టీ సిద్ధాంతాలకు లోబడి క్రమ శిక్షణతో పని చేయాలని, కార్యకర్తలను కలుపుకొని వెళ్లాలని, యువజన కాంగ్రెస్ మరియు %చీూఖ×% నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ వెళ్లాలని సూచించారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే సహించేది లేదని, తగిన చర్యలు తీసుకుంటానని తేల్చి చెప్పారు. వ్యక్తి గత విబేధాలు పక్కన పెట్టి పార్టీ బలోపేతం దిశగా పని చేయాలని, కష్టపడే కార్యకర్తలకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పిట్లం ఏఎంసీ చైర్మన్ చీకోటి మనోజ్ కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్, మండల నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## అవగాహన కార్యక్రమం

చేర్యాల, మే17 ( ప్రజాజ్యోతి):
చేర్యాల బస్టాండ్ ఆవరణలో ప్రజలకు మహిళలకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, జరుగుతున్న సైబర్ నేరాల గురించి, గుడ్ టచ్, బ్యాడ్ టచ్ సామాజిక రుక్మతల గురించి,అవగాహన కల్పించారు హుస్నాబాద్ షీటీమ్ బృందం.సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి వాట్సప్ కు వచ్చే ఎలాంటి లింకులు ఓపెన్ చేయవద్దు ఎవరైనా బ్యాంకు అధికారులని మాట్లాడితే బ్యాంకు ఎకౌంటు డీటెయిల్స్ ఎవరికీ తెలుపవద్దు చాలా జాగ్రత్తగా ఉండాలి.అనుకోకుండా ఏదైనా సైబర్ నేరం జరిగితే వెంటనే 1930 ఫిర్యాదు చేయాలి అని తెలిపారు.ఏదైనా సంఘటన జరిగితే మహిళలు మౌనం వీడి పోలీసులకు తెలియపరచాలి. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి. అపరిచితుల వ్యక్తుల మాటలు నమ్మవద్దు అని చెప్పారు.ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు వచ్చి అమాయక ప్రజలను చూసి ఇది ఇస్తాము అది ఇస్తాము కొన్ని డబ్బులు పెడితే ఎక్కువ డబ్బులు వస్తాయి అని మోసం చేసేవారు ఉంటారు




జాగ్రత్తగా ఉండాలి అని తెలియజేశారు. ప్రజలకు మహిళలకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, షీటీమ్ నిర్వహిస్తున్న విధుల గురించి, షీటీమ్ ద్వారా ఎలా రక్షణ పొందొచ్చు అనే అంశాల గురించి, ర్యాగింగ్, ఇవిటీజింగ్, పోక్సో, షీ టీమ్స్,యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు,నూతన చట్టాల గురించి, మరియు అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్ మరియు మాటలు నమ్మవద్దు, సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుందని ,మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని మహిళల భద్రత మా ముఖ్య బాధ్యత అని తెలియజేశారు.గంజాయి, డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. స్కూల్ వెళ్లే పిల్లల ప్రవర్తనను గమనిస్తూ ఉండాలని సూచించారు. సామాజిక రుగ్మతల గురించి మొబైల్ కు ఎంత దూరం ఉంటే అంత మంచిదిఅని దాని వల్ల ఎంత మంచి ఉందో అంత చెడు ఉంది దానికి అలవాటు పడి బానిసలు కావద్దు అని సూచించారు. పిల్లలను వేసవికాలం అయినందున ఎటుపడితే అటు మరియు ఈతకు పంపవద్దని సూచించారు. రాత్రి సమయాలలో ఇంటికి తాళం వేసి ఇంటి ముందర లేదా డాబాపై పడుకునే అలవాటు ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. మహిళలు వ్యవసాయ పనులపై ఒంటరిగా వెళ్లేటప్పుడు వంటిపై బంగారం ఉంటే దొంగతనం జరిగే అవకాశం ఉంటుంది జాగ్రత్త పడాలి మహిళలను ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మరియు అవహేళనగా మాట్లాడిన వెంటనే డయల్ 100 లేదా సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ షీటీమ్ నెంబర్ 8712667434 నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించాలని సమాచార అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు.ఈ అవగాహన కార్యక్రమంలో హుస్నాబాద్ షీటీమ్ బృందం, హెడ్ కానిస్టేబుల్ సదయ్య, మహిళ కానిస్టేబుళ్లు ప్రశాంతి, స్వప్న, కానిస్టేబుల్ కృష్ణ,, చేర్యాల పోలీస్ స్టేషన్ బ్లూ కోల్ట్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## దేశాన్ని కాపాడే జవాన్ కు అండగా నిలిచిన మాజీ మంత్రి హరీష్ రావు గారు

గజ్వేల్ ప్రజాజ్యోతి మే 17



దేశ సరిహద్దుల్లో పోరాడుతుంటే, సొంత ఊరిలో తన భూమి కబ్జా చేశారని జవాన్ ఆవేదన తనకు న్యాయం చేయాలంటూ సోషల్ మీడియాలో సెల్ఫీ వీడియో విడుదల విషయం తెలుసుకొని వెంటనే స్పందించిన మాజీ మంత్రి హరీష్ రావు కలెక్టర్ తో ఫోన్ లో మాట్లాడి జవాన్ సమస్యను పరిష్కరించి, తగు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేసిన హరీష్ రావు.

## రామ నామమే శాశ్వతం, లిఖించి తరించండి

### భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు

### భద్రాచల తలంబ్రాలు అందుకున్న హనుమాన్ స్వాములు

రామ నామమే శాశ్వతమని ప్రతి ఒక్కరూ రామ నామాన్ని లిఖించాలని శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ




అవార్డు గ్రహీత రామకోటి రామరాజు అన్నారు. శనివారం నాడు ప్రజ్ఞాపూర్ లోని పార్థివేశ్వర స్వామి దేవాలయంలో భద్రాచల రామయ్య ముత్యాల తలంబ్రాల విశిష్టత, వాటి పవిత్రత తెలియజెసి హనుమాన్ స్వాములకు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతు రామనామ స్మరణ చేస్తే ఆనందం లభిస్తుందన్నారు. ఆ నామంలో ఉన్న మంత్రశక్తి మనలో దుఃఖాల్ని సమూలంగా నాశనం చేసి ఆనందాన్ని ఇస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ రామ నామాన్ని లిఖించి తరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మెతుకు నర్సింలు, గుంటుకు శ్రీను, లక్ష్మణ్, ప్రసాద్, భక్తులు పాల్గొన్నారు.

## హోరా హోరిగా కుస్తీ పోటీలు

టేక్మాల్ (ప్రజా జ్యోతి ప్రతినిధి):
మండల పరిధిలోని బొడ్మట్ పల్లి లో గత ఐదు రోజుల నుండి శ్రీ భద్రకాళి వీరభద్ర సమేత జాతర ఉత్సవాలు ఘనంగా



నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శనివారం రోజున తెలంగాణ ,మహారాష్ట్ర , కర్ణాటక రాష్ట్రాల మల్ల యోధులు ఈ కుస్తీ పోటీలో పాల్గొన్నారు. హోరా హోరిగా జరిగిన ఈ కుస్తీ పోటీలను ప్రజలు ఆసక్తికరంగా తిలకించారు. చివరి కుస్తీ పోటీలో కర్ణాటక రాష్ట్రానికి చెందిన మల్లయోధుడు యాదవ్ రంజన్ విజేతగా నిలిచారు. కంకర సంగయ్య విజేతకు ఐదు తులాల వెండి కడెంను బహుకరించారు. ఈ కార్యక్రమంలో భారీ ఎత్తున ఆయా గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ముంగిట శాస్త్రవేత్తల అవగాహన సదస్సు..

మనోహరాబాద్, మే 17 ( ప్రజా జ్యోతి )
ముప్పిరెడ్డిపల్లి లో రైతు ముంగిట శాస్త్రవేత్తలు అవగాహన కార్యక్రమం శనివారం, నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో వ్యవసాయ యూనివర్సిటీ నుండి సీనియర్ శాస్త్రవేత్త కే శ్రీనివాస్ శాస్త్రవేత్త వినయ్ మండల వెటర్నరీ అధికారి లక్ష్మి ఆయిల్ పామ్ అధికారి అశోక్ అధికారులు. విజయలక్ష్మి ఏఈఓ సచిన్ , సెక్రటరీ స్వామి, నాయకులు పెంటయ్య రైతులు పాల్గొనడం జరిగింది. శాస్త్రవేత్తలు రైతులకు వివిధ పంటల గురించి యూరియా వాడకం గురించి పంటల మార్పిడి గురించి చెట్ల నాటడం గురించి క్లుప్తంగా వివరించడం జరిగింది, అదేవిధంగా రైతులు కూడా తమ సందేహాన్ని అడిగి తెలుసుకున్నారు. పెంటయ్య ఇతర రైతులు



మాట్లాడి వారు సాగు చేస్తున్న విధానం గురించి వారి అనుభవాల గురించి శాస్త్రవేత్తలకు అధికారులకు తెలియజేయడం జరిగింది. తెలిపారు.

## చికెన్ గున్యా కేసులపై గందరగోళం అవసరం లేదు: జిల్లా వైద్యాధికారి గాయత్రీ దేవి

### సిర్గాపూర్ మండలం రూప్లా తాండాలో హెల్త్ క్యాంప్ నిర్వహణ

సిర్గాపూర్ మే 17(ప్రజాజ్యోతి):
సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని రూప్లా నాయక్ తాండాలో చికెన్ గున్యా కలకలం పేరుతో సామాజిక మాధ్యమాల్లో వస్తున్న కథనాలపై జిల్లా వైద్యాధికారి డాక్టర్ గాయత్రీ దేవి శనివారం స్పందించారు. తండాను సందర్శించిన ఆమె అక్కడి ప్రజలు ఆరోగ్య పరిస్థితిని సమీక్షించారు. తాండాలో ప్రస్తుతం చికెన్ గున్యా, డెంగ్యూ వంటి వ్యాధులు ఏవీ నమోదు కాలేదని స్పష్టం చేశారు. ఒక కుటుంబంలో ఒక్కరికి వైరల్ ఫీవర్ వచ్చిన కారణంగా ఇంటి సభ్యులకు జ్వరం వచ్చింది కానీ అది పెద్దగా ఆందోళన కలిగించాల్సిన అంశం కాదన్నారు. ఆరోగ్యశాఖ ఇప్పటికే గ్రామంలో హెల్త్ క్యాంప్ నిర్వహిస్తోందని, కొంతమంది రక్త నమూనాలు తాండాలోని నీటి నమూనాలను ల్యాబ్‌కు పరీక్ష కోసం పంపినట్లు తెలిపారు. ప్రజలు ఎలాంటి ఆందోళన చెందవద్దన్నారు. ఏవైనా లక్షణాలు కనిపిస్తే వెంటనే ఆరోగ్యశాఖను సంప్రదించాలన్నారు. ఈ



సందర్శనలో వైద్యాధికారులు భాస్కర్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## చికెన్ గున్యా కేసులపై గందరగోళం అవసరం లేదు జిల్లా వైద్యాధికారి గాయత్రీ దేవి

సిర్గాపూర్ మండలం రూప్లా తాండాలో హెల్త్ క్యాంప్ నిర్వహణ

నారాయణఖేడ్, మే 17:
సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండలం రూప్లా నాయక్ తాండాలో చికెన్ గున్యా కలకలం పేరుతో సామాజిక మాధ్యమాల్లో వస్తున్న కథనాలపై



జిల్లా వైద్యాధికారి డాక్టర్ గాయత్రీ దేవి స్పందించారు. శనివారం తండాను సందర్శించిన ఆమె, అక్కడి ప్రజల ఆరోగ్య పరిస్థితిని సమీక్షించారు. తాండాలో ప్రస్తుతం చికెన్ గున్యా, డెంగ్యూ వంటి వ్యాధులు ఏవీ నమోదు కాలేదు అని స్పష్టం చేశారు. ఒక కుటుంబంలో ఒక్కరికి వైరల్ ఫీవర్ వచ్చిన కారణంగా ఇంటి సభ్యులకు జ్వరం వచ్చింది కానీ అది పెద్దగా ఆందోళన కలిగించాల్సిన అంశం కాదన్నారు. ఆరోగ్యశాఖ ఇప్పటికే గ్రామంలో హెల్త్ క్యాంప్ నిర్వహిస్తోంది. కొంతమంది రక్త నమూనాలు, తాండాలోని నీటి నమూనాలను ల్యాబ్‌కు పరీక్ష కోసం పంపినట్లు తెలిపారు. ప్రజలు ఎలాంటి ఆందోళన చెందవద్దని, ఏవైనా లక్షణాలు కనిపిస్తే వెంటనే ఆరోగ్యశాఖను సంప్రదించాలన్నారు.ఈ సందర్శనలో వైద్యాధికారులు భాస్కర్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.
డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సమానత్వానికి సంకేతం %-% జిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ గుర్రపు మచ్చేందర్

## నాగలిగిద్దలో అంబేద్కర్ విగ్రహా ఆవిష్కరణ వేడుక ఘనంగా

నారాయణఖేడ్, మే 17:
నియోజకవర్గంలోని నాగలిగిద్ద మండల కేంద్రంలో శనివారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ గుర్రపు మచ్చేందర్, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ



సందర్భంగా మాట్లాడుతూ, "డాక్టర్ అంబేద్కర్ న్యాయవాది, ఆర్థికవేత్త, గొప్ప సంఘసంస్కర్త. భారత రాజ్యాంగ నిర్మాతగా ఆయన అందించిన సేవలు దేశానికి అమూల్యం. సమానత్వం, విద్య, హక్కుల పరిరక్షణ కోసం ఆయన చేసిన పోరాటం, నేటి యువతకు మార్గదర్శకంగా నిలవాలి" అని పేర్కొన్నారు. కార్యక్రమంలో తాజా మాజీ జెడ్పిటిసి రాజు నాయక్, కృష్ణాపూర్ మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి, నిత్య గునంద, స్వామి, అంబదాస్ మహారాజ్ పండరిపూర్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు నాగిశెట్టి, సీనియర్ నాయకులు ఆకుల రాములు, భీమ్ సేన, భీమ్ ఆర్మీ అధ్యక్షులు అనుమల తుకారాం, ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.
ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి గౌరవం తెలిపారు. ఈ కార్యక్రమం స్ఫూర్తిదాయకంగా, ఆత్మీయంగా సాగింది.

## ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ప్రసాద్ ఆసుపత్రి లక్ష్యం..

### ఆగస్టు మాసంలో నూతన ఆసుపత్రి భవన ప్రారంభోత్సవం

### ఆధునిక సదుపాయాలతో ప్రజలకు మరింత చేరువ కానున్న ప్రసాద్ హాస్పిటల్.

తూప్రాన్ ప్రజా జ్యోతి మే 17
అత్యుత్తమ ప్రమాణాలతో ఆధునిక సదుపాయాలతో, 24 గంటలు ప్రముఖ వైద్యులతో సేవలు అందిస్తున్న ప్రసాద్ హాస్పిటల్ వారి సేవలు ఇప్పుడు ప్రసాద్ హాస్పటల్ యాజమాన్యం తూప్రాన్ లోని నర్సాపూర్ చౌరస్తా వద్ద నిర్మించిన నూతన ఆసుపత్రి భవన ప్రారంభోత్సవం ఆగస్టు మాసంలో జరుగుతుందని వారు తెలిపారు. అనంతరం హాస్పిటల్ యజమాన్యం మాట్లాడుతూ
ఆధునిక సదుపాయాలతో
ప్రజలకు మరింత చేరువ కానున్నాయని, మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రసాద్ హాస్పిటల్ లక్ష్యమని, ఈ సందర్భంగా వారు తెలిపారు. దీనిలో అన్ని రకాల ఆధునిక వైద్యం,ఇమేజింగ్ సర్వీసెస్ ప్రజలకు 24 గంటల పాటు మెరుగైన వైద్య సేవలు అందించడమే తూప్రాన్ ప్రసాద్ హాస్పిటల్ లక్ష్యమని హాస్పిటల్ యాజమాన్యం తెలిపారు. ప్రజలకు ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ సేవలు మరియు హెల్త్ ఇన్సూరెన్స్ సర్వీస్ లు అందుబాటులో ఉంటాయని, ప్రసాద్ ఆసుపత్రి అందిస్తున్న సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. అంకితభావం,విలువలతో




కూడిన నాణ్యమైన వైద్య సేవలు అందరికీ అందుబాటులో ఉండేలా ఈ హాస్పిటల్ ని ప్రారంభిస్తున్నామని చెప్పారు. అన్ని రకాల వైద్య సేవలు ఒకే చోట లభ్యమయ్యేలా, వైద్యం కోసం వేరే ప్రాంతాలకు వెళ్లకుండా తూప్రాన్ లోనే చికిత్స జరిగేలా తమ హాస్పిటల్ ని తీర్చి దిద్దుతున్నట్లు వారు తెలిపారు. సమాజంలో అవసరమైన ప్రతి ఒక్కరికి ఆధునిక వైద్య సేవలు సకాలంలో సత్వరంగా అందించడం తమ ఉద్దేశం అని హాస్పిటల్ మేనేజ్మెంట్ తెలిపారు. ప్రసాద్ హాస్పిటల్ లో సుశిక్షితులైన, నిపుణులైన వైద్యులను, నర్సింగ్ మరియు సహాయక సిబ్బందిని 24/7 అందుబాటులో ఉంచుతున్నట్లు, అత్యవసర పరిస్థితులలో సత్వరంగా చికిత్సలు అందేటట్లు ఏర్పాట్లు చేస్తామని వారు తెలిపారు.

## పిడుగు పడిన ఘటనలో పాడి గేదె మృతి

### -రైతుకు రూ.85 వేల వరకు ఆర్థిక నష్టం

### -ప్రభుత్వం సహాయం చేయాలంటూ విజ్ఞప్తి

కోహెడ, మే 17 (ప్రజా జ్యోతి):
రాత్రి వర్షం కురిసింది... కానీ ఆ వర్షం ఓ రైతు ఇంట్లో విషాదాన్ని మిగిల్చింది. కోహెడ మండలం బస్వాపూర్ గ్రామంలో శనివారం తెల్లవారుజామున పిడుగు పడిన ఘటనలో ఓ పాడి గేదె మృతి చెందింది.గ్రామానికి చెందిన పాడి రైతు వరికోల్ సుధాకర్ ప్రతిరోజులాగే శుక్రవారం రాత్రి తన పాడి గేదెను వ్యవసాయ పొలంలో కట్టేసి ఉంచారు. తెల్లవారు జామున తన పొలానికి వెళ్లినప్పుడు గేదె కింద పడి ఉండటాన్ని గమనించారు. వెంటనే పశువైద్యాధికారికి సమాచారం ఇచ్చారు. వైద్యుడు పరిశీలించిన తర్వాత, పిడుగు పడటం వల్ల గేదె అక్కడికక్కడే మృతి చెందిందని నిర్ధారించారు.ఈ గేదె కుటుంబానికి ఆర్థికంగా ప్రధాన ఆధారంగా ఉండేదని సుధాకర్ వాపోయారు. ఈ గేదె వల్లే మా కుటుంబం జీవనోపాధిని కొనసాగిస్తున్నాం. ఇప్పుడు అర్ధరాత్రిలో ఊపిరి ఆగినట్లైంది. మా మీద ప్రభుత్వం దయ చూపి ఆర్థిక సాయం అందించాలని వేడుకున్నాడు.ఈ ఘటనలో రైతుకు సుమారు రూ.85,000 నష్టం వాటిల్లినట్టు అంచనా. ప్రభుత్వం తక్షణం స్పందించి, ఆర్థిక సహాయం అందించాలని గ్రామస్థులు, రైతు సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.



## బెల్ట్ షాప్ నిర్వహకుడిపై కేసు నమోదు

ప్రజా జ్యోతి, సిద్ధిపేట, కొండపాక :
అక్రమంగా బెల్ట్ షాపు నిర్వహిస్తూ మద్యం విక్రయిస్తున్న వ్యక్తిపై కేసు



నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సిద్ధిపేట త్రీ టౌన్ పోలీసులు తెలిపారు. సిద్దిపేట జిల్లా కొండపాక మండలం అంకిరెడ్డి పల్లి గ్రామంలో తాళ్లపల్లి కనకయ్య అనే వ్యక్తి ఎలాంటి అనుమతులు లేకుండా ఇంట్లోనే బెల్టు షాపు నిర్వహిస్తున్నాడనే సమాచారం మేరకు శనివారం తనిఖీలు చేసినట్లు తెలిపారు. కనకయ్య ఇంట్లో 10 లీటర్ల అక్రమ మద్యం స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఎస్.ఐ మల్లేశం, హెడ్ కానిస్టేబుల్ శ్రీహరి సిబ్బంది పాల్గొన్నారు.

## డైరెక్టర్ గా గెలిచిన ముడికే పరుశరాములు

నంగునూరు( ప్రజా జ్యోతి)
శ్రీకృష్ణ యాదవ ఫంక్షన్ హాల్ సిద్ధిపేట లో జరిగిన ఎన్నికల్లో నంగునూరు మండలం డైరెక్టర్ గా నర్మెట్ట గ్రామానికి చెందిన ముడికే



పర్శ రాములు యాదవ్ కు 38 ఓట్లు రాగా నంగునూరు మండలం కేంద్రానికి చెందిన ఉల్లి మల్లయ్య యాదవ్ కు 33 ఓట్లు రాగా 5 ఓట్ల మెజార్టీతో ముడికే పర్శరాములు గెలుపొందారని ఎన్నికల అధికారి ధ్రువీకరించారు. ఈ సందర్భంగా పరుశరాములు మాట్లాడుతూ శ్రీకృష్ణ యాదవ ఫంక్షన్ నంగునూరు మండల డైరెక్టర్ 38 ఓట్ల మెజార్టీతో గెలవడం సంతోషం వ్యక్తం చేస్తూ నామీద ఎంతో నమ్మకంతో నాకు ఓటు వేసిన యాదవ కుల సంఘ సభ్యులకు ప్రతి ఒక్కరికి ధన్యవాదలు తెలిపారు. నాకు ప్రత్యక్షంగా పరోక్షంగా సహాయం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు నంగునూరు మండల డైరెక్టర్ గా నా బాధ్యతలు నిర్వహిస్తానని తెలిపారు

## ఘనంగా మహా యజ్ఞం

చేర్యాల మే 17 (ప్రజాజ్యోతి):
చేర్యాల పట్టణంలోని ఆది ఆంజనేయస్వామి ఆలయంలో మహా యజ్ఞం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఆలయ కమిటీ సభ్యులు.ఈ కార్యక్రమంలో భాగంగా ఆలయంలో ఉదయం గణపతి





పూజ,స్వామివారికి పంచామృత అభిషేకం నిర్వహించిన అనంతరం ప్రత్యేక పూజలు చేశారు.యజ్ఞం అనంతరం ఆలయంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని,లోక కల్యాణం కోసం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ ఆది ఆంజనేయ స్వామి ఆలయంలో మహా యజ్ఞం కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో హనుమాన్ స్వాములు,భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

## రంగురంగుల నీళ్లు చూపిస్తూ ఏ.ఎస్.పి.ఆర్ వాటర్ ప్యూరిఫైతో భారీ మోసాలు






**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) మే 17 :** ఏ.ఎస్.పి.ఆర్ డిగ్నిటీ ప్రోడక్ట్ ఆల్క లైన్ వాటర్ పేరుతో వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా జోరుగా కొనసాగుతున్న ఏ.ఎస్.పి.ఆర్ కంపెనీ మోసాలు మన ఇంటికి వస్తారు.వాటర్ గురించి చూపించు మనకు మాయ మాటలు చెప్పి మన దగ్గర 16 వేల రూపాయలు తీసుకుని వాటర్ ప్యూరిఫై మిషన్ మనకు ఇచ్చి, నువ్వు ఒక ఐదు మంది కంపెనీకి పరిచయం చేస్తే ఒక్కొక్కరి దగ్గర 5000 రూపాయలు కమిషన్ వస్తుంది అని అలాగే కంటిన్యూ కంపెనీలో 16 వేల రూపాయలు పెట్టి ఇంకొంతమంది కంపెనీకి పరిచయం చేస్తే నీకు ఎలక్ట్రిషన్ స్కూటీ,గోవా ట్రిప్,బ్యాంకాక్ ట్రిప్ అని ప్రజలకు మాయమాటలు చెప్పి వాటర్ ప్యూరిఫై మిషన్ ఇస్తే ఈ అన్ని ఆఫర్లు నీకే అని ప్రజలను మోసం చేస్తున్నారు. వాటర్ ప్యూరిఫై మిషన్లో ప్రాబ్లమ్స్ వస్తే కస్టమర్లను పట్టించుకునే నాథుడే లేరు.మోసపోతిమి కదా అని ఫోన్ చేసి అడిగితే కస్టమర్లను ఇబ్బందులకు గురి చేస్తూ ఫోన్ నంబర్లు బ్లాక్ చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రజలారా ఇలాంటి చైన్ శిష్టాన్ని నమ్మొద్దు మీకు ఒకవేళ అలాంటి ప్రోడక్ట్ కావాలంటే వారంటే గ్యారెంటీ సర్వీసింగ్ ఇచ్చే ప్రోడక్ట్ తెచ్చుకోండి మన ఇంటికి వచ్చి మోసం చేసే వాళ్ళ దగ్గర మోసపోకండి ఇలాంటి వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకునేఎలా గుర్తించాలి.

## తాండూరులో కానరాని ఇంటిగ్రేటెడ్ మార్కెట్ యార్డ్

- శిథిలావస్థ స్థితికి చేరుకున్న వైనం
- సమీకృత మార్కెట్ యార్డ్ అంటూ హడావిడి చేసిన పాలకులు
- పునాదులే లేకుండా మాయం చేశారంటు ఆరోపణలు



**తాండూర్ మే 16 ప్రజాజ్యోతి :** వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలో నూతన అంగుళాలతో ఏర్పాటు చేసే ఇంటిగ్రేటెడ్ మార్కెట్ యార్డ్ నిర్మాణం కోసం అప్పటి మార్కెట్ కమిటీ చైర్మన్ తో పాటు నేతలు హడావుడి చేశారు. అప్పటి బి ఆర్ ఎస్ ప్రభుత్వం సమీకృత మార్కెట్ యార్డు నిర్మాణం కోసం నిధులు సైతం మంజూరు చేయడంతో నూతన అంగుళాలతో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ యార్డ్ నిర్మించేందుకు ఏర్పాట్లు చేశారు నేతలు. దీంతో పురాతన కట్టడాలతో పాటు ముఖద్వారాన్ని సైతం తొలగించారు. లోపల నిర్మించిన దుకాణా సముదాయంతో పాటు రైతులు కూరగాయలు విక్రయించడం కోసం ఏర్పాటుచేసిన షెడ్ల వద్ద అన్ని విధాలుగా సమకూర్చారు. కొన్నాళ్లపాటు బాగానే కొనసాగిన కూరగాయల విక్రయాలు ఏమైందో కాని మళ్లీ రోడ్లపైకి వెళ్లి యధావిధిగా కూరగాయల విక్రయాలు కొనసాగెటట్లు సాగింది అప్పటి వ్యవహారం. ఒకప్పుడు కలకలలాడుతున్న ఎడ్ల బజార్( పశువుల సంత ) ఎంతో భద్రత పరంగా ఉండేది అందులోకి ప్రవేశించడం కూడ అంత సులువుగా ఉండేది కాదు. ప్రజలకు రాకపోకలకు ఇబ్బందిగా అవుతుందనే ఉద్దేశంతో అప్పటి పాలకులు ఇక్కడి నుండి ఎడ్ల బజార్ను ఖంజాపూర్ గ్రామ సమీపంలోకి మార్చిన తర్వాత ఎడ్ల బజారును కాస్తా రైతు బజార్ గా మార్చి వేశారు. రైతు బజార్లో రైతులు పండించిన కూరగాయలను విక్రయించడం కోసం ఏర్పాట్లు చేసినప్పటికీ ఫలితం ఫలించలేదు తదుపరి తాండూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్గా బాధ్యతలు తీసుకున్న విఠల్ నాయక్ ఇంటిగ్రేటెడ్ మార్కెట్ యార్డ్ నిర్మాణం పనులు వేగవంతం చేసేందుకు అక్కడ ఉన్న పురాతన కట్టడాలు రైతు బజారు పేరుతో ఉన్న ముఖ ద్వారంను తొలగించి నూతనంగా మంజూరైన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ యార్డ్ ముఖద్వారం నిర్మించకపోవడంతో ఆ ప్రాంగణం అంతా బట్టబయలు చేశారని విమర్శలు వినిపిస్తున్నాయి. కూరగాయలు, పండ్లు, మాంసం, ఇలా.. అన్నీ రకాల నిత్యవసర సరుకులు కూడా ఒకేచోట విక్రయాలు జరిపేందుకు అప్పటి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తాండూర్ పట్టణం లో సమీకృత మార్కెట్ యార్డు పనులను ప్రారంభించింది. ఉన్న కట్టడాలను కూల్చివేసి 'ఇంటిగ్రేటెడ్ మార్కెట్ యార్డ్ నిర్మాణం ను అసంపూర్తిగానే వదిలివేసారనే విమర్శలు ఉన్నాయి.

## ఎరువుల దుకాణదారులకు ఉచిత ఈ పోస్ యంత్రాల పంపిణీ



**కొడంగల్ మే 17 ప్రజా జ్యోతి న్యూస్ :** డీలర్లు విక్రయించిన సబ్సిడీ ఎరువులు ఎప్పటికప్పుడు రైతుల ఆధార్ ద్వారా ఈ పోస్ యంత్రాలతో నమోదు చేసేందుకు ఎరువుల దుకాణదారులకు కోరమండల్ ప్రతినిధులు బిచ్చల్ శ్రీకాంత్, రమేష్లు ఈ పోస్ యంత్రాలను పంపిణీ చేశారు, కోడంగల్ మండలంలోని పర్సాపూర్ రైతు వేదికలో శనివారం పిఎస్ సిఎస్ చైర్మన్ కటకం శివకుమార్ సమక్షంలో పంపిణీ కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 90 ఈ పోస్ అమ్మకం యంత్రాలను ఎరువుల డీలర్లకు అందించామన్నారు, ఈ యంత్రాలు గతంలో ఉన్న యంత్రాల కంటే అధునాతనమైనవని రైతు సేవలో వాటిని వినియోగించుకోవాలని సూచించారు. ఈ పోస్ యంత్రాలు పంపిణీ చేసిన కోరమండల్ ప్రతినిధులకు ఎరువుల దుకాణదారులు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పర్సాపూర్ ఏఈఓ తదితరులు పాల్గొన్నారు.

## రైతులను నట్టేట ముంచుతున్న ఐకెపి కొనుగోలు కేంద్రాల అక్రమాలు





**పరిగి, మే 17 (ప్రజాజ్యోతి) :**
వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం ముజాహిద్పూర్ గ్రామంలో వడ్లు కొనుగోలు ప్రక్రియలో రైతులు తీవ్ర అన్యాయానికి గురవుతున్నారు అని హ్యూమన్ రైట్స్ పబ్లిక్ ప్రొటెక్షన్ సర్వీస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సయ్యద్ షా మహ్మద్ హుస్సైని ఆరోపించారు. ఒక్కో క్వింటాల్ వడ్లపై అక్రమంగా 5 కిలోల వరకూ తరుగుతుండగా, అధికారుల అనుమతి లేకుండా వడ్లు తూర్పర చేయడం, హమాలీ పేరిట ప్రభుత్వం నిర్ణయించకుండా రూ.35 వసూలు చేస్తూ రైతులను భాధిస్తున్నారని తెలిపారు. వడ్లు కొనుగోలు ప్రక్రియలో తారతమ్యాల వల్ల ఆలస్యం జరుగుతూ, ఇటీవల వర్షాలతో వడ్లు తడిసి పాడవుతున్నాయన్నారు. తూకం విషయంలో అస్పష్టత ఉందని సపిపియం కుల్కచర్ల ఒక గిన్నీ బ్యాగ్ 41.600 నుండి 42 కిలోలుగా తూకం చేస్తున్నామంటూ చెబుతుండగా, డిఎస్ఒ వికారాబాద్ మాత్రం 40.600 కిలోలే ప్రభుత్వం ఆమోదించిన ప్రమాణమని స్పష్టం చేశారని వెల్లడించారు. ఏపిఓ కుల్కచర్ల మేము ఖచ్చితంగా 41కిలోల 600 గ్రాములు తూకం చేస్తాము అని కరాఖండిగా చెప్తున్నారు. ముఖ్యంగా, ఐకెపి తోపాటు పిఏసిఎస్ కేంద్రాలను నడిపే వ్యక్తులు రైస్ మిల్లర్లతో కుమ్మక్కై కమిషన్ల కోసమే వ్యవస్థను దుర్వినియోగం చేస్తున్నారని తెలిపారు. ఎక్కువ తూకం చేయడం ఇది రైతులకు నేరుగా నష్టాన్ని కలిగిస్తూ, మిల్లర్లకు పరోక్షంగా లాభాలు చేకూరుస్తోందని ఆయన ఆరోపించారు. ఇప్పటి వరకూ రైతుల దగ్గర నుంచి ఎక్కువగా ఎన్ని కిలోల వడ్లు తూకం వేసారు ఆ మొత్తాన్ని రైతులకు తిరిగి చెల్లించాలి. ఈ విషయమై హెచ్ ఆర్ పి ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జనగాం వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేస్తామని అన్నారు. ఈ అక్రమాలపై తక్షణ విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకొని, రైతులకు న్యాయం జరగాలని సయ్యద్ షా మహ్మద్ హుస్సైని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## గాజులరామారం హనుమాన్ దేవస్థానంలోని శ్రీ ఆంజనేయ స్వామి పూజలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ మే 17(ప్రజా జ్యోతి) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం పరిధిలోని గాజులరామారం లోని హనుమాన్ దేవస్థానంలో జమాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ కుమారుని హనుమాన్ మాలధారణ సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి శ్రీ శ్రీ ఆంజనేయ స్వామివారి పూజలో పాల్గొన్నారు. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ కుటుంబ సభ్యులతో కలిసి శ్రీ హనుమాన్ మాలధారణలో ఉన్న స్వాములతో కలిసి శ్రీ శ్రీ ఆంజనేయ స్వామి వారికి పాలాభిషేకం,పూలహారాలు స్వాముల భజన మంత్రాల మధ్య శ్రీ ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు చేశారు..ఈ కార్యక్రమంలో హనుమాన్ మాలధారణ స్వాములు,భక్తులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

## కంపు కొడుతున్న మురుగునీటి కాలువలు

- నిండిపోయి పొర్లుతున్న దృశ్యాలు - సన్నగిల్లుతున్న స్థానిక పాలన వ్యవస్థ
- సమీపిస్తున్న వర్షాకాలం భయాందోళనలో పల్లె ప్రజలు







**తాండూర్ మే 17 ప్రజాజ్యోతి :** గ్రామాలలో మురుగునీటి కాలువలు నిండిపోయి ఎక్కడికక్కడ కంపు కొడుతున్న దృశ్యాలు కనిపిస్తున్నాయి. ప్రత్యేక అధికారులు స్థానిక పాలన వ్యవస్థను నడిపించలేని స్థితిలో ఉండటంతో పాటు కార్మికులకు వేతనాలు కూడ ఇవ్వలేని పరిస్థితిలో గ్రామపంచాయతీలు కొనసాగుతున్నాయి. గ్రామ పంచాయతీ బాధ్యతలు తీసుకున్న ప్రత్యేక అధికారులు ఒక్క రోజు కూడా ఆ గ్రామాల స్థితిగతులపై వెళ్లిన పాపాన కనిపించలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. నిధుల కొరతతో మురుగునీటి కాలువలు శుభ్రం చేయక పోవడంతో అవ్వి నిండిపోయి రోడ్ల పైన పొర్లుతున్న దృశ్యాలు కనిపిస్తున్నాయి. సర్పంచుల పదవి కాలము ముగిసి ఏడాదిన్నర కాలం గడుస్తుండటంతో ఆ బాధ్యతలు గ్రామపంచాయతీ కార్యదర్శులపై పడ్డాది. ఏ గ్రామంలో చూసిన అధ్వనస్థితిలో పారిశుధ్యపు వ్యవస్థ కనిపిస్తుంది. రోజు రోజు కు స్థానిక పరిపాలన వ్యవస్థ అధ్వాన స్థితికి పడి పోయిందనే విమర్శలు ఉన్నాయి. తాండూర్ మండలం అల్లాపూర్ గ్రామంలో మురుగు నీటి కాలువలు నిండి పోయి దోమలకు స్థావరాలుగా మారాయి. ప్రస్తుతం వేసవి కాలం కావడంతో మురుగునీటి కాలువలు నిండిపోయి అంతగా ఇబ్బందిగా కనిపించకపోవచ్చు. కాని మరో పక్షం రోజుల్లో వర్షాకాలం ప్రారంభం కానుండటంతో వరద నీటి ఉధృతి కారణంగా మురుగు నీరు అంతా ఇండ్ల మధ్య పారక తప్పదని హెచ్చరిస్తున్నారు. మురుగునీరు పేరకపోవడంతో పందులకు కూడ స్థావరాలుగా మారాయి. ఇలాగే ఉంటే వర్షాకాలంలో ఈగలు, దోమలు అధికంగా కావడం రోగాల బారిన పడక తప్పదని అక్కడి ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు ఈ గ్రామ పంచాయతీకి పూర్తిస్థాయి పంచాయతీ కార్యదర్శి లేకపోవడం కూడ లోటు గా కనిపిస్తుంది. చెత్త తొలగించే ట్రాక్టర్ నిండిపోయి గ్రామపంచాయతీ గా వద్ద నిలిచిపోయిన దృశ్యం కనిపిస్తుంది.

## బెస్ట్ అవైలబుల్ ఒకటవ తరగతి ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానం

**- జిల్లా ఎస్సీ వెల్ఫేర్ అధికారి పి.కమలాకర్ రెడ్డి**



**వికారాబాద్ ప్రతినిధి, మే 17(ప్రజా జ్యోతి) :** వికారాబాద్ జిల్లా లో ఎస్సీ విద్యార్థులకు బెస్ట్ అవైలబుల్ పథకం కింద 2025- 26 విద్యాసంవత్సరానికి ఒకటవ తరగతి ( డే స్కాలర్), ఐదవ తరగతి రెసిడెన్షియల్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ప్రవేశాలు కల్పించుటకు అరత ఉన్న విద్యాసంస్థలు ఈనెల 24 లోపు దరఖాస్తు చేసుకోవాలని షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి పీ కమలాకర్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ గుర్తింపు పొంది ఉండి ఆరేళ్లుగా ఏడవ తరగతిలో, పదవ తరగతిలో 90 శాతం ఉత్తీర్ణత అందులో 50 శాతం ఉత్తీర్ణత కావాలని తెలిపారు. ఇతర వివరాల కొరకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు.

## నిరుపేదల పెన్నిధి... సీఎం సహాయ నిధి

**: మాజీ డిప్యూటీ మేయర్**



**కుత్బుల్లాపూర్ మే 17 (ప్రజా జ్యోతి) :** నిజాంపేట్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మంజూరు చేయించిన 60,000/- & 27,000/- రూపాయల విలువగల "సీఎం సహాయనిధి" కృష్ణ గౌడ్, అర్జ వెంకట శేషమ్మ లబ్ధిదారులకు మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ చేతుల మీదుగా చెక్కును పంపిణీ చేశారు.

## ఇంటర్ సప్లమెంటరీ పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి

- జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ - నిర్వహణపై జిల్లా అధికారులతో సమావేశం
- ఆదివారం కూడా పరీక్ష - జంబ్లింగ్ పద్ధతిలో పరీక్ష
- అరగంట ముందే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలి - ఒకరోజు ముందే పరీక్షా కేంద్రం చిరునామా తెలుసుకొని ఉండాలి



**సంగారెడ్డి, మె 17, ప్రజాజ్యోతి ప్రతినిధి :** ఈ నెల 22 తేదీ నుండి 28 వరకు జరగనున్న ఇంటర్. సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరెట్లోని మినీ సమావేశ మందిరంలో ఇంటర్ మీడియట్ అధికారులు, పోలీస్ శాఖ, రెవెన్యూ శాఖ, వైద్య శాఖ, పోస్టల్ శాఖ, ఇతర సంబందిత శాఖల అధికారులతో ఇంటర్ సప్లమెంటరీ పరీక్షల నిర్వహణపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆయా మండలాలలోని ఇంటర్ పరీక్ష కేంద్రాలు పరీక్షల నిర్వహణకు చేసిన ఏర్పాట్లపై అదనపు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా లో 28 పరీక్షా కెంద్రాలు యెర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్ష కెంద్రా లలొ పరీక్ష నిర్వహణకు తగిన యెర్పాట్లు చేయాలని ఆదేశించారు. పరీక్షలో జంబ్లింగ్ సిస్టం ఉండడంవల్ల పరీక్ష కేంద్రాలను విద్యార్థులు ముందే తెలుసుకోవాలన్నారు. పరీక్షా కేంద్రానికి అరగంట ముందే రావాలన్నారు. ఒకరోజు ముందే పరీక్షా కేంద్రం చిరునామా తెలుసుకొని ఉండాలని విద్యార్థులకు సూచించారు. ఆదివారం కూడా పరీక్షా కేంద్రాల్లో పరీక్షలు జరుగుతాయన్నారు విద్యార్థులు ఈ విషయాన్ని గమనించాలి అన్నారు. పరీక్షా కేంద్రాలలో మొబైల్ ఫోన్లు అనుమతి లేదన్నారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థుల మొబైల్ ఫోన్లో భద్రపరిచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ఇంటర్మీడియట్ అధికారులు, పోలీస్, రెవెన్యూ అధికారులతో నూ, సంబంధిత జిల్లా అధికారులు సమన్వయం చేసుకోవాలన్నారు. ఇన్విజిలేటర్ లకు కూడా సెల్ఫోన్ అనుమతి లేదన్నారు. చీఫ్ సూపర్డెంట్, డిపార్ట్మెంటల్ అధికారులు ఈ విషయంలో గట్టి చర్యలు తీసుకోవాలని సూచించారు. పరీక్షా కేంద్రాలలో సెల్ ఫోన్ వినియోగించినట్లు తెలిస్తే కఠిన చర్యలు తీసుకోనున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. పరీక్షా కేంద్రాలలో మహిళా విద్యార్థులను తనిఖీ చేయడానికి ప్రత్యేక ఎంట్రీ ఏర్పాటు చేయాలన్నారు. సిసి కెమెరాలు నీడలో పరీక్షలు నిర్వహించాలన్నారు. అన్ని పరీక్షా కేంద్రాలకు,విద్యుత్, సానిటేషన్ ఇతర మౌలిక వస్తువులు కల్పించాలన్నారు. పరీక్షా కేంద్రాల్లో మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఇతర అత్యవసర మందులు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ప్రశాంత వాతావరణంలో ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలు జరిగేలా ఇంటర్మీడియట్ విద్యాధికారులు, ఆయా మండల తహసిల్దారులు ఇతర సంబండిత అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు. విద్యార్థులకు సమస్యలు ఎదుర్కాకుండా అవసరమైన అన్ని రకాల చర్యలు చేపట్టాలని ప్రశాంత వాతావరణంలో ఇంటర్ పరీక్షలు జరిగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు అదనపు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో డి ఐ ఇ ఒ గోవింద రావు, సంబందిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు విక్రయించిన వారిపై చట్టరిత్యా చర్యలు

- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్
- రైతును కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది
- జిల్లా ఎస్పీ కే.నారాయణరెడ్డి






**వికారాబాద్ ప్రతినిధి, మే 17(ప్రజా జ్యోతి):** నకిలీ విత్తనాలు, ఏరువులు విక్రయించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ హెచ్చరించారు. శనివారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో వానకాల పంటల సంసిద్ధత సమావేశం జరిగింది. ఈ సందర్భంగా విత్తనాలు, ఎరువుల సరఫరా, లభ్యత, టాస్క్ ఫోర్స్, అంతర్గత బృందాలు, నకిలీ విత్తనాల నిరోధన, నాణ్యత ప్రమాణాలపై వ్యవసాయ శాఖ, పోలీస్ అధికారులతో జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో నకిలీ విత్తనాలు, ఎరువులు విక్రయించకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వ్యవసాయ, పోలీస్ అధికారులు సమన్వయంతో పని చేస్తూ నకిలీ విత్తనాలను అరికట్టడంలో ఎలాంటి ఒత్తిడీలకు లొంగకుండా తమ విధులను నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. జిల్లా సరిహద్దుల్లో కూడా టాస్క్ ఫోర్స్ బృందాలు ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వం వ్యవసాయ రంగానికి వేల కోట్ల రూపాయలు ఖర్చుపెట్టుతుందని దీనికి అనుగుణంగా వ్యవసాయ రంగం వృద్ధిలోకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని కలెక్టర్ తెలిపారు. వ్యవసాయ, పోలీసు అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో ఉన్న 538 ఎరువులు, విత్తనాల విక్రయ దుకాణాలను ఎప్పటికపుడు అధికారులు తనిఖీలు చేపట్టాలని అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. విత్తనాల నాణ్యతను పరిశీలించాలని ఆయన తెలిపారు. జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి మాట్లాడుతూ.. నకిలీ విత్తనాలు విక్రయించిన వారిపై పిడి చట్టమును ప్రయోగించి చర్యలు తీసుకుంటామన్నారు. నకిలీ విత్తనాల వల్ల రైతులు పంటలు కోల్పోవడంతో ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు ఉన్నాయని, రైతులను కాపాడుకోవలసిన బాధ్యత మన అందరిపై ఉందని ఆయన తెలిపారు. నకిలీ విత్తనాలు ఎక్కడైనా విక్రయిస్తున్నట్లు అధికారులు తమ దృష్టికి తీసుకువచ్చినట్లయితే వారిపై వెంటనే చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని ఎస్పీ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డి, డిహెచ్ఎస్ఓ సత్తార్, వ్యవసాయ, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

### బాచుపల్లి మండలం పరిధిలోని నిజాంపేట్ ఎస్సీ కమ్యూనిటీ హాల్లో
## సీపీఐ బాచుపల్లి మండల 4వ మహాసభ జరగనుంది




**కుత్బుల్లాపూర్ మే 17 (ప్రజా జ్యోతి) :** ఈ నెల అనగా మే 18వ తేదీన(ఆదివారం) 10గంటలకు బాచుపల్లి మండలం పరిధిలోని నిజాంపేట్ ఎస్సీ కమ్యూనిటీ హాల్లో సీపీఐ బాచుపల్లి మండల 4వ మహాసభ జరగనుంది. ఈ మహాసభకు ముఖ్య అతిధిగా జకామ్రేడ్ పీ. జె. చంద్ర శేఖర్ రావు (మాజీ ఎమ్మెల్సీ, సీపీఐ పార్టీ ), కామ్రేడ్ ఎండీ. యూసుఫ్ సిపిఐ జాతీయ సమితి సభ్యులు, కామ్రేడ్ కె.ఏసు రత్నం సీపీఐ రాష్ట్ర నాయాకులు, కామ్రేడ్ డీజీ. సాయిలు గౌడ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి, ఇ. ఉమా మహేష్ సీపీఐ మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి, కామ్రేడ్ స్వామి ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు, కామ్రేడ్ వి. శ్రీనివాస్ ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి, కామ్రేడ్ హరినాద్ రావు ఏఐటీయూసీ మున్సిపల్ సంఘం జిల్లా అధ్యక్షులు పాల్గొంటారు.కావున, పార్టీ శాఖ, మండల సభ్యులందరు సమయానుసారం హాజరై మహాసభను విజయవంతం చేయగలరు. విప్లవాభివందనాలతో పాలబిందెల శ్రీనివాస్, సీపీఐ బాచుపల్లి మండల కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ ను సన్మానించిన బీసీ సంఘం నాయకులు

మెట్ పల్లి ప్రతినిధి, మే17, ప్రజా జ్యోతి:

పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర పిల్లల హాస్పిటల్ డాక్టర్ గంగాసాగర్ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సెంట్రల్ అపెక్స్ బాడీకి




నామినేట్ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జాతీయ సెక్రెటరీ జనరల్ అయినా శుభసందర్భంలో డాక్టర్ గంగాసాగర్ ని బీసీ సంఘం ఆధ్వర్యంలో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు దోమకొండ రమేష్ ,డివిజన్ అధ్యక్షులు ఆర్మూర్ రంజిత్ ,ముద్దాం ప్రశాంత్ గౌడ్ ,నవీన్, చరణ్ ,ముజాహిద్దీన్ ,గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

## అంజన్న దర్శనానికి పోటెత్తిన భక్తజనం

### భక్తులకు తప్పని పార్కింగ్ తిప్పలు

మల్యాల (మే 17) ప్రజా జ్యోతి:
ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. శుక్రవారం సాయంత్రం కొండగట్టుకు చేరుకున్న





భక్తులు శనివారం ఉదయం నుండే క్యూ లైన్ లలో స్వామివారి దర్శనానికి బారులు తీరారు. శనివారం కావడం వేసవి సెలవులు ఉండడంతో అధిక సంఖ్యలో భక్తులు స్వామివారి దర్శనానికి రావడంతో ఆలయ పరిసర ప్రాంతాలు కిక్కిరిసిపోయాయి. హనుమాన్ పెద్ద జయంతి సమీపిస్తున్న వేళ ముందుగానే పిల్లాపాపలతో భక్తులు స్వామివారి చేసుకుంటున్నారు. స్వామివారి దర్శించుకోని భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ అర్చకులు స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు.
భక్తులకు తప్పని పార్కింగ్ తిప్పలు అంజన్నను దర్శించుకోవడానికి రాష్ట్రం నలుమూలల నుంచి భక్తులు కొండగట్టు విచ్చేస్తుంటారు. భక్తులు తీసుకువచ్చిన వాహనాలను పార్కింగ్ చేయడానికి కేటాయించిన స్థలం సరిపోక నానా తిప్పలు పడాల్సి వస్తుందని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంజన్న కార్యాలయం ముందుగల స్థలంలో వాహనాల రద్దీ పెరగడంతో వై జంక్షన్ వద్ద వాహనాలు పార్కు చేసి ఆలయం వరకు కాలినడకన నడవాల్సిన పరిస్థితి నెలకొందని భక్తులు తెలిపారు. వృద్ధులు, వికలాంగులకు ప్రత్యేక సదుపాయం కేటాయించకపోవడంతో చెక్ పోస్ట్ వద్ద ఉన్న సిబ్బందితో వచ్చిన భక్తులు వాగ్వాదానికి దిగుతున్నారు. అంజన్న కార్యాలయం ముందున్న కొద్దిపాటి పార్కింగ్ స్థలంలో మాల విరమణ భవనాన్ని నిర్మించ తలపెట్టినందుకే ఈ సమస్య తలెత్తుతున్నట్లు భక్తులు తెలిపారు . ఇకనైనా అధికారులు స్పందించి వచ్చిన భక్తులకు అనువైన పార్కింగ్ స్థలాన్ని ఏర్పాటు చేయాలని, వృద్ధులకు ,వికలాంగుల వాహనాలను ఆలయ సమీపము వరకు అనుమతించాలని ప్రజలు కోరుతున్నారు.

## మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ఉపాధ్యాయ బదిలీలు పదోన్నతులు చేపట్టాలని వినతి పత్రం

### పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ

జగిత్యాల టౌన్,మే 17, (ప్రజాజ్యోతి)
ప్రభుత్వ, పంచాయతీరాజ్ పాఠశాలలలో పదవి విరమణ ద్వారా ఏర్పడిన ప్రధానోపాధ్యాయులు స్కూల్ అసిస్టెంట్ల పోస్టులు ఖాళీగా ఉన్నందున విద్యార్థులకు విద్యాబోధనకు ఆటంకం ఏర్పడకుండా విద్యా



సంవత్సరం ఆరంభానికి ముందే పదోన్నతులు బదిలీలు నిర్వహించాలని రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు బోయిని పెల్లి ఆనందరావు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఏవియన్ రాజు జిల్లా అసోసియేట్ అధ్యక్షులు దన్నపునేని వేణుగోపాలరావు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విద్యాశాఖ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## డబ్బులు ఉన్న లేకున్న తల తాకట్టు పెట్టీ అయినా ఇల్లు కట్టుకుందాం అనే వారికి ఇళ్లు కట్టించే బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుంది-రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

ధర్మపురి (మే 17)ప్రజా జ్యోతి :
ప్రతి ఒక్కరికీ చుట్టంల ఉండే చట్టం భూ భారతి చట్టం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి నూతన రెవెన్యూ చట్టం అమలులో బాగంగా జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గంలోని బుగ్గారం మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిన నేపథ్యంలో శనివారం రోజున బుగ్గారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో నిర్వహించిన భూ భారతి సదస్సు కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ తో కలిసి ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ,ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ,జిల్లా కలెక్టర్,జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులు నుండి ఇట్టి చట్టం పైన ఉన్న సందేహాలను,సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకొని అట్టి ప్రశ్నలకు మంత్రి సమాధానం ఇచ్చారు. అనంతరం ఇట్టి చట్టం కింద పరిష్కరించిన పలు సమస్యలకు సంబంధిచిన ప్రొసీడింగ్స్ కాపీలను దరఖాస్తుదారుల అందజేసారు. ఈ సందర్భంగా విప్ లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ఖమ్మం గడ్డపైన అప్పటి ప్రభుత్వం మీద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన శ్రీనివాస్ రెడ్డి నిర్వహించిన సభ తర్వాత కాంగ్రెస్ పార్టీలో నూతన ఉత్సాహం రావడం జరిగిందనీ,ఎన్నికల్లో గెలిచిన ఓడిన నిరంతరం ప్రజల మధ్య ఉండటం జరిగిందని,ఒక దళిత వర్గం నుండి జిల్లా పరిషత్ అధ్యక్షుడిగా ఎస్సీ కార్పరేషన్ చైర్మన్గా ఎమ్మెల్యేగా,విప్ గా ఈ హోదాలో కొనసాగడం జరుగుతుందని,ఇటీవల గోదావరిలో నీటి మట్టం తక్కువ ఉన్నందున గోదావరిలో నీటిని విడుదల చేయాలని సీఎం దృష్టికి, మంత్రి ఉత్తం దృష్టికి తీసుకెళ్లిన వెంటనే వారు స్పందించి ఇరిగేషన్ అధికారులతో కలిసి సమావేశం నిర్వహించి జీవన్ రెడ్డి తో కలిసి వెళ్ళి నీటిని విడుదల చేయించడం జరిగిందని,లిఫ్ట్ ల మీద అదరపడి సాగు చేసుకునే రైతాంగానికి మేలు జరిగే విధానంగా వాటిని మరమ్మతులు చేయించి వాటి నిర్వహణ కూడా ప్రభుత్వమే నిర్వహించే బాధ్యత తీసుకోవాలని ఉత్తం కుమార్ రెడ్డి ని కోరడం జరిగిందనీ,తలపున గోదావరి ఉన్న ధర్మపురి ప్రాంతానికి నీటిని అందించకుండా అదనపు టీఎంసీ పేరిట వెల్గటూర్ మండలానికి చెందిన ఎంతో విలువ గల రైతుల భూములను లాకున్న అప్పటి మంత్రి కొప్పుల ఈశ్వర్ కనీసం పట్టించుకోలేదనీ,ధర్మపురి ప్రాంతానికి సంబంధించి 6 మండలాలు ఉంటాయని,ఇక్కడ రెవెన్యూ పరంగా కొంత ఇబ్బందులు ఉన్నాయని,కావున రెవెన్యూ డివిజన్ ఏర్పాటూ చేయాలని,అదే విధంగా సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని కూడా ధర్మపురిలో ఏర్పాటు చేయాలని కోరుతున్నట్లు తెలిపారు.
మంత్రి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ చాలా సుదీర్ఘమైన కష్ట నష్టలు ఎదుర్కొని ఎటువంటి ఇబ్బందులు ఉన్న కష్టాన్ని దిగమింగుకొని,మంత్రి హోదాలో కొప్పుల ఈశ్వర్ ఉన్న కూడా లక్ష్మణ్ కుమార్ నీ ప్రజలు గెలిపించుకోవడం జరిగిందనీ,దొర మధ్య ఒక నలుగురు కలిసి రూపించింది ధరణి ఐతే ప్రజలతో,అధికారులతో చర్చించి అద్భుతంగా రూపించిందింది భూ భారతి చట్టం అని,ప్రతి ఒక్కరికీ చుట్టంల ఉండే చట్టం భూ భారతి చట్టమని,మొదటి సారిగా రెవెన్యూ అధికారులను ప్రజల వద్దకే పంపి భూ సమాస్యలను పరిష్కరించడం జరుగుతుందని,ఏ అధికారులైన ఉద్దేశ పూర్వకంగా తప్పు చేస్తే వారి పైన చట్ట పరంగా చర్యలు తీసుకునే విదంగా చట్టంలో పొందు పర్చడం జరిగిందని,గత ప్రభుత్వంలో సదా బైనామలు ఉన్న వారు దరఖాస్తు చేసుకోవచ్చు అని ప్రచారం చేశారు కానీ,అది ఆచరణలో అమలు కాలేదని,ధరణి కారణంగా జరిగిన పొరపాట్లను తిరిగి పరిష్కరించే విధంగా ఈ పోర్టల్ను ఏర్పాటు చేయడం జరిగిందనీ,మీకు సంబంధించి ఏటువంటి తప్పు జరిగిన దాన్ని మీ పై అధికారికి దరఖాస్తు చేసుకొనే అవకాశం ఇవ్వడం జరిగిందనీ,ఏ రైతు అన్న స్వచ్ఛందగా





సర్వే చేయించుకున్న అట్టి మ్యాప్ ను కూడా పాస్ బుక్కులో నమోదు చేయడం జరుగుతుందనీ,దీని గురించి ప్రత్యేకంగా 6 వేల మంది సర్వేయర్లకు లైసెన్స్ ఇచ్చి నియమించడం జరుగుతుందనీ,గతంలో వంశ పరాపర్యంగా వచ్చిన భూమిని మ్యుటేషన్ చేసుకునేందుకు 30 రోజులు గడువును ఇచ్చి మ్యుటేషన్ ఇవ్వడం జరుగుతుందనీ,ప్రభుత్వ భూములను కబ్జాదారుల ఇవ్వకుండా అధికారులు పనిచేయాలని ఆదేశిస్తున్నామని,రైతులు ఏదైనా ఆవసరం కోసం వస్తే అధికారులు చిదరించుకోకుండా అట్టి సమస్యలను పరిష్కరించాలని,ఎండపెల్లి ఎమ్మార్వో ఆఫీస్ కు పక్క భవనం లేదని తన దృష్టికి తీసుకురావడం జరిగిందని దాని శాంక్షన్ చేస్తున్నామని,అందరి అభిప్రాయాలకు అనుగుణంగా ఒక్క రెవెన్యూ డివిజన్ ప్రభుత్వం నుండి మంజూరు చేస్తే అది ధర్మపురికి వచ్చే విధంగా తాను చూస్తాననీ,సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని కూడా ధర్మపురిలో ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని,రేవంత్ రెడ్డి సూచన మేరకు ఈ చట్టాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లలని,పేదవారికి ఇచ్చిన హామీలను ముందు నెరవేర్చే విధంగా ముందుకు వెళ్లడం జరుగుతుందనీ,డబ్బులు ఉన్న లేకున్న తల తాకట్టు పెట్టీ అయినా ఇల్లు కట్టుకుందాం అనే వారికి ఇళ్లు కట్టించే బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే హమాలీల సమస్యలు పరిష్కరించాలని దక్షిణమధ్య రైల్వే జిఎంకు వినతి...

కరీంనగర్ బ్యూరో, మే 17, (ప్రజాజ్యోతి)
కేంద్ర ప్రభుత్వం అమృత భారత స్టేషన్లో భాగంగా కరీంనగర్ రైల్వే



స్టేషన్ లో 26 కోట్ల 60 లక్షల రూపాయల నిధులతో చేపట్టిన అభివృద్ధి , రైల్వే స్టేషన్ ఆధునీకరణ పనులు పూర్తయిన సందర్భంగా, ఈనెల 22వ తేదీన భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వర్చువల్ గా న్యూఢిల్లీ నుండి రైల్వే స్టేషన్ ప్రారంభిస్తున్న నేపథ్యంలో దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ శనివారం రోజున కరీంనగర్ రైల్వే స్టేషన్ ను సందర్శించారు. ఈ సందర్భంగా స్థానిక బిజెపిమాజీ కార్పొరేటర్ కో లగని శ్రీనివాస్ రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్ సుమర్యాదపూర్వకంగా కలిసి, పలు సమస్యలపై వినతి పత్రం సమర్పించారు. ప్రధానంగా రైల్వే హమాలి కార్మిక సంఘం సభ్యుల సమస్యలను జిఎం దృష్టికి కోలగని శ్రీనివాస్ తీసుకువెళ్లారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైల్వే స్టేషన్ ఆధునీకరణ పనులు పూర్తిస్థాయిలో పూర్తయ్యాయని , ఈనెల 22న ప్రధాని మోదీ వర్చువల్ గా ప్రారంభించే అమృత్ భారత రైల్వే స్టేషన్ లలో కరీంనగర్ రైల్వే స్టేషన్ ను కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ ప్రారంభిస్తారని తెలిపారు. రైల్వే జీఎం దృష్టికి తీసుకు వెళ్లిన సమస్యలపై సానుకూలంగా స్పందించారని, పరిష్కరించడానికి తగిన కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు కోలగని శ్రీనివాస్ తెలిపారు. ముఖ్యంగా రైల్వే స్టేషన్ వద్ద డ్రైనేజీ సమస్య పరిష్కారం కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ కోసం చొరవ తీసుకొని , రెండు కోట్ల నిధులు మంజూరు చేయించి నూతన డ్రైనేజీ నిర్మాణం చేపట్టినందుకు, 35 ఏళ్లుగా పరిష్కారం కానీ డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపెట్టిన కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ కి తీగలగుట్టపల్లి డివిజన్ పక్షాన, చంద్రపూర్ కాలనీ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.

## దళితుడిని చితకబాదిన ఎస్ఐ భార్గవ్ సస్పెండ్ చేయాలి

### - టిపిసిసి ఎస్సి డిపార్ట్మెంట్ అట్రాసిటీ రాష్ట్ర ఇంచార్జి తిప్పారపు సంపత్

సైదాపూర్, మే 17, ప్రజా జ్యోతి :

దళిత యువకుని పై దాడి చేసి గాయపరిచిన సైదాపూర్ ట్రైనింగ్ ఎస్సై భార్గవ్ పై చర్యలు తీసుకోవాలని టిపిసిసి ఎస్సి డిపార్ట్మెంట్ అట్రాసిటీ రాష్ట్ర ఇంచార్జి తిప్పారపు సంపత్ డిమాండ్ చేశారు. సైదాపూర్ మండలం గొల్లగూడెం గ్రామనికి చెందిన దళిత యువకుడు బత్తుల మహేందర్ ను సైదాపూర్ ట్రైనింగ్ ఎస్సై భార్గవ్ దాడి చేసి గాయపరిచారు. శనివారం గొల్లపల్లిలోని మహేందర్ ఇంటి వద్ద తిప్పారపు సంపత్ పరమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సైదాపూర్ ట్రైనింగ్ ఎస్సై భార్గవ్ ఒక అమాయక దళితుడిపై సైకోగా ప్రవర్తించి విపరీతంగా కొట్టాడని ఆయన తెలిపారు. గత నాలుగు రోజుల క్రితం సైదాపూర్ మండల కేంద్రంలో డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తుండగా అటువైపుగా బైక్ పై వచ్చిన మహేందర్ ను ఆపారు. అదే సమయంలో మహేందర్ కు ఫోన్ రావడంతో ఫోన్ మాట్లాడుతుండగా నేను మాట్లాడుతుండగా ఫ ఫోన్లో మాట్లాడుతావా అంటూ ట్రైనింగ్ ఎస్సై భార్గవ్, సిబ్బంది మహేందర్ ను కులం పేరుతో దూషిస్తూ తీవ్రంగా కొట్టారని ఆయన తెలిపారు. పోలీసులు మహేందర్



ను కొట్టడం వల్ల రెండు చల్లలో కర్ణభేరి పగిలినట్లు పోలీసుల తెలిపారని మహేందర్ తెలిపారు. మహేందర్ ను కొట్టిన ఎస్సై భార్గవ్ తో పాటు సిబ్బందిపై చర్యలు తీసుకొని వెంటనే సస్పెండ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే ట్రైనింగ్ ఎస్సై పై అట్రాసిటీ కేసు నమోదు చేయాలని అన్నారు. దళితులపై ఇలాంటి చర్యలు పునరావృతం కాకూడదంటే ట్రైనింగ్ ఎస్సై భార్గవ్పై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన పోలీస్ అధికారులను కోరారు. ఈ ఘటనపై పోలీస్ ఉన్నతాధికారులతో విచారణ చేసి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు రుద్రారపు రామచంద్రం మాదిగ, ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు తునికి వసంత్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కదిరె రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ దంపతుల పెళ్లి రోజు వేడుకలు

జమ్మికుంట, మే17( ప్రజాజ్యోతి ):



పిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ దంపతుల పెళ్లిరోజు వేడుకలు జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఉప్పల సాంబశివరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి హాజరైన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు మాట్లాడుతూ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శాసనమండలి సభ్యులు మహేష్ కుమార్ గౌడ్ కార్యకర్త నుండి మొదలైన తన రాజకీయ ప్రస్థానం తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షునిగా శాసనమండలి సభ్యునిగా కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమైతుందని ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే శ్రీమతి సోనియా గాంధీ రాహుల్ గాంధీ ఏఐసిసి పెద్దలు గొప్పగా అవకాశాన్ని కల్పించారని అన్నారు.. ఈ కార్యక్రమంలో జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎగ్గేటి సదానందం, మ్యాకమల్ల అశోక్, కాయిత లింగారెడ్డి, బండి కుమారస్వామి, పల్లకొండ సదానందం, యువజన కాంగ్రెస్ మడిపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు రామిడి సూర్యతేజారెడ్డి, యువజన కాంగ్రెస్ మడిపల్లి గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు ల్యాదల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు..ఖ

## 22న బాలబాలికల జూనియర్స్ హ్యాండ్బాల్ సెలెక్షన్స్

కరీంనగర్ టౌన్,మే 17,ప్రజాజ్యోతి:
ఈ నెల 22న కొత్తపల్లిలోని అకాడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్ లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా హ్యాండ్బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా స్థాయి అండర్19 ఇయర్స్ జూనియర్స్ బాలబాలికల సెలెక్షన్స్ ట్రైల్స్ నిర్వహించడం జరుగుతుందని కరీంనగర్ జిల్లా హ్యాండ్బాల్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు వీర్ల వెంకటేశ్వర్ రావు,బాసరవేణి లక్ష్మణ్ శనివారం ఒక ప్రకటన లో తెలిపారు. ఎంపిక పోటీలలో పాల్గొనే క్రీడాకారులు డేట్ అఫ్ బర్త్ సర్టిఫికెట్,పదవ తరగతి మెమో,ఒరిజినల్ ఆధార్ కార్డు తీసుకొని 22 సాయంత్రం 3గంటలకు సంయుక్త కార్యదర్శి ఎన్ ప్రభాకర్,పిఈటి శ్రీధర్ లకు రిపోర్ట్ చేయాలని తెలిపారు,ఈ పోటీలలో ఎంపికైనా క్రీడాకారులు ఈనెల 28 నుండి 30 వరకు నల్గొండ జిల్లా నక్రీకల్ లో జరిగే రాష్ట్ర స్థాయి హ్యాండ్బాల్ పోటీలలో పాల్గొనడం జరరుగుతుందన్నారు,మరిన్ని వివరాలకు 9441925807,8978995730 ఫోన్ నంబర్స్ ను సంప్రదించలన్నారు,

## 22న బాలబాలికల జూనియర్స్ హ్యాండ్బాల్ సెలెక్షన్స్

కరీంనగర్ టౌన్,మే 17,ప్రజాజ్యోతి:
ఈ నెల 22న కొత్తపల్లిలోని అకాడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్ లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా హ్యాండ్బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా స్థాయి అండర్19 ఇయర్స్ జూనియర్స్ బాలబాలికల



సెలెక్షన్స్ ట్రైల్స్ నిర్వహించడం జరుగుతుందని కరీంనగర్ జిల్లా హ్యాండ్బాల్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు వీర్ల వెంకటేశ్వర్ రావు,బాసరవేణి లక్ష్మణ్ శనివారం ఒక ప్రకటన లో తెలిపారు. ఎంపిక పోటీలలో పాల్గొనే క్రీడాకారులు డేట్ అఫ్ బర్త్ సర్టిఫికెట్,పదవ తరగతి మెమో,ఒరిజినల్ ఆధార్ కార్డు తీసుకొని 22 సాయంత్రం 3గంటలకు సంయుక్త కార్యదర్శి ఎన్ ప్రభాకర్,పిఈటి శ్రీధర్ లకు రిపోర్ట్ చేయాలని తెలిపారు,ఈ పోటీలలో ఎంపికైనా క్రీడాకారులు ఈనెల 28 నుండి 30 వరకు నల్గొండ జిల్లా నక్రీకల్ లో జరిగే రాష్ట్ర స్థాయి హ్యాండ్బాల్ పోటీలలో పాల్గొనడం జరరుగుతుందన్నారు,మరిన్ని వివరాలకు 9441925807,8978995730 ఫోన్ నంబర్స్ ను సంప్రదించలన్నారు,

## కేపీఎల్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన ఎస్సై రాహుల్ రెడ్డి

కొనరావుపేట:మే.17(ప్రజా జ్యోతి)
యువత గంజాయి కి అలవాటు పడకుండా క్రీడల్లో రాణించాలని మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని కొనరావుపేట ఎస్సై రాహుల్ రెడ్డి అన్నారు మండలంలోని నిజామాబాద్ గ్రామంలో కేపీఎల్ క్రికెట్ మండల స్థాయి టోర్నమెంట్ ను ప్రారంభించారు ఈ సందర్భంగా బావుసాయిపేట మాజీ సర్పంచ్ కేంద గంగాధర్ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని శరీర ధృడాన్ని కలిగిస్తాయని తెలిపారు ఇందులో మండలంలోని అన్ని గ్రామాల ప్లేయర్స్ కలిసి 10 జట్లుగా ఏర్పాటు చేయడం జరిగిందనీ ప్రతి టీం లో అన్ని గ్రామాల క్రీడాకారులు ఉండేలా టీం ను రూపొందించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి మాజీ సర్పంచులు మల్యాల దేవయ్య శ్రీనివాస్ బాపూ రెడ్డి మహేందర్ లక్ష్మణ్ మల్లేశం జగన్ టోర్నమెంట్ నిర్వాహకులు వెంకన్న క్రీడాకారులు పాల్గొన్నారు



# పశువుల అక్రమ రవాణా జరిగితే పోలీసులకు సమాచారం ఇవ్వండి

## ఏ సంస్థలు,కార్యకర్తలు వాహనాలను స్వయంగా అడ్డుకోవద్దు

## ఎవరైనా నిబంధనలను ఉల్లంఘిస్తే చట్టపరమైన కఠిన చర్యలు

## పోలీస్ కమిషనర్ సునీల్ దత్



ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి: స్థానిక పశువుల అక్రమ రవాణా జరుగుతున్నట్లు సమాచారం వుంటే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని, ఏ సంస్థలు/కార్యకర్తలు/ఇతరులు ఎవరైనా చట్టాన్ని అతిక్రమించి వాహనాలను స్వయంగా అడ్డుకుంటే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. పశువుల రవాణా విషయంలో వివాదాలు తలెత్తకుండా ఇప్పటికే ఏడు చెక్ పోస్టుల ద్వారా పకడ్బంది చర్యలు తీసుకోవడం జరిగిందని, చట్టవిరుద్ధంగా ఆవులు, దూడలను రవాణా చేసేవారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు ఆదేశించామని తెలిపారు. పశువులను రవాణాచేసే ప్రతి వాహనానికి తగు నిర్ధారిత ప్రమాణిక పత్రాలు (వాలిడ్ డాక్యుమెంట్స్) నియమ, నిబంధనలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నట్లు స్పష్టం చేశారు. అక్రమ రవాణానియంత్రించేందుకు నిఘా విభాగం అప్రమత్తంగా వుంటుందని, చెక్ పోస్టుల తనిఖీలే కాకుండా జిల్లా కేంద్రంలో సైతం ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తారని అన్నారు. ఎవరైనా అక్రమ రవాణా చేస్తూ పట్టుబడితే వారివాహనాలు సీజ్ చేస్తారని పెర్కొన్నారు.బక్రీద్ పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా జరుపుకునేలా అవసరమైన చోట్ల కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

# రైతు పండించిన కూరగాయలు నేరుగా మార్కెట్లోకి ..

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

మంత్రి తుమ్మల ఆలోచన మేరకు రైతుల కోసం ఒక మార్కెట్ కావాలని భక్త



రామదాసు కలక్షేత్రం పక్కన ఇంతకుముందు ఉన్న పాత మార్కెట్ ని పున ప్రారంభించడం జరిగింది. రైతు పండించిన కూరగాయలను రైతే మార్కెట్ కి తెస్తాడు. రైతుకు ప్రజలకి మధ్యవర్తి లేకుండా నేరుగా రైతు మార్కెట్లో తానే అమ్మటం జరుగుతుంది. దీనిని ప్రజలందరూ గమనించి ఎక్కడబడితే అక్కడ కూరగాయలు కొనకుండా రైతు బజార్ మార్కెట్ కి వచ్చి కూరగాయల కొనాలని రైతు మార్కెట్లోనే రైతులు కోరుచున్నారు అలా కొనటం వలన రైతులకి, ప్రజలకి మంచి ఉపయోగ కరంగా ఉంటుందని రైతు ఉద్దేశం. రైతు మార్కెట్లోకి వచ్చే కూరగాయలు తాజా కూరగాయలు, రేట్లు తేడా లేకుండా మార్కెట్ బోర్డులో ఏ విధంగా రాస్తే ఆ విధంగా అమ్మడం జరుగుతుంది.అలాకాకుండా ఎవరిష్టానుసారంగా అమ్మితే అలా అమ్మిన రైతుని రైతు బజార్ నుంచి తొలగిస్తారు. ఇది గమనించి రైతు బజార్ మార్కెట్ లోనే ప్రజల కోరగాయలు కొనాలని రైతులు కోరుకుంటున్నారు.

# ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ

## 60 వ రోజు ప్రయాణికులకు,ఆర్టీసీ సిబ్బందికి మజ్జిగ పంపిణీ

కల్లూరు మే 17(ప్రజా జ్యోతి): సత్తుపల్లి ఆర్టీసీ విలేజ్ బస్ ఆఫీసర్ కిన్నెర ఆనందరావు-పుష్పలత దంపతులు వివాహ వార్షికోత్సవం సందర్భంగా శనివారం





కల్లూరు ప్రభుత్వ వైద్యశాలలో వైద్యాధికారి నవ్య కాంత్ ఆధ్వర్యంలో రోగులకు పండ్లు,బ్రెడ్లు పంపిణీ చేశారు. కల్లూరు లైన్స్ క్లబ్ సెక్రటరీగా ఎన్నికైన కిన్నెర ఆనందరావు లైన్స్ క్లబ్ సభ్యుల సమక్షంలో రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేయడం హర్షనీయమని డాక్టర్ నవ్య కాంత్ ఈ సందర్భంగా అన్నారు.లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ చలువాది నగేష్ కుమార్ మాట్లాడుతూ సేవా రంగంలో ముందున్న ఆర్టీసీ ఆనంద్ సేవలు అభినందనీ,వారి దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము అని అన్నారు.అనంతరం వేసవిలో వడదెబ్బ నుండి ఉపశమనం కల్పించాలి అనే సంకల్పంతో ఆర్టీసీ సిబ్బందికి ప్రయాణికులకు కల్లూరు బస్టాండులో 60వ రోజు ఉచితంగా మజ్జిగ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ రీజన్ చైర్మన్ చలువాది నగేష్ కుమార్, కల్లూరు మండల లయన్స్ క్లబ్ ట్రెజరర్ దారా శ్రీను,మాజీ అధ్యక్షులు నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

# చిట్టెమ్మ మృతికి ఎమ్మెల్యే మట్టా నివాళి

సత్తుపల్లి, మే17(ప్రజాజ్యోతి): పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త కొత్తూరు రాజేష్ వారి మాతృమూర్తి చిట్టెమ్మ అనారోగ్యం తో శనివారం మృతి చెందినారు.ఆమె మరణ వార్త తెలుసుకున్న సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ వారి స్వగృహానికి వెళ్లి మృత దేహానికి పూల మాలలు వేసి నివాళి అర్పించారు.మృతికి గల కారణాలు తెలుసుకొని కుటుంబ సభ్యులకు సంతాపం, సానుభూతి వ్యక్తం చేశారు.నివాళులు అర్పించిన వారిలో కొత్తూరు ప్రభాకర్ రావు,కమల్ పాషా,రాజా, పి ఎల్ ప్రసాద్, గొర్లమారి రామ్మోహన్ రెడ్డి తదితరులు ఉన్నారు.



# టీడిపి మండల కమిటి ఎన్నికపై కుదరని ఏకాభిప్రాయం

## అధ్యక్ష పదవికి ముగ్గురు.. కార్యదర్శికి ఏడుగురు పోటీ

## గ్రామ కమిటీల అభిప్రాయ సేకరణ చేసిన పరిశీలకులు

నేలకొండపల్లి, మే 17,ప్రజాజ్యోతి: తెలుగుదేశం పార్టీ మండల కమిటి ఎన్నిక పై నాయకుల మధ్య



ఏకాభిప్రాయం కుదరలేదు. దీంతో గ్రామ కమిటీల వారీగా అభిప్రాయ సేకరణ చేసి...జిల్లా కమిటి కి పంపించారు... ఈ సారి బీసీలకు ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని రామాలయంలో శనివారం మండల కమిటి ఎన్నిక పై ప్రత్యేక సమావేశం. ను నిర్వహించారు. పరిశీలకులు గా యం. అప్పారావు సమక్షంలో ఎన్నిక పై చర్చ నిర్వహించారు. అధ్యక్ష పదవి ఎన్నిక పై ఏకాభిప్రాయం కు రావాలని పరిశీలకులు సూచించారు. కానీ నాయకుల మధ్య సమన్వయం లేక నూక హనుమంతరావు, సీతారాంబాబు, ఎన్.మల్లయ్య లు పోటీ పడ్డారు. అదే విధంగా ప్రధాన కార్యదర్శి పదవి కి వివిధ గ్రామాలకు చెందిన నాయకులు గుండు శ్రీను, టి. నాగేశ్వరరావు, వి.హనుమంతరావు, వీరస్వామి, కారంగుల వీరబాబు, అడపాల రవీందర్, జీ. ప్రసాద్ లు పోటీ పడ్డారు. పోటీ తీవ్రంగా ఉండటంతో పరిశీలకులు గ్రామ కమిటీల వారీగా అభిప్రాయ సేకరణ చేశారు. కాగా ఈ సమావేశంలో ఈ సారి మండల అధ్యక్ష పదవీ ని బీసీ సామాజిక వర్గం కు కేటాయించాలని రాష్ట్ర నాయకులు నూక హనుమంతరావు, మల్లయ్య లు డిమాండ్ చేశారు. నాయకుల మధ్య ఏకాభిప్రాయం లేకపోవటంతో అభిప్రాయ సేకరణ ను జిల్లా కమిటి కి ఇవ్వనున్నట్లు పరిశీలకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తీగ వెంకటేశ్వర్లు, మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ సూరపనేని రామకృష్ణ. నాయకులు కరుణాకర్, గడుపూడి వెంకటేశ్వర్లు, పావులూరి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


# నేడే ఉచిత మెగా వైద్య శిబిరం ప్రారంభం

నెలకొండపల్లి, మే 17,ప్రజా జ్యోతి: నేడుస్థానిక సిపిఐ(ఎం) కార్యాలయం రావెళ్ల సత్యనారాయణ భవనంలో నూతక్కి గంగాధర్ రావు ఫౌండేషన్ (ఎన్జీఆర్) ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఎన్జీఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఏటుకూరి రామారావు తెలిపారు. శనివారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. మారుతున్న జీవనశైలి ఆహార అలవాట్ల వలన ప్రజలు వివిధ రకాల అనారోగ్య సమస్యలకు గురవుతున్నారన్నారు. యుక్త వయసు నుండి బీపీ, షుగర్, థైరాయిడ్, జీర్ణకోశ వ్యాధులు, గుండె జబ్బులు, కిడ్నీ వ్యాధులు, మోకాళ్ళ నొప్పులతో పాటు ఇంకా అనేక రకాల వ్యాధులు సంక్రమిస్తున్నాయన్నారు. చిన్న సన్నకారు రైతులు, వ్యవసాయ కార్మికులు, చేతివృత్తులు, చిరు వ్యాపారం చేసుకుని జీవించే సామాన్య ప్రజానీకానికి వ్యాధులు సంక్రమించిన ఎడల వైద్య ఖర్చులు భరించడం చాలా కష్టతరంగా మారిందన్నారు. ఈ నేపథ్యంలో సమాజమే దేవాలయంగా ప్రజలే దేవుళ్ళుగా భావించి సామాజిక సేవా భావంతో నిరంతరం రాజకీయాలకతీతంగా కష్టజీవులు, చిన్న సన్నకారు రైతుల పక్షాన జీవితాంతం కృషిచేసిన అమరజీవి నూతక్కి గంగాధరరావు పేరుతో ఫౌండేషన్ ఏర్పాటు చేసి ఉచితంగా వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. గత 29 నెలలుగా నేలకొండపల్లిలోని సిపిఐ(ఎం) కార్యాలయంలో ప్రతి నెల రెండవ ఆదివారం వైద్య నిపుణులచే ఉచిత వైద్య సేవలు అందించడంతోపాటు బీపీ, షుగర్, గ్యాస్, బ్లడ్ క్యాన్సర్ లకు సంబంధించిన మందులు నెలకి సరిపడా కేవలం 100 రూపాయలకే అందజేస్తున్నట్లు తెలిపారు. వీటితోపాటు ప్రతి నెల ఉచిత కంటి వైద్య పరీక్షలు కూడా నిర్వహిస్తున్నామన్నారు. 2023 ఆగస్టు 27, 28 తేదీలలో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల యందు ఎన్జీఆర్ ఫౌండేషన్, భక్త రామదాసు సర్వీస్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో అమెరికన్ బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి వారి సహకారంతో 374 మందికి క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్ లు చేయించడం జరిగిందన్నారు. 2024 ఫిబ్రవరి 18వ తేదీన 9 మంది సూపర్ స్పెషలిస్ట్ డాక్టర్లచే మెగా వైద్య శిబిరం నిర్వహించి 380 మందికి వైద్య సేవలు అందించామన్నారు. 2024 ఆగస్టు 31వ తేదీన స్థానిక సిపిఐ(ఎం) కార్యాలయంలో కాకతీయ కమ్యూనిటీ ఫౌండేషన్ హైదరాబాద్, ఎన్నారై పేరెంట్స్ అసోసియేషన్ ఖమ్మం వారి సహకారంతో నూతక్కి గంగాధర్ రావు ఫౌండేషన్, భక్త రామదాసు సర్వీస్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో బసవతారకం హిందూ అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ వారిచే 180 మందికి క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్ చేయించడం జరిగిందన్నారు. గత 28 నెలలుగా నిర్వహిస్తున్న వైద్య శిబిరాలలో వచ్చిన అనుభవాలు, డాక్టర్లు చేసిన సూచనలతో సూపర్ స్పెషలిస్ట్ డాక్టర్లచే ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేయుటకు నిర్ణయించామన్నారు. ఈ మెగా వైద్య శిబిరంలో నేలకొండపల్లి



మండలంతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు అత్యధిక సంఖ్యలో హాజరై వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ వైద్య శిబిరాన్ని ప్రముఖ న్యాయవాది, తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు కొల్లి సత్యనారాయణ ప్రారంభిస్తారన్నారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ ఏటుకూరి రామారావు ఎంబిబిఎస్, సీనియర్ కన్సల్టెంట్ ఫిజీషియన్, డాక్టర్ లింగా సాయిభార్గవ్ ఎండి, డిఎం కార్డియాలజీ, డాక్టర్ మురుకొండ వినోద్ బాబుహోఎండి, డిఎం, నెఫ్రాలజీ, డాక్టర్ దొంతల అభిషేక్ ఎమ్మెస్, ఎంసిహెచ్, న్యూరాలజీ, (గోల్డ్ మెడలిస్ట్), డాక్టర్ బుగ్గవీటి గౌతమ్ ఎంబిబిఎస్, ఎంఎస్, ఆర్థోపెడిక్, డాక్టర్ పి చంద్రశేఖర్ ఎంబిబిఎస్, ఎంఎస్, జనరల్ సర్జరీ అండ్ లాప్రోస్కోపిక్, డాక్టర్ గుడిపూడి రాజేష్, ఈఎన్టి (చెవి ముక్కు గొంతు ప్రత్యేక వైద్య నిపుణులు), డాక్టర్ కొల్లి అనుదీప్ ఎంబిబిఎస్, ఎండి, కన్సల్టెంట్ ఫిజీషియన్, డాక్టర్ కురెల్లి పవన్ కళ్యాణ్ ఎంబిబిఎస్, పాల్గొని ప్రజలకు వైద్య సేవలు అందిస్తారన్నారు. మరిన్ని వివరాలకు 9490098225, 9030897480, 9949592544, 9110 364581 నంబర్లను సంప్రదించాలన్నారు. ఈ సమావేశంలో ఎన్జీఆర్ ఫౌండేషన్ కార్యదర్శి కె.వి.రామిరెడ్డి, గుడవర్తి నాగేశ్వరరావు, కట్టెకోల వెంకటేశ్వర్లు, పగిడికత్తుల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో సొసైటీ అధ్యక్షుడు మామిళ్ళపల్లి మృతి



సత్తుపల్లి, మే17(ప్రజాజ్యోతి): మండల పరిధి లోని కిష్టారం గ్రామానికి చెందిన మామిళ్ళపల్లి కృష్ణయ్య సొసైటీ అధ్యక్షుడు అనారోగ్యం తో శనివారం హైదరాబాద్ లో మృతి చెందినారు.ఆయన ఎన్నో పదవులు చేసి,ఎంతో మంది రైతులకు మేలు చేసిన వ్యక్తి,అతని మృతి పట్ల పలువురు సొసైటీ అధ్యక్షులు తుమ్మూరి శ్రీరామ్ ప్రసాద్,చిలుకుర్తికృష్ణ మూర్తి,సొసైటీ సీఈఓ వినయ్ కుమార్ సిబ్బంది, పలువురు ప్రముఖులు ఆయన మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు.

# మోడెం వంశీని అభినందించిన భద్రాచలం ప్రధమ శ్రేణి న్యాయమూర్తి

భద్రాచలం టౌన్, మే 17, ప్రజాజ్యోతి : ఉత్తరాఖండ్ లోని డెహ్రాడూన్ లో జరిగిన ఏషియన్ పవర్ లిఫ్టింగ్ పోటీలలో బంగారు పతకాలు సాధించినందుకు భద్రాచలం సిటీ స్టైల్



జిమ్ కు చెందిన క్రీడాకారుడు మోడెం వంశి ని భద్రాచలం ప్రధమ శ్రేణి న్యాయమూర్తి శివ నాయక్ అభినందించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలలో బంగారు పతకాలు సాధించి భారతదేశము ఖ్యాతిని వినువీధులలో, ప్రకాశింప చేసిన, ఆదివాసి జాతి రత్నం, మోడెం వంశీని అభినందించారు. అంతేకాకుండా మారుమూల ఏజెన్సీ ప్రాంతం నుంచి ఒక ఆదివాసి గిరిజన యువకుడు ఇంటర్నేషనల్ స్థాయిలో బంగారు పతకాలు సాధించడం భద్రాచలం డివిజనకే గర్వకారణం అని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఇది యువతకు స్ఫూర్తినిచ్చే గొప్ప విషయం అని కూడా తెలిపారు. తను కుడా ఒకప్పుడు కరాటే లో బ్లాక్ బెల్ట్ సాధించాను అని చెప్పి, తన తమ్ముడు కూడా జూడో లో స్టేట్ గోల్డ్ మెడల్ సాధించిన విషయం గుర్తు చేశారు. అప్పట్లో మాకు ఎలాంటి సహాయ సహకారాలు అందక క్రీడలను విడిచిపెట్టాము అని గతం తెలియ చేశారు. కానీ మోడెం వంశీ కి భద్రాద్రి పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ సభ్యులు వెన్నంటి ఉండి తనను ఈ స్థాయికి తీసుకుని వచ్చినందుకు సభ్యులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కోచ్ జీవి రామిరెడ్డి, వైద్యులు డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్, సీనియర్ న్యాయవాదులు రావి రామ్మోహన్రావు, పామరాజు తిరుమల్ రావు, సాధన పల్లి సతీష్, డిప్యూటీ రేంజర్ ఆఫీసర్ గుగులోతు శోభ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పెద్దమ్మ తల్లి జాతర

చుంచుపల్లి, మే 17, ప్రజాజ్యోతి : మండల పరిధిలోని చుంచుపల్లి తండాలో పెద్దమ్మ తల్లి జాతర ను శనివారం ఘనంగా నిర్వహించారు.



రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే ఈ జాతర సందర్భంగా అక్కడ పూజారులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ జాతరలో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. జాతర సందర్భంగా అడవి నుండి పెద్దగుట్ట నుండి సర్వల్ కర్రలను తీసుకొస్తారు. ఈ కర్రలు తేవడానికి రెండు రోజులుగా కమిటీ సభ్యులు ప్రత్యేక కార్యచరణ రూపొందిస్తారు. సాయంత్రము ఈ సర్వేలను తీసుకువచ్చి గుడి చుట్టూ మూడు ప్రదర్శనలు నిర్వహిస్తారు. ఈ ఊరేగింపులో అనేకమంది యువకులు గ్రామస్తులు భారీగా పాల్గొంటారు. ఊరేగింపు అనంతరం ఆ కర్రలను కనులను నరికి మొక్కలు చేసి ఆదివారం ఉదయం తెల్లారి జామున. హెూమ గుండము నిర్మిస్తారు. అమ్మవారికి మేకపోతులు కోళ్లను బలిస్తారు.



# విద్యతోనే సమాజంలో అసమానతలను తగ్గించే అవకాశం: జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

## ఉన్న వనరులను ఉపయోగించుకొని విద్యార్థులు గొప్ప స్థాయికి ఎదిగి ఇతరులకు తోడ్పాటు అందించాలి

## పోటీ వ్యవస్థకు అనుగుణంగా విద్యార్థుల భవిష్యత్తుకు ప్రభుత్వ ఉపాధ్యాయులు చిత్తశుద్ధితో పని చేయాలి

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి: స్థానిక చదువు కోసం చేసే సేవ శాశ్వతంగా నిలిచి పోతుందని, విద్యార్థులు బాగా చదివి సమాజంలో గొప్ప స్థాయికి ఎదిగి, మరో నలుగురి ఎదుగుదలకు తోడ్పాటు అందించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.శనివారం ఎన్.ఆర్.ఐ. ఫౌండేషన్ కార్యాలయంలో జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 9 మంది విద్యార్థులకు శ్రీ మిత్ర ఫౌండేషన్ కురువెళ్ల ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మూడు లక్షల విలువైన ప్రోత్సాహక నగదు, ల్యాప్ టాప్ లను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్హాముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ విద్యార్థులు మన భవిష్యత్తు పౌరులు మాత్రమే కాక, దేశ అభివృద్ధికి పాలకులు కావాలని, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అన్ని అవకాశాల్లో ముందంజలో ఉండాలని, ఇలాంటి ప్రోత్సాహకాలు వారి ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేం దుకు దోహదపడతాయని అన్నారు.మనం ఎక్కడ, ఏ ప్రాంతంలో పుట్టాం, ఎలాంటి పరిస్థితుల్లో పెరిగాం వంటి అంశాలు మన చేతిలో లేవని, మనం చేసే శ్రమతో మన పరిస్థితులను మార్చుకోవచ్చని అన్నారు. సమాజంలో ఉన్న అసమానతలను తగ్గించేందుకు విద్య ఎంత గానో ఉపయోగపడుతుందని తెలిపారు.మనం నిర్దేశించుకున్న లక్ష్యం సాధించే వరకు శ్రమ కొనసాగించాలని, చివరి మెట్టు ఎక్కే వరకు దేవుని దర్శనం కాని విధంగా ఓపికగా శ్రమిస్తేనే మంచి సక్సెస్ దొరుకుతుందని అన్నారు. ఆశించిన ఫలితం రాని సమయంలో నిరుత్సాహ పడకుండా మరింత మెరుగ్గా కృషి చేయాలని తెలిపారు.ప్రభుత్వం ప్రకటించిన పదవ తరగతి ఫలితాల్లో అద్భుతమైన విజయాలు సాధించిన విద్యార్థులకు కలెక్టర్ అభినందిస్తూ, పదవ తరగతి ఫలితాల్లో వచ్చిన ఫలితాలతో సంతృప్తి పడకుండా జీవితంలో గొప్ప స్థాయికి ఎదగాలని, అప్పటి వరకు నిరంతరాయంగా కృషి చేయాలని కలెక్టర్



సూచించారు.దేశంలో సంస్కరణలు వచ్చిన తర్వాత ప్రభుత్వ విద్య, వైద్య రంగాల పట్ల కొంత నిర్లక్ష్యం జరిగిందని అన్నారు. ప్రస్తుతం విద్యా, వైద్యం పట్ల ప్రభుత్వం అధిక శ్రద్ధ వహిస్తుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలపై ప్రజలు శ్రద్ధ వహించాలని,హెూవి ఉచిత పాఠశాలలు అనే ఆలోచన తీసివేయాలని, ప్రజలు చెల్లించిన పన్నులతోనే ప్రభుత్వ ఉపాధ్యాయులు జీతాలు తీసుకుంటున్నారని, ప్రైవేటు పాఠశాలల్లో ఎలాగైతే ప్రశ్నిస్తామో అదే విధంగా ప్రభుత్వ పాఠశాలల్లో కూడా తల్లిదండ్రులు ప్రశ్నించాలని కలెక్టర్ కోరారు.మనకు అందుబాటులో ఉన్న అవకాశాలను సమర్థవంతంగా ఉ పయోగించుకుంటూ గొప్ప స్థాయికి చేరుకోవాలని అన్నారు. చిన్న వయస్సులోనే పెద్ద లక్ష్యాలను నిర్దేశించు కోవాలని, లక్ష్యాల సాధన దిశగా కృషి చేయాలని, భవిష్యత్తులో మంచి శాస్త్రవేత్తలుగా, ఐఏఎస్, ఐపిఎస్ అధికారులు, క్రీడాకారులుగా, వివిధ రంగాలలో పెద్ద స్థాయికి చేరుకోవాలని సూచించారు.ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతి నెల జరిగే పేరెంట్ టీచర్స్ సమావేశాలకు రెగ్యులర్ గా హాజరు కావాలని, పిల్లలు ఏ సబ్జెక్టులో వెనుకబడి ఉన్నారో గమనించి, దానిని క్రమ పద్ధతిలో మెరుగుపరిచేందుకు ఉపాధ్యాయులతో కలిసి తల్లిదండ్రులు పని చేయాలని కలెక్టర్ సూచించారు. ఇంటిలో కూడా పిల్లలు తప్పనిసరిగా కొంత సమయం చదివేలా చూడాలని



అన్నారు. ప్రజల కోరికలోమార్పు వస్తే ఆటోమేటిక్ గా ప్రభుత్వ విద్య బలోపేతం అవుతుందని అన్నారు. మంచి పాఠశాలలు, మంచి ఆస్పత్రులు కావాలని, ఓటు హక్కు వినియోగ సమయంలో ఈ డిమాండ్లను ప్రజాప్రతినిధుల ముందు పెట్టాలని కలెక్టర్ తెలిపారు. గతంలో అమ్మాయిలకు చదువుకునే అవకాశం లభించలేదని, నేడు విద్యార్థులకు విద్య అవకాశాలు సులభంగా లభిస్తున్నాయని వీటిని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.మనం ఎదిగే క్రమంలో అనేక మంది నిరుత్సాహపరుస్తారని, దొరికిన దానితో సంతృప్తి చెందమని ఉచిత సలహాలు అందిస్తారని, మనం నిర్దేశించుకున్న లక్ష్యం దిశగా ప్రణాళిక ప్రకారం క్రమపద్ధతిలో పనిచేస్తూ వెళ్లాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడవద్దని విద్యార్థులతో కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట తీసుకున్నారు.ప్రభుత్వ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దటానికి సేవా సహాయాలు చేస్తూ విద్యార్థులకు విమాన ప్రయాణంతో ఢిల్లీకి 3 రోజుల విద్యా యాత్ర పార్లమెంట్ భవన్, రాష్ట్రపతి భవన్, ఇతర జాతీయ ప్రాముఖ్యత కలిగిన స్థలాలను సందర్శించే విధంగా మరిచిపోలేని అనుభూతి కల్పిస్తున్న శ్రీ మిత్రా ఫౌండేషన్, ఎన్ఆర్ఐ ఫౌండేషన్ ప్రతినిధులను జిల్లా కలెక్టర్ అభినందించారు.అనంతరం ఎన్.ఆర్.ఐ. ఫౌండేషన్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు వృద్దులకు వీల్ చైర్స్, ట్రై సైకిల్ లు, సామినేని ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థలకు ల్యాప్ టాఫ్ లు కలెక్టర్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి ఎస్. సత్యనారాయణ, శ్రీ మిత్రా గ్రూప్ చైర్మన్ కురువెళ్ల ప్రవీణ్ కుమార్, డైరెక్టర్లు రంగా శ్రీనివాస్, పాలవరపు శ్రీనివాస్, చారుగుండ్ల రవికుమార్, చెరుకూరి యుగేందర్, నాగసాయి గ్యాస్ నగేష్, ఎన్ఆర్ఐ బాధ్యులు బయ్యన్న బాబు, బోనాల రామకృష్ణ, బండి నాగేశ్వరరావు, పసుమార్తి రంగారావు, వాసిరెడ్డి శ్రీనివాస్, విద్యార్థులు, తల్లిదండ్రులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## భారతమాతకు జేజేలు బంగారు భూమికి జేజేలు

అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ పోరాట యోధుల విజయోత్సవ ర్యాలీ
త్రివర్ణ పతాక శక్తిని చాటుతూ సింధూర్ ర్యాలీ

ఎల్బీనగర్, ప్రజా జ్యోతి ప్రతినిధి: భారత పరాక్రమానికి ప్రతీక 'ఆపరేషన్ సిందూర్' ఆ వీరవిజయాన్ని



స్మరించుకుంటూ మన సైనికుల వీరత్వాన్ని, త్యాగాన్ని మనన చేసుకుంటూ భాగ్యనగరానా సిటిజన్ ఫర్ నేషనల్ సెక్యూరిటీ ఆధ్వర్యంలో దేశ సైనికుల గౌరవార్థమై.. తిరంగా యాత్ర డా. బిఆర్ అంబేద్కర్ విగ్రహం, ట్యాంక్ బండ్ నుండి త్రివర్ణ పతాక శక్తిని చాటుతూ సాగుతోంది అని అన్నారు తిరంగా ర్యాలీ భద్రత బలగాలకు నైతిక స్థైర్యాన్ని ఇచ్చేందుకు నిర్వహిస్తున్న ఈ ర్యాలీలో బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని ఎస్ కే డి నగర్ చౌరస్తా వద్ద నుంచి భారతీయ జనతా పార్టీ బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి మరియు బిజెపి పార్టీ డివిజన్ అధ్యక్షులు విష్ణువర్ధన్ రావు డివిజన్ మాజీ అధ్యక్షులు కొంతం నవ కిషోర్ రెడ్డి నాయకులు శంకరయ్య గౌడ్, రఘురాం నేత, శరత్ కుమార్, జైపాల్ రెడ్డి, శ్రీనివాస్ శర్మ, మహేష్ గౌడ్, మహేందర్ రెడ్డి, సుధీర్ ,కామేష్, వెంకట్ రెడ్డి, ప్రభాకర్,నరసింహారెడ్డి,రమేష్, శ్రీనివాస్, భద్రారెడ్డి,మురళి, సురేష్ కుమార్, కళ్యాణ్, దుర్గాప్రసాద్, శశి మరియు కార్యకర్తలు, అభిమానులు మరియు తదితరులతో కలిసి తిరంగా ర్యాలీ కార్యక్రమానికి బయలుదేరడం జరిగింది అని ఈ సందర్భంగా అన్నారు

## డ్రగ్స్ కట్టడిలో తెలంగాణ అగ్రస్థానం

చేశారు. 138 దేశాలతో పోటీపడి ప్రథమ స్థానం సాధించడం గర్వంగా ఉందని చెప్పారు. ఈ ఘనత సాధించిన హైదరాబాద్ నగర సీపీ సీవీ ఆనంద్, ఆయన బృందానికి అభినందనలు తెలిపారు. డ్రగ్స్ ఫ్రీ తెలంగాణకు కృషి చేస్తున్న ప్రతి పోలీసుకు మద్దతుగా ఉంటామన్నారు. ప్రపంచానికే తెలంగాణ రోల్ మోడల్గా ఉండాలన్నదే తన ఆకాంక్ష అని పేర్కొన్నారు. ఎక్సలెన్స్ ఇన్ యాంటీ నార్కొటిక్స్ అవార్డును అందుకున్న సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ మర్యాదపూర్వకంగా కలిసారు. దుబాయ్‌లో జరిగిన అంతర్జాతీయ పోలీస్ సమ్మిట్‌లో అవార్డు అందుకున్న సీపీ దానిని సిఎంకు వివరించారు.. 138 దేశాలతో పోటీ-పడి ప్రపంచంలోనే తెలంగాణ నంబర్ వన్ గా నిలవడంపై సీవీ ఆనంద్ ను సిఎం రేవంత్ అభినందించారు. ఈ సందర్భంగా నగర పోలీసులను సిఎం అభినందించారు. ఇలాగే ముందుకు సాగాలన్నారు.



# సమావేశం మాట్లాడుతున్న రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

- కలెక్టరేట్ కార్యాలయంలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను పరిశీలిస్తున్న డిప్యూటీ సీఎం
- డివిజనల్ ఇంజనీరింగ్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న డిప్యూటీ సీఎం
- పాల్వంచలో పర్యటించిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క,రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- 18, 17 కోట్ల తో నిర్మించనున్న మూడు విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన
- రాష్ట్ర అభివృద్ధిని అందుకునే శక్తి దేశంలో ఏ రాష్ట్రానికి లేదు
- ప్రజల సొమ్మును దుబారా చేసిన కెసిఆర్ కు అభివృద్ధితోనే సమాధానం చెబుతాం
- గిరిజనుల అభివృద్ధి కోసం 12,500 కోట్లు ఖర్చు చేస్తున్నాం
- గోదావరి నదిపై నావిగేషన్ను త్వరలో అధ్యయనం చేయిస్తాం
- సమగ్ర అభివృద్ధి కోసం రేవంత్ రెడ్డి నాయకత్వంలో పక్కా ప్రణాళికతో ముందుకు వెళుతున్నాం
- పాల్వంచ పర్యటనలో డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్క

కొత్తగూడెం కలెక్టరేట్, మే 17, ప్రజా జ్యోతి : పాల్వంచ మండలంలోని పలు ప్రాంతాలలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, కొత్తగూడెం శాసనసభ్యులు కూనం నేని సాంబశివరావు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురామిరెడ్డి, వైరా శాసనసభ్యులు రామదాసు నాయక్ శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా పాల్వంచ పట్టణ పరిధిలో 18, 17 కోట్ల రూపాయలతో నూతనముగా నిర్మించనున్న మూడు 33 కెవి సబ్ స్టేషన్ల నిర్మాణ పనులకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. అదేవిధంగా కొత్తగూడెం జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మించనున్న డివిజనల్ ఇంజనీరింగ్ కార్యాలయాన్ని, జిల్లా స్టోర్ కార్యాలయాన్ని, డిప్యూటీ సీఎం రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరావు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రఘురామిరెడ్డి , కొత్తగూడెం, వైరా శాసనసభ్యులతో కలిసి, పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. అనంతరం కొత్తగూడెం కలెక్టరేట్ కార్యాలయాన్ని సందర్శించి అక్కడ ఉన్న ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను పరిశీలించారు. అనంతరం ఐ డి ఓ సి కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో డిప్యూటీ సీఎం మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అన్ని వర్గాల ప్రజలకు శాశ్వతంగా ఉపయోగపడే సంక్షేమ పథకాలను తీసుకొచ్చి మంచి ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామన్నారు. రాష్ట్ర అభివృద్ధిని అందుకునే శక్తి దేశంలో ఏ రాష్ట్రానికి లేదన్నారు. పదేళ్లు ఫామ్ హౌస్ లో ఉండి ప్రజల సొమ్మును దుబారా చేసిన మాజీ సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న





అభివృద్ధి పనులను ఓర్వలేక అడ్డగోలుగా మాట్లాడే ఆయనకు తెలంగాణ రాష్ట్ర అభివృద్ధితోనే సమాధానం చెబుతామన్నారు. గిరిజనులు ఆత్మగౌరవంతో జీవించేలా అడవి నష్టపోకుండా ఉండేవిధంగా ఇందిరా సౌర జల వికాసాన్ని త్వరలో ప్రారంభించినట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. గిరిజనులపై భారం పడకుండా ఈ పథకం కోసం రూ 12,500 కోట్లు వెచ్చిస్తున్నామన్నారు.
ఉమ్మడి రాష్ట్ర చరిత్రలోనే లేనంత విద్యుత్ డిమాండ్ వచ్చినప్పటికీ చిన్న అంతరాయం లేకుండా రికార్డు స్థాయిలో విద్యుత్ సరఫరాను అందిస్తున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కరెంటును తీసుకువచ్చింది కాంగ్రెస్సేనని, కేసీఆర్ తెచ్చింది ఏమీ లేదని ఇచ్చింది కూడా శూన్యమని అన్నారు. గోదావరి పరివాహక ప్రాంతంలో ఆదిలాబాద్ నుంచి భద్రాచలం వరకు, అదేవిధంగా కృష్ణా పరివాహక ప్రాంతంలోని గిరిజనులకు ప్రతి మూడు నెలలు, ఆరు నెలలకు ఆదాయం వచ్చే విధంగా ఇందిరా గిరి జిల్లా వికాసం పథకాన్ని రూపొందించినట్లు ఈ సందర్భంగా తెలిపారు.
రాష్ట్ర ప్రభుత్వమే బోర్లు వేయించి సోలార్ ద్వారా విద్యుత్ సౌకర్యం కల్పించి డ్రిప్పు, స్ప్రింక్లర్లను ఏర్పాటు చేసి ఉద్యాన శాఖ ద్వారా అవకాడో, వెదురు వంటి పంటలు సాగు చేయిస్తామన్నారు. సోమవారం నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేటలో ఈ పథకాన్ని ప్రారంభించబోతున్నట్లు తెలిపారు. 2023= 24 సంవత్సరంలో రాష్ట్రంలో 15 వేల మెగావాట్ల విద్యుత్తు డిమాండ్ ఉండగా గత పాలకులు అది కూడా సక్రమంగా చేయలేకపోవడం విచారకరమన్నారు. రాష్ట్రంలో ప్రజల జీవన ప్రమాణాలు పెరిగి ఈ మార్చిలో 17, 162 మెగావాట్ల పిక్ డిమాండ్ వచ్చినప్పటికీ చిన్న అంతరాయం లేకుండా విద్యుత్తును సరఫరా చేసిన ఘనత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ దేనని అన్నారు. ఉమ్మడి రాష్ట్ర చరిత్రలోనే ఈ విద్యుత్ డిమాండ్ ఏర్పడలేదని, థర్మల్ పవర్ తో పాటు హోస్టల్లో అందుబాటులో ఉన్న సోలార్, హైడల్, విండ్ పవర్ ను త్వరలో వినియోగంలోకి



తీసుకురానున్నట్లు తెలిపారు. 20వేల గ్రీన్ పవర్ ఉత్పత్తి లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికల రూపొందించుకొని ముందుకు పోతుందన్నారు . సీతారామ ప్రాజెక్ట్ రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యత ప్రాజెక్టుగా ముందుకు తీసుకుపోతున్నామని, ప్రాజెక్టు కాలువకు కావలసిన భూసేకరణ చేపట్టాలని అందుకు అవసరమైన నిధులను విడుదల చేస్తున్నామన్నారు. ప్రాజెక్టులను నిర్మించి సాగునీటి కాలువలు నిర్మించకపోవడంతో ఉపయోగం ఉండదని, బ్యారేజీలు, రిజర్వాయర్లు కట్టి వదిలేస్తే సముద్రంలో నీళ్లు ఉన్నట్టే కానీ ఉపయోగం ఉండదని ఉదహరించారు. గత పాలకులు 10 సంవత్సరాల కాలంలో ఏ ప్రాజెక్టు నుంచి ఒక్క ఎకరాకు సాగునీరు ఇవ్వలేదని, లక్ష కోట్లు ఖర్చు చేసిన కాళేశ్వరం నుంచి కూడా ఒక్క ఎకరం కు సాగునీరు అందలేదన్నారు. డిండి, ఎస్ ఎల్ బి సి ప్రాజెక్టులను గుర్తించి వాటికి ప్రణాళికలు సిద్ధం చేసిందన్నారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి రావలసిన నిధులు, అభివృద్ధి పనుల గురించి ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు ఢిల్లీలో ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసి రాష్ట్రానికి చెందిన ఎంపీలంతా కలిసి కేంద్ర మంత్రులతో సంప్రదింపులు జరుపుతారని, తర్వాత రాష్ట్ర ప్రభుత్వం నుంచి మంత్రులు కూడా ఢిల్లీకి వెళ్లి కేంద్ర మంత్రులు అధికారులు కలుస్తారని వివరించారు. రాష్ట్రంలోని అనేక జిల్లాలను కలుపుతూ రీజనల్ రింగ్ రోడ్డు నిర్మిస్తున్నామని , రీజనల్ రింగ్ రోడ్లకు ఔటర్ రింగ్ రోడ్లకు మధ్య ఫార్మా అగ్రికల్చర్ హౌసింగ్ వంటి పలు రకాల క్లస్టర్లను నిర్మించబోతున్నట్లు తెలిపారు. అదేవిధంగా అన్ని వర్గాల పిల్లలకు ఉచితంగా ప్రపంచ స్థాయి విద్య అందించేందుకు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ను నిర్మిస్తున్నామన్నారు. మొదటి దశలోనే 1 04 నియోజకవర్గాలలో ఈ పాఠశాల నిర్మాణానికి అనుమతులు మంజూరు చేసి టెండర్ల ప్రక్రియను ప్రారంభించామన్నారు . ఒక్కో పాఠశాలకు 200 కోట్లు ఖర్చు చేస్తున్నామని సుమారు 25 ఎకరాల విస్తీర్ణంలో ఆధునిక పద్ధతుల్లో ఈ పాఠశాలలు నిర్మాణం జరుగుతుందన్నారు. అనంతరం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు మాట్లాడుతూ జిల్లా సమగ్ర, అభివృద్ధికి అన్ని రకాల రవాణా వ్యవస్థలు ఎంత అవసరమని అన్నారు. దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాద్రి రామాలయం అభివృద్ధికి రామాలయం చుట్టూ జాతీయ రహదారులను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. కొత్తగూడెం నుండి కౌతాలంపూర్, కొత్తగూడెం నుండి హైదరాబాద్ వయా ఇల్లందు రహదారుల నిర్మాణం జరుగుతుందని, అదేవిధంగా పోలవరం, సమ్మక్క సారక్క అన్నారం, సుందెల్ల కాళేశ్వరం రిజర్వాయర్లు పూర్తి అయ్యాయి కావున నావిగేషన్ అధ్యయనం చేపట్టి జల రవాణాకు ప్రణాళికలు చేపట్టాలని డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్కను కోరినట్లుగా తెలిపారు. జిల్లాలో ఎయిర్పోర్ట్ కోసం గతంలో సూచించిన స్థలం ఏర్పోర్ట్ ఆఫ్ ఇండియా కొన్ని కారణాలవల్ల అనుమతులు లభించలేదని, ఈ విషయంపై త్వరలో మళ్లీ అధ్యయనం చేపడతామని తెలిపారు. గిరిజన జిల్లా అయినటువంటి జిల్లాల్లో నల్ల బంగారంతో రాష్ట్రానికి వెలుగులు జమ్మిన జిల్లాల్లో అభివృద్ధి ఆగకుండా మారిన సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా ప్రజలకు ఏది అవసరమో వాటిని అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు పోతుందన్నారు. సీతారామ ప్రాజెక్టుకు సంబంధించి అన్ని నియోజకవర్గాలలో శాసనసభ్యులు తమ పరిధిలో కెనాల్ నిర్మాణానికి భూమి సేకరణకు చర్యలు చేపట్టాలని కోరారు. ఆర్థికపరమైన కష్టాలు వచ్చినప్పటికీ భవిష్యత్తులో ఆదాయాన్ని పెంచుకొని ఈ రాష్ట్రాన్ని దేశంలోని అగ్రహారం గా ఉండే విధంగా అభివృద్ధి చేస్తూ గిరిజన జిల్లాను నవ కాంతులతో మెరిసే విధంగా అభివృద్ధిలో ముందుకు తీసుకువెళ్లడమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చేయమని అన్నారు. ఉమ్మడి జిల్లాలోని రైతులు, కార్మికులు, కూలీలు, ఉద్యోగులు వారి అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. పామాయిల్ తోటలకు లో వోల్టేజి సమస్యలు రాకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తుమ్మల అన్నారు. అడవి స్థానంలో ఆయిల్ ఫామ్ సాగు చేపడుతున్నామని, జిల్లా కలెక్టర్ ప్రోత్సాహంతో గిరిజనలు పోడు భూమిలో ఎక్కడైతే నీటి సౌకర్యం లేదో అక్కడ వెదురు పెంపకం ద్వారా ఆదాయం గడించి గిరిజనులు ఆర్థిక అభివృద్ధి చెందుతున్నారని, అదేవిధంగా ఆయిల్ ఫామ్ సాగులో మునగ సాగు చేపడుతూ కలెక్టర్ సారథ్యంలో రైతులు ఎంతో అభివృద్ధి చెందుతున్నారు అన్నారు. కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ కోసం ప్రతిపాదించిన వెంటనే ముఖ్యమంత్రి అందుకు ఆమోదం తెలిపారని అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ గా జితేష్ వి పాటిల్ ఉండడం ఈ ప్రాంత ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మంత్రుల వెంట ఎన్పీడీసీఎల్ సిఎండి కర్నాటి వరుణ్ రెడ్డి, సింగరేణి సిఎండి బలరాం, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, ఐటీడీఏ పీవో రాహుల్ తో పాటు వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ సిపిఐ పార్టీలకు చెందిన ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ముంబైలో ఇద్దరు ఐసిస్ ఉగ్రవాదుల పట్టివేత

అంతర్జాతీయ విమానాశ్రయంలో ఇద్దరు ఐసిస్ అనుమానిత ఉగ్రవాదులను జాతీయ దర్యాప్తు సంస్థ అధికారులు అరెస్ట్ చేశారు. ఇండోనేషియాలోని జకార్తా నుంచి భారత్‌కు వచ్చిన ఐసిస్ సభ్యులు అబ్దుల్లా ఫయాజ్ షేక్ అలియాస్ డైపర్‌వాలా, తల్హా ఖాన్‌లను అరెస్టు చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. శుక్రవారం రాత్రి విమానాశ్రయంలోని టెర్మినల్ 2 వద్ద వీరు అనుమానాస్పదంగా తచ్చాడుతుండడంతో ఇమిగ్రేషన్ బ్యూరో అధికారులు అడ్డుకున్నారు. ఐసిస్ స్లీపర్ సెల్ విభాగంతో వీరికి సంబంధాలు ఉన్నట్లు- గుర్తించామన్నారు. తదుపరి చట్టపరమైన చర్యల కోసం ఇద్దరు నిందితులను ప్రత్యేక కోర్టు ముందు హాజరుపరచనున్నారు. 2023లో మహారాష్ట్రలోని పుణేలో ఇంప్రూవైజ్డ్ ఎక్స్‌ప్లోజివ్ డివైసెస్ (ఐఈడీలు) తయారీ, పరీక్షలకు సంబంధించిన కేసులో స్థానిక పోలీసులు ఇప్పటికే వీరిని గాలిస్తున్నట్లు సమాచారం. అప్పట్లో వీరు భారత్‌లో ఉన్న స్లీపర్ సెల్స్‌తో దేశంలో ఉగ్ర కుట్రలకు ప్రణాళికలు రచించినట్లు వెల్లడించారు. అదే ప్రదేశంలో స్లీపర్ సెల్స్‌కు బాంబు తయారీ శిక్షణ వర్క్‌షాప్‌ను నిర్వహించారని అధికారులు తెలిపారు. వారిని పట్టుకోవడానికి సమాచారం ఇచ్చిన వారికి ఒక్కొక్కరికి రూ.3 లక్షల నగదు బహుమతిని కూడా ప్రకటించినట్లు- తెలుస్తోంది. గత రెండేళ్లుగా పరారీలో ఉన్న వీరు భారత్-పాక్ ఉద్రిక్తతల సమయంలో ముంబయికి రావడానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నట్లు ఎన్ఐఏ అధికారులు పేర్కొన్నారు. వీరితో కలిపి ఇప్పటివరకు 10మంది ఐసిస్ సభ్యులను అదుపులోకి తీసుకున్నట్లు- తెలిపారు. ఉగ్రవాదాన్ని పూర్తిగా నిర్మూలించాలనే భారత ప్రభుత్వ లక్ష్యం నెరవేర్చడం కోసం ఎన్ఐఏ తీవ్రంగా ప్రయత్నిస్తోందని అధికారులు పేర్కొన్నారు. భారత్‌లో ఐసిస్ కార్యకలాపాలను నిర్వీర్యం చేయడానికి ఏజెన్సీ చేస్తున్న ప్రయత్నాల్లో ఈ అరెస్టులు ఒక ప్రధాన ముందడుగని తెలిపారు.

## కొనుగోలు కేంద్రంలో జరిగిన అవకతవకలపై విచారణ చేపట్టాలని కలెక్టర్ కు ఫిర్యాదు

నాంపల్లి, మే,17(ప్రజాజ్యోతి): మండల కేంద్రంలోని పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో అనేక అవకతవకలకు పాల్పడుతూ రైతులను మోసం చేస్తున్నారంటూ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఉపసర్పంచ్ ముమ్మడి కృష్ణారెడ్డి శనివారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ని కలిసి రైతులకు న్యాయం చేయాలంటూ విన్నపం చేశారు. నాంపల్లి సింగిల్ విండో చైర్మన్ పై ఫిర్యాదు చేసినట్లు ఆయన చరవాణి ద్వారా మీడియాకు తెలిపారు. 2023 సంవత్సరంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో అనేక అవకతవకలు జరిగినట్లు అధికారులకు ఫిర్యాదు అందడంతో విచారణ జరిపి సుమారు రూ. 30లక్షల పైన అవినీతికి పాల్పడినట్లు నివేదిక సమర్పించారు. నేటికీ అవి రైతులకు న్యాయం చేయలేదని అనేకమార్లు రైతులు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు.శనివారం నాంపల్లి వ్యవసాయ మార్కెట్ కేంద్రంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో మళ్లీ అవకతవకలకు తెరలేపి రైతులను ఇబ్బంది పెడుతూ అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తూ మిల్లర్లతో కుమ్మక్కై రైతులు మోసం చేస్తున్నారంటూ తెలిపారు. తక్షణమే విచారణ జరిపి రైతుల న్యాయం చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు ముమ్మడి కృష్ణారెడ్డి మీడియా ముఖంగా కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించారు.

**పిఎసిఎస్ చైర్మన్ గట్టుపల్లి నర్సిరెడ్డి వివరణ:**

తనపై కలెక్టర్ కి పిర్యాదు చేసిన కృష్ణారెడ్డి ఒక దొంగ అని,తన దగ్గర రూ.3లక్షలు అప్పుగా తీసుకొని, తిరిగి ఇమ్మని అడిగితే ఇవ్వకుండా కృష్ణారెడ్డి బ్లాక్ మెయిల్ చేస్తున్నారని తెలిపారు. కొనుగోలు కేంద్రంలో అవకతవకలు జరిగినట్లు ఫిర్యాదులో కృష్ణారెడ్డి పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రంలో అక్రమాలు జరగలేదని, విచారణ చేపట్టొచ్చని తెలిపారు. బహిరంగంగా ఎవరు అవినీతికి పాల్పడుతున్నారు. బహిరంగంగా చర్చకు సిద్ధమని ఇరువురు సై అంటున్నారు.






Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria
Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967